


epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com




సంపుటి : 17 సంచిక : 193 | 21-08-2025 గురువారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00



# హైదరాబాద్ అభివృద్ధికి ఎందరో కృషి

- హైటెక్ సిటీ కడతామన్నా వ్యతిరేకించారు
- అభివృద్ధిని కొనసాగించాలన్నదే మా పట్టుదల
- మూసీ ప్రక్షాళనతో ముందుకు సాగుతాం
- మరింత సుందర నగరంగా తీర్చిదిద్దుతాం
- ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రార్ కార్యాలయ శంకుస్థాపనలో రేవంత్

వివరాలు 2లో..

రాజీవ్ గాంధీ వల్లే ఐటీ రంగంలో చాలా మంది రాణిస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఆనాడు రాజీవ్ గాంధీ కంప్యూటర్ ను దేశానికి పరిచయం చేశారు.. పీవీ నర్సింహారావు స్పెషల్ ఎకనామిక్ జోన్ ను మంజూరు చేశారు.. నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి హైటెక్ సిటీకి శంకుస్థాపన చేశారని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ అభివృద్ధిలో ఉమ్మడి రాష్ట్రంలో సీఎంలుగా వ్యవహరించిన చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాత్ర ఉందని వెల్లడించారు.





## ఫలించిన తెలంగాణ ఎంపిల పోరాటం

పేజీ 2లో

50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా ఎంపిలను అభినందించిన మంత్రి తుమ్మల

## కాంగ్రెస్ పాలనలో రైతులు రోడ్డెక్కారు

- ఎరువుల కోసం మళ్లీ క్యూ కట్టారు
- కాంగ్రెస్ చరిత్రలో రైతులను ఆదుకున్న దాఖలా లేదు
- ఈ దురవస్థలపై రైతన్నలు బాగా ఆలోచించాలి
- కెసిఆర్ పాలనలో ఇంతటి దైన్యం ఏనాడూ రాలే
- మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



పోలీసులను పెట్టి ఎరువులు పంచే దుస్థితి ఎన్నడూ లేదని.. మరి ఈ పరిస్థితి రాష్ట్రంలో ఎందుకు వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో రాష్ట్రంలోని రైతన్నలు ఆలోచించాలని కోరుతున్నానన్నారు. హైదరాబాద్ నందినగర్‌లోని నివాసం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. గత రెండునెలలుగా తెలంగాణలో ఊరు, ఏ పల్లె చూసినా తండోపతండాలుగా రైతులు, వారి కుటుంబ సభ్యులు ఎక్కడికక్కడ అవస్థలు పడుతున్న పరిస్థితి, దయనీయమైన పరిస్థితి దేశం, రాష్ట్రం మొత్తం చూస్తున్నది. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చిల్ల రాజకీయాలు చేయడం తెలుసు. బురదజల్లడం తెలుసు.

వార్త 2లో



పేజీ 2లో

## సభలో ప్లకార్డులు, బ్యానర్లు నిషేధం

సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగించొద్దు విపక్షాలకు స్పీకర్ ఓం బిర్లా సూచన

## మేడారం జాతరకు 150 కోట్లు మంజూరు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతర నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.150 కోట్లు- మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు గిరిజన సంక్షేమ శాఖ నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు విడుదల చేసింది. వచ్చే ఏడాది జనవరిలో నిర్వహించబోయే మేడారం మహా జాతరకు ఏర్పాట్లు- చేయనున్నట్లు- అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా మంజూరు చేసిన నిధుల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ- సీఎం మల్లూ భట్టి విక్రమార్క, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ లకు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క కృతజ్ఞతలు తెలిపారు.



## 17వ రోజుకు చేరుకున్న సినీ కార్మికుల సమ్మె...

సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం
రంగంలోకి దిగిన తెలంగాణ ప్రభుత్వం
సినిమా హబ్ లక్ష్యానికి దెబ్బ అని సర్కార్ ఆందోళన
ఫెడరేషన్ నేతలతో మాట్లాడనున్న డీజీపీ

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

గత 17 రోజులుగా హైదరాబాద్‌లో కొనసాగుతున్న సినీ కార్మికుల సమ్మె వ్యవహారంలో తెలంగాణ ప్రభుత్వం జోక్యం చేసుకుంది. సమ్మె కారణంగా తెలుగుతో పాటు ఇతర భాషల సినిమా షూటింగులు కూడా నిలిచిపోవడంతో ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని ముఖ్యమంత్రి ఉన్నతాధికారులను ఆదేశించారు. ప్రభుత్వ జోక్యంతో ఈ రోజు కీలక పరిణామాలు చోటుచేసుకోనున్నాయి. హైదరాబాద్‌ను దేశంలోనే ప్రధాన సినిమా హబ్‌గా మార్చాలన్న ప్రభుత్వ లక్ష్యానికి ఈ సమ్మె అడ్డంకిగా మారిందని అధికారులు భావిస్తున్నారు. రాష్ట్ర సినిమా పాలసీపై కూడా ఇది తీవ్ర ప్రభావం చూపుతుందని ప్రభుత్వం ఆందోళన చెందుతోంది. ఈ నేపథ్యంలో, సమస్య పరిష్కారానికి అధికారులు ఇప్పటికే ఫిల్మ్ ఛాంబర్ ప్రతినిధులతో ఒక విడత చర్చలు జరిపారు. దీనికి కొనసాగింపుగా, ఈరోజు ఫెడరేషన్ నాయకులతో కూడా సమావేశం కానున్నారు. డీజీపీ సైతం ఫెడరేషన్ నేతలతో మాట్లాడనున్నట్లు తెలుస్తోంది.





## ఆన్‌లైన్ బెట్టింగ్ గేమ్‌లపై ఉక్కుపాదం..

8

లోక్‌సభలో కీలక బిల్లు ఆమోదం!
డబ్బుతో ఆడే ఆన్‌లైన్ గేమ్‌లపై నిషేధం విధింపు

# ఫలించిన తెలంగాణ ఎంపిల పోరాటం

### 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా

### ఎంపిలను అభినందించిన మంత్రి తుమ్మల

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

రాష్ట్రంలో రైతులకు తగినంత యూరియా సరఫరా చేయాలంటూ కేంద్రంపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు చేసిన పోరాటం ఎట్టకేలకు ఫలించింది. తెలంగాణ రాష్ట్రానికి 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసేందుకు కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. ఈ మొత్తం ఈ వారంలో తెలంగాణకు సరఫరా చేస్తామని సదరు మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. దీంతో కర్ణాటక నుంచి 10,800 మెట్రిక్ టన్నుల యూరియా షిప్ మెంట్ ప్రారంభం కానుంది. ఈ వారంలో మరో మూడు షిప్‌మెంట్‌ల ద్వారా యూరియా సరఫరాకు కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌కు ఆదేశాలు జారి చేసింది. రాష్ట్రంలో యూరియా కొరతపై పార్లమెంట్ ఆవరణలో తెలంగాణ ఎంపీలు ఆందోళనలకు దిగారు. దీంతో తెలంగాణ రైతాంగం యూరియా కోసం పడుతున్న కష్టాలు దేశానికి తెలిసింది. దీంతో కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రిత్వ శాఖ స్పందించింది. కేంద్రం తెలంగాణకు భారీగా యూరియా సరఫరా చేయడంపై రాష్ట్ర ఎంపీలను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభినందించారు. ప్రతి పక్ష పార్టీలు రాజకీయ స్వార్థం కోసం చేసే కుట్రలపై ఆలోచన చేయాలంటూ రైతాంగానికి ఆయన కీలక సూచన చేశారు. తెలంగాణకు కేటాయించిన యూరియా సకాలంలో సరఫరా చేయకుండా కేంద్ర ప్రభుత్వం వివక్ష కారణంగానే రైతులకు ఇబ్బందులు ఏర్పాడ్డాయని తెలిపారు. తెలంగాణ రైతుల శ్రేయస్సు కోసం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటు-ందని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. తెలంగాణలో రైతులకు యూరియా అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతులకు యూరియా సరఫరా చేయకుండా కేంద్రంలోని మోదీ సర్కార్ మీనమేషాలు లెక్కిస్తుందని రాష్ట్ర ప్రభుత్వంలోని అగ్రనేతలు ఆరోపించారు. అంతేకాకుండా.. బీజేపీ యేతర పాలిత రాష్ట్రలపై మోదీ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందంటూ వారు మండిపడ్డారు. యూరియా కొరతపై దేశ రాజధాని ఢిల్లీ సాక్షిగా నిలదీయాలంటూ పార్టీ ఎంపీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సూచించిన సంగతి తెలిసిందే.

# సభలో ప్లకార్డులు, బ్యానర్లు నిషేధం

### సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగించొద్దు

### విపక్షాలకు స్పీకర్ ఓం బిర్లా సూచన

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

జూలై 21న ప్రారంభమైనప్పటి నుంచి ఉభయ సభల్లో బీహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ పక్రియపై చర్చ జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. అయితే ప్రభుత్వం మాత్రం చర్చకు అంగీకరించడం లేదు. దీంతో ప్రతిపక్ష ఎంపీలు పార్లమెంట్ హౌస్‌లో, వెలుపల ప్లకార్డులు, బ్యానర్లు పట్టుకుని నిరసనలు కొనసాగిస్తున్నారు. వారి నిరసనలతో పార్లమెంటు దద్దరిల్లుతోంది. దీంతో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సభను వాయిదాల పర్వం కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో హౌస్‌లోకి బ్యానర్లు, ప్లకార్డులను తీసుకురావద్దని ప్రతిపక్ష ఎంపీలను బుధవారం లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా కోరారు. చర్చలు సజావుగా సాగేందుకు ప్రతిపక్ష సభ్యులు సహకరించాలని స్పీకర్ కోరారు. ఎస్ఐఆర్‌పై చర్చకు డిమాండ్ చేస్తూ.. ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేయడంతో సభకు అంతరాయం కలిగిందని స్పీకర్ తెలిపారు. కాగా, ఈ సందర్భంగా చెక్క కర్రలతో కట్టిన బ్యానర్లు సభలో సముచితం కాదు. మీలో చాలామంది నినాదాలు చేస్తారు, కర్రలు, ప్లకార్డులు, బ్యానర్లు తీసుకువస్తారు. కానీ వీటిని ఇలా సభకు తీసుకురావడం తగిన చర్య కాదు. మీరందరూ రాజకీయ పార్టీలకు చెందినవారు కాబట్టి.. మీరు సభకు సహకరించాలి అని స్పీకర్ ఓంబిర్లా ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి వ్యాఖ్యానించారు.

# కాంగ్రెస్ పాలనలో రైతులు రోడ్డెక్కారు

### ఎరువుల కోసం మళ్లీ క్యూ కట్టారు

### కాంగ్రెస్ చరిత్రలో రైతులను ఆదుకున్న దాఖలా లేదు

### ఈ దురవస్థలపై రైతన్నలు బాగా ఆలోచించాలి

### కెసిఆర్ పాలనలో ఇంతటి దైన్యం ఏనాడూ రాలే

### మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

హైదరాబాద్, :పోలీసులను పెట్టి ఎరువులు పంచే దుస్థితి ఎన్నడూ లేదని.. మరి ఈ పరిస్థితి రాష్ట్రంలో ఎందుకు వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో రాష్ట్రంలోని రైతన్నలు ఆలోచించాలని కోరుతున్నానన్నారు. హైదరాబాద్ నందినగర్‌లోని నివాసం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. గత రెండునెలలుగా తెలంగాణలో ఊరు, ఏ పల్లె చూసినా తండోపతండాలుగా రైతులు, వారి కుటుంబ సభ్యులు ఎక్కడికక్కడ అవస్థలు పడుతున్న పరిస్థితి, దయనీయమైన పరిస్థితి దేశం, రాష్ట్రం మొత్తం చూస్తున్నది. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చిల్ల రాజకీయాలు చేయడం తెలుసు. బురదజల్లడం తెలుసు. కానీ, పనికివచ్చే ఒక్క పని చేతకాదని స్పష్టంగా తేలిపోయింది. చాతకాని కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన వల్ల రైతులు ఒక బస్తా ఎరువు దొరక్క ఆగమాగమవుతున్న పరిస్థితి రాష్ట్రంలో కనిపిస్తున్నది. చివరికి పంట అమ్ముకోవాలి.. పంట కొనాలే ప్రభుత్వం అంటే రైతులు అధికారుల కాళ్లపై పడే దుస్థితి ఉందన్నారు. నేడు ఎరువుల బస్తాల కోసం కూడా ఎక్కడికక్కడ రైతులు కాళ్లావేళ్లపడి అధికారులను బతిమిలాడుకునే పరిస్థితి కనిపిస్తున్నది. అధికారుల కాళ్లు పట్టుకునే దౌర్భాగ్యమైన పరిస్థితి కనిపిస్తున్నదని అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ చరిత్ర ఎన్నడూ కూడా రైతుల విషయంలో సానుకూలమైన చరిత్ర కాదు. రైతులకు మేలు చేసే చరిత్ర కాదు. ఇవాళ మళ్లీ ఒకసారి ఆనాటి రోజులు తెస్తామని హామీ ఇచ్చిందో కాంగ్రెస్ పార్టీ.. దానికి అనుగుణంగానే.. ఆనాడు అర్ధరాత్రి బాయికాడ పండుకునే దుస్థితి ఉండెనో.. ఇవాళ మరోసారి చివరి మహిళా రైతు ఎరువుల దుకాణం వద్ద పడుకునే దుస్థితి కూడా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పతనం మూలాన కనిపిస్తున్నది. కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వంలో ఆరు నెలల ముందే బఫర్ స్టాక్ తెప్పించి ఎక్కడికక్కడ గోదాములను సీజన్ మొదలుకాక ముందే నింపి పెట్టేది. భారత్‌లో ఎక్కడ యూరియా దొరికినా అక్కడి నుంచి తెప్పించి.. రైతుల కడుపులో చల్లకదలకుండా కూర్చునే విధంగా.. ఇంటికే ఎరువుల బస్తాలు పంపిన పరిస్థితిని కేసీఆర్ పాలనలో చూశాం. 4లక్షల మెట్రిక్ టన్నుల గోదాముల సామర్థం ఉన్నది మేం బాధ్యతలు చేపట్టిననాడు. రైతులకు మేలు జరగాలని 24లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యానికి సంవత్సరం, సంవత్సరన్నర లోపే తీసుకెళ్లిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదని కెటిఆర్ గుర్తు చేశారు. గోదాములు ఉన్నా, రైతువేదికలున్నా, కష్టపడే రైతులు ఉన్నా.. కేసీఆర్ కష్టపడి చేయించిన మిషన్ కాకతీయ చెరువులు, అద్భుతంగా కట్టిన కాళేశ్వరంతో సహా ప్రాజెక్టులు కళకళలాడుతున్నా.. కానీ, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం వానాకాలం సీజన్ మొదలైనా దున్నపోతుపై వానపడ్డట్లుగా ఉన్నది. కనీసం ప్లానింగ్ లేదు. సమీక్ష లేదు, సన్నద్ధ లేదు. ఎక్కడ ఆలోచన, ప్రణాళిక లేదు. ప్రణాళిక, అనుభవ రాహిత్యం, పరిపాలన చేతగానితనం, ఇతర అంశాలపై దృష్టిపెట్టడం వల్ల ఇవాళ రాష్ట్రంలో రైతులు అవస్థలు పడుతున్నరు. ఒక్కటంటే ఒక్కరోజు ముఖ్యమంత్రి వ్యవసాయంపై, ఎరువులపై సమీక్ష చేయలేదు. కేంద్ర ప్రభుత్వాన్ని కలిసి విజ్ఞప్తి చేసింది లేదు. పేరుకు రాహుల్ గాంధీనికి కలిసేందుకు వెళ్లి.. ఏదో కాగితం ఇచ్చి రావడం కాదు. సీనియస్‌గా, సిన్సియర్‌గా ఇక్కడ ఏ పరిస్థితి ఉంది? ఎట్లా వ్యవసాయ విస్తరణ కేసీఆర్ హయాంలో జరిగింది? దానికి అనుగుణంగా ఎంత ఎరువు కావాలనే ఇండెంట్ రాష్ట్ర ప్రభుత్వం నుంచి వెళ్లలేదు. ముందస్తు ప్రణాళిక తయారు చేయలేదు. దాని ఫలితంగానే రాష్ట్రంలో ఎరువుల కొరత కనిపిస్తుంది. కేసీఆర్ ఉన్న పదేళ్లు ఎన్నడూ లైన్లు లేవు. ఎరువుల కోసం కొట్లాడుకునే పరిస్థితి లేదు. పోలీసులను పెట్టి ఎరువులు పంచే దుస్థితి ఎన్నడూ లేదు.

# హైదరాబాద్ అభివృద్ధికి ఎందరో కృషి

### హైటెక్ సిటీ కడతామన్నా వ్యతిరేకించారు

### అభివృద్ధిని కొనసాగించాలన్నదే మా పట్టుదల

### మూసీ ప్రక్షాళనతో ముందుకు సాగుతాం

### మరింత సుందర నగరంగా తీర్చిదిద్దుతాం

### ఇంటిగ్రేటెడ్ రిజస్ట్రార్ కార్యాలయ శంకుస్థాపనలో రేవంత్













**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

రాజీవ్ గాంధీ వల్లే ఐటీ రంగంలో చాలా మంది రాణిస్తున్నారని



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఆనాడు రాజీవ్ గాంధీ కంప్యూటర్ ను దేశానికి పరిచయం చేశారు.. పీవీ నర్సింహారావు స్పెషల్ ఎకనామిక్ జోన్ ను మంజూరు చేశారు.. నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి హైటెక్ సిటీకి శంకుస్థాపన చేశారని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ అభివృద్ధిలో ఉమ్మడి రాష్ట్రంలో సీఎంలుగా వ్యవహరించిన చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాత్ర ఉందని వెల్లడించారు. 1994 నుంచి 2014 వరకు హైదరాబాద్‌ను అప్పటి సీఎంలు అభివృద్ధి చేసినట్లు- పేర్కొన్నారు. గూగుల్‌లాంటి ప్రముఖ సంస్థల్లో తెలుగువారు పెద్ద పదవుల్లో ఉన్నారని తెలిపారు. మన ప్రాంత విద్యార్థులు ఇక్కడే చదువు కోవాలని పలు సంస్థలు నిర్మించారని గుర్తు చేశారు. గచ్చిబౌలిలో డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్ ఇంటిగ్రేటెడ్ ఆఫీసులకు సీఎం శంకుస్థాపన చేశారు. కార్యక్రమానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడారు. హైటెక్ సిటీ కట్టినప్పుడు అవహేళన చేశారు. హైదరాబాద్ నగరం సింగపూర్, టోక్యోతో పోటీ పడుతోంది. మన వద్ద అన్ని ఉన్నప్పుడు చిత్తశుద్ధితో పనిచేయడం కావాలి. అమెరికాలో మన ఐటీ- నిపుణులు పని చేయడం ఆపేస్తే స్తంభించిపోతుంది. రాష్ట్రంలో శాంతి భద్రతలతో కూడిన ఉద్యోగ భద్రత ఇచ్చాం. రాబోయే పదేళ్లలో వన్ బిలియన్



డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దుతాం అన్నారు. ఇప్పుడు మూసీ ప్రక్షాళన ఎందుకు అడ్డుకుంటున్నారు. మూసీ మురికిలో బతకాలని పేదలు ఎందుకు అనుకుంటారు? తెలంగాణ రైజింగ్ 2047తో అభివృద్ధి చేసుకుందాం. మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన జరగాలి. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సరైన సౌకర్యాలు లేవు. అన్ని సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు నిర్మించాలని ప్రభుత్వం సంకల్పిస్తుందోని రేవంత్ వెల్లడించారు. ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా పరిపాలనకు ఇబ్బంది లేకుండా నిర్మాణం చేపట్టనున్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బులిటీలో భాగంగా 30 కోట్లు- ఈ భవన నిర్మాణానికి అపర్ణ కన్స్రక్షన్ కేటాయించిందన్నారు. నిజాం నవాబులు 400 ఏళ్ల చరిత్ర ఉన్న నగరంలో నిర్మించారు.. మాదాపూర్, కొండాపూర్, వట్టి నాగులపల్లి వరకు అభివృద్ధి చేసేందుకు వైఎస్ రాజశేఖర్ రెడ్డితో పాటు- పలువురు ముఖ్యమంత్రులు కృషి చేశారు.. ప్రపంచంలోని 500కు పైగా కంపెనీలు ఇక్కడే ఉన్నాయి.. మరోవైపు, చిన్న చిన్న వర్షాలకే హైదరాబాద్ నగరం మునిగిపోతుందని సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ ప్రక్షాళన చేస్తామంటే కొందరు వద్దని అంటున్నారు.. ఈ నగరాన్ని ఇలాగే వదిలేద్దామా.. ప్రపంచానికి ఆదర్శంగా హైదరాబాద్ ను నిలుపుకుందామా? అని ప్రశ్నించారు. ప్రపంచం ఆశిస్తున్న స్థాయిలో హైదరాబాద్ కు ఇంకా డెవలప్‌మెంట్ చేయాల్సి ఉంది.. మనం న్యూయార్క్, టోక్యో లాంటి నగరాలతో పోటీ- పడాలి.. చిత్తశుద్ధితో సాధిస్తే ఏదైనా సాధ్యమవుతుందన్నారు. కాబట్టి, వరిజిబాల్ సిటీ-ని గోల్డెన్ సిటీ- చేయాలంటే మూసీ ప్రక్షాళన చేసి తీరాలి.. మనకు నదుల ప్రక్షాళన అవసరం.. గంగా, యమున, సబర్మతి నదులను ఆయా రాష్టాలు ప్రక్షాళన చేశాయి.. మనం కూడా మూసీని ప్రక్షాళన చేసుకోవాలన్నారు. పేదల కోసం స్థలాలు వెతకమని మంత్రులకు చెబుతున్నా.. వారికి ఇల్లు కట్టి ఇద్దాం.. సొంత ఇల్లు కళ నెరవేరాలంటే నగరం విస్తరించాలి.. మూసీ విస్తరించాలి.. రాత్రుళ్ళు అక్కడ బిజినెస్ నడవాలి.. నైట్ ఎకానమిని మూసీలో సృష్టించాలని రేవంత్ రెడ్డి సూచించారు. అయితే, గత ముఖ్యమంత్రుల దూరదృష్టితో హైదరాబాద్ కి అనేక అంతర్జాతీయ కంపెనీలు వచ్చాయని ముఖ్యమంత్రి రేవంత్ తెలిపారు. ఇప్పుడు అమెరికాలోని సిలికాన్ వ్యాలీని శాసిస్తున్నాం.. మన వాళ్ళు ఒక్క రోజు పని చేయకపోతే అమెరికా కుప్పకూలిపోతుంది. కాగా, తెలంగాణ రైజింగ్ 2047 అంటు-న్నాం.. 2047 నాటికి త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తెలంగాణ ఎదగాలని చెప్పుకొచ్చారు. ఇక, సంవత్సరానికి 15 వేల కోట్ల ఆదాయం ఇచ్చే రిజిస్ట్రేషన్ శాఖ బంగారు గుడ్డు పెట్టె- బాతు.. లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టి రాష్ట్రానికి ఆదాయం తెచ్చి పెడుతున్న వారిని దొంగలుగా చూస్తున్నారు.. నేరం చేసే వాళ్ళ మాదిరిగా రిజిస్ట్రేషన్ కు వచ్చే వాళ్ళను చూసే పరిస్థితి మారాలని సీఎం సూచించారు. అన్ని వసతులు ఈ ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉంటాయని రేవంత్ రెడ్డి సూచించారు. ఈ ప్రభుత్వం మీది.. మీకు వసతులు కల్పించడం వల్ల మంచి పేరు వస్తుంది.. 144 సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో సంవత్సరానికి 19 లక్షల డాక్యుమెంట్లు- చేస్తున్నాం.. విదేశాల్లో సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు మంచి పేరు ఉంది.. అన్ని ప్రభుత్వ శాఖలను ప్రక్షాళన చేయాలి.. 2034లో ప్రపంచం హైదరాబాద్ ను ఫ్యూచర్ సిటీగా చూడడానికి రావాలి.. అన్ని విభాగాలు అక్కడి నుంచే పని చేయాలని వెల్లడించారు. ఇక, జూన్ 2వ తేదీ లోపు 11 ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలు పూర్తి చేయాలి.. కేవలం 8 నెలల్లోనే అపర్ణ కన్స్రక్షన్ వారు ఇంటిగ్రే-టె-డ్ సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసు నిర్మాణం పూర్తి చేస్తారని ముఖ్యమంత్రి రేవంత్ పేర్కొన్నారు.



# ఆన్‌లైన్ గేమింగ్ నిషేధం తగదు

## అవసరమైతే నియంత్రణ విధించండి

## అమిత్ షాకు ఆల్ ఇండియా గేమింగ్ ఫెడరేషన్ వినతి

న్యూఢిల్లీ,

ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ ఆగడాలు ఇటీవల మరీ పెరిగిపోయాయి. దీన్ని అరికట్టడంలో భాగంగా 'ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు'ను తీసుకొచ్చేందుకు కేంద్రం సిద్ధమైంది. ఈ బిల్లుకు కేబినేట్ తాజాగా ఆమోదం తెలిపింది. అయితే ఈ బిల్లుపై ఆందోళన వ్యక్తం చేస్తూ.. ఆల్ ఇండియా గేమింగ్ ఫెడరేషన్ కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు లేఖ రాసింది. ఆన్‌లైన్ బెట్టింగ్‌లను అరికట్టేందుకు కేంద్రం తీసుకొచ్చే బిల్లు కారణంగా తమ రంగానికి తీవ్ర నష్టం కలుగుతుందని ఏఐజీఎఫ్ ఆందోళన వ్యక్తంచేసింది. ఇది అమల్లోకి వస్తే తమ పరిశ్రమకు భారీ నష్టం జరుగుతుందని, కోట్లమంది చట్టబద్ధమైన గేమర్‌లు అక్రమంగా నెట్‌వర్క్‌లను నడిపేవారి వైపు వెళ్లేలా చేస్తుందని ఆవేదన వ్యక్తంచేసింది. అంతేకాక.. ఈ రంగంలోని అనేకమంది ఉద్యోగులపై కూడా దీని ప్రభావం ఉంటుందని హెచ్చరించింది. ఈసందర్భం గా దీన్ని పూర్తిగా నిషేధం విధించేకంటే.. దానిపై నియంత్రణ చర్యలు తీసుకోవాలని కేంద్రానికి సూచించింది. ఆటగాళ్లను రక్షించడంతో పాటు- వారు బాధ్యతాయుతంగా ఆడేలా చర్యలు తీసుకోవాలని కోరింది. కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించాలని, పరిశ్రమను పూర్తిగా చీకట్లోకి నెట్టేయొద్దని అభ్యర్థించింది. ఈ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ వాడకం ఇటీ-వల విపరీతంగా పెరిగిపోయింది. దీనికి బానిసైన కొందరు అప్పుల ఊబిలో కూరుకుపోయి ప్రాణాల మీదకు తెచ్చుకుంటు-న్నారు. వీటిని ప్రమోట్ చేసిన ప్రముఖులు ప్రస్తుతం దర్యాప్తు సంస్థల నుంచి విచారణ ఎదుర్కొంటున్నారు. ఈక్రమంలోనే ఆన్‌లైన్ బెట్టింగ్‌ను నేరంగా పరిగణిస్తూ.. 'ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు'ను తీసుకువచ్చేందుకు కేంద్రం సిద్ధమైంది. మంగళవారం ప్రధాని మోదీ నేతృత్వంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో దీనికి ఆమోదం లభించిందని అధికార వర్గాలు తెలిపాయి. దీన్ని లోక్‌సభలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. దీంతో ఇక ఆన్‌లైన్ జూదానికి తెరపడనుంది.

# ఢల్లీలో అనూహ్య ఘటన

## సిఎంకు వినతిపత్రం ఇచ్చినట్లే ఇచ్చి దాడి

## సిఎం రేఖాగుప్తా చెంపపై కొట్టినయువకుడు

## దాడిని తీవ్రంగా ఖండించిన మాజీ సిఎం అతిషి

న్యూఢిల్లీ,

ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై ఓ యువకుడు దాడి చేశాడు. బుధవారం ఉదయం సివిల్ లైన్స్‌లోని సిఎం అధికారిక నివాసంలో జరిగిన జన్ సున్వై కార్యక్రమంలో ఈ ఘటన జరిగినట్లు ముఖ్యమంత్రి కార్యాలయం వర్గాలు తెలిపాయి. నిందితుడిని సంఘటనా స్థలం నుండి పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. నిందితుడు మొదట ముఖ్యమంత్రికి ఫిర్యాదుగా ఒక పత్రాన్ని అందజేసి, ఆపై ఆమెపై దాడి చేసినట్లు- బిజెపి నాయకుడు ఒకరు తెలిపారు. సిఎం రేఖ గుప్తాపై జరిగిన దాడిని ఢిల్లీ బిజెపి అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా తీవ్రంగా ఖండించారు. ఢిల్లీ కాంగ్రెస్ చీఫ్ దేవేందర్ యాదవ్ కూడా ఈ దాడిని ఖండించారు. ఈ సంఘటనను దురదృష్టకరం అని అభివర్ణించారు. ముఖ్యమంత్రి మొత్తం ఢిల్లీకి నాయకత్వం వహిస్తున్నారని ఆయన అన్నారు. ఢిల్లీ సిఎం భద్రతను కూడా యాదవ్ ప్రశ్నించారు. ఈ సంఘటన మహిళల భద్రతను కూడా బహిర్గతం చేస్తుంది. ఢిల్లీ సిఎం సురక్షితంగా లేకపోతే, ఒక సామాన్యుడు లేదా సాధారణ మహిళ ఎలా సురక్షితంగా ఉంటారు? అని దేవేందర్ యాదవ్ వ్యాఖ్యానించారు. ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకురాలు అతిషి బుధవారం ముఖ్యమంత్రి రేఖ గుప్తాపై జరిగిన దాడిని ఖండించారు. ఈ మేరకు ఆమె ఎక్స్ లో పోస్టు చేశారు. ప్రజాస్వామ్యంలో హింసకు చోటు- లేదని అతిషి అన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తాపై జరిగిన దాడి అత్యంత ఖండించదగినది. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలు, నిరసనలకు చోటు ఉంటుంది. కానీ హింసకు చోటు లేదు. నిందితులపై ఢిల్లీ పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాము. ముఖ్యమంత్రి పూర్తిగా సురక్షితంగా ఉన్నారని ఆశిస్తున్నామని ఆమె పేర్కొన్నారు.

# ఢిల్లీ సిఎంపై దాడి కేసు

## రాజ్‌కోట్‌కుచెందిన వ్యక్తిగా గుర్తింపు

న్యూఢిల్లీ,

దిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై ఓ వ్యక్తి దాడి చేయడం సంచలనం రేపింది. నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు అతడిని గుజరాత్‌లోని రాజ్‌కోట్‌కు చెందిన రాజేశ్ భాయ్ ఖిమ్జి భాయ్ సకారియాగా (41) గుర్తించారు. గుజరాత్‌లోనూ అతడిపై దర్యాప్తు ముమ్మరం చేసిన అధికారులు దాడికి గల కారణాలు తెలుసుకొనే పనిలో పడ్డారు. ఈసందర్భంగా అతడి కుటుంబసభ్యులను విచారిస్తున్నారు. ముఖ్యమంత్రిపై సకారియా ఎందుకు దాడి చేశాడనే



విషయంపై భిన్న కథనాలు వినిపిస్తున్నాయి. నిందితుడి బంధువు జైల్లో ఉన్నాడని, అతడిని విడుదల చేయాలని సీఎంకు విజ్ఞప్తి చేసేందుకు ముఖ్యమంత్రి అధికారిక నివాసానికి వచ్చినట్లు- వార్తలు వచ్చాయి. ఇందుకు సంబంధించిన వ్యవహారం ప్రస్తుతం కోర్టులో పెండింగులో ఉందని జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి. అయితే, వీటిని పోలీసులు ధ్రువీకరించాల్సి ఉంది.మరోవైపు గుజరాత్‌లో నిందితుడి తల్లిని ప్రశ్నించిన అధికారులు, ఆమె నుంచి వివరాలు సేకరించే పనిలో పడ్డారు. కుమారుడు దిల్లీ సీఎంను కలిసేందుకు వెళ్లిన విషయం తనకు తెలియదని ఆమె చెప్పినట్లు- సమాచారం. అతడు జంతు ప్రేమికుడని, ఇటీవల వీధి శునకాలపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో అసంతృప్తిగా ఉన్నాడని పేర్కొన్నట్లు- తెలుస్తోంది. అయితే, అతడి మానసిక పరిస్థితి బాగా లేదని, గతంలోనూ ఓసారి దిల్లీకి వెళ్లి వచ్చాడని పోలీసులకు వివరించినట్లు సమాచారం. ఇదిలాఉంటే, దిల్లీ సివిల్ లైన్స్‌లోని సీఎం అధికారిక నివాసంలో బుధవారం ఉదయం 'జన్ సున్‌వాయ్' నిర్వహిస్తున్న సమయంలో ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై రాజ్‌కోట్ వ్యక్తి దాడికి పాల్పడ్డాడు. కొన్ని పేపర్లను సీఎంకు అందించిన తర్వాత అతడు గట్టిగా అరుస్తూ సీఎంపై దాడి చేసినట్లు- ప్రత్యక్ష సాక్షులు మీడియాకు వెల్లడించారు. ఈ ఘటనను భాజపా సహా విపక్ష పార్టీలు తీవ్రంగా ఖండించాయి.

# రాధాకృష్ణన్ ఎంపికలో ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన పాత్ర

## మోడీ ఏకపక్ష నిర్ణయాలపై కన్నేసిన సంఘ్



న్యూఢిల్లీ,

మోడీ ప్రధాని అయిన తరవాత బిజెపిలో ఉన్న సీనియర్లను ఒక్కొక్కరినే తప్పిస్తూ తనకు ఎదురులేకుండా చేస్తూ పోతున్నారు. 11 ఏళ్లుగా అదే సాగింది. వాజపేయి - అద్వాణీ తరానికి చెందిన వారందరినీ తప్పించిన తీరును చూశాం. అంతెందుకు అద్వానీనే తప్పించాడు. ఇలా గురుభక్తిని ప్రకటించుకున్నారు. రామ్‌నాథ్ కోవింద్ కాకుండా తొలిసారే అద్వానీని రాష్ట్రపతిగా నిలిపే అవకాశం వచ్చినా తెలివిగా వ్యవహరించారు. దీంతో అద్వానీ రక్తం ధారపోసిన పార్టీలోనే చులకనకు గురయ్యారు. రాజ్యాంగ పదవిని అనుభవించే అవకాశం లేకుండా పోయింది. లేకుంటే మాజీ రాష్ట్రపతిగా అయినా అద్వానీ ఉండేవారు. ఇలా మురళీమనోహర్ జోషి లాంటి వారినికూడా పక్కన పెట్టేశారు. అలాగే వెంకయ్యనాయుడును కూడా ఉపరాష్ట్రపతిని చేసి, ఆయనను కూడా బిజెపికి దూరం చేశారు. ఉపరాష్ట్ర పతి కావడంతో తల్లిలాంటి పార్టీకి దూరం అయ్యానని ఇటీవల వెంకయ్యనాయుడు ఆవేదన చెందారు. తాజా ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో రాజ్‌నాథ్‌సింగ్‌ను నిలబెడతారని ప్రచారం జరిగింది. దీంతో రాజ్‌నాథ్‌ను కూడా తప్పించే ఎత్తుగడ మొదలయ్యిందని అనుకున్నారు. కానీ అనూహ్యంగా ఆర్‌ఎస్‌ఎస్ రంగంలోకి దిగినట్లుగా కనిపిస్తోంది. ఈ మధ్య మోడీ కొంత దూకుడుగా వ్యవహరిస్తూ, ఆర్‌ఎస్‌ఎస్‌తో పనేముందన్న రీతిలో సాగారనే విమర్శలు వచ్చాయి. దీంతో 75 ఏళ్ల వ్యవహారంతో మోహన్ భగవత్ ఒక ఝలక్ ఇచ్చారు. అలాగే తెరవెనక కష్టపడుతున్న ఆర్‌ఎస్‌ఎస్‌ను కాదని సాగడం కష్టమని సంకేతాలు ఇచ్చారు. ఈక్రమంలో జగదీప్ దన్‌ఖడ్ స్థానంలో మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను ఉపరాష్ట్రపతి పదవికి నరేంద్రమోదీ ప్రభుత్వం ఎంపిక చేయడం చూస్తుంటే ఆర్‌ఎస్‌ఎస్ బలంగా తనముద్ర వేసిందని అనుకోవాలి. మామూలుగా ఆయితే తనకు నచ్చిన,నమ్మిన బంటును నియమించుకోవడం మోదీ అలవాటు చేసుకున్నారు. అయితే ఇటీవలి కాలంలో కీలకమైన పదవుల్లో ఆరెస్సెస్ నేపథ్యం ఉన్నవారిని నియమించి, ఆ సంస్థను సంతృప్తిపరిచే ప్రయత్నాలను మోదీ చేయడం మారుతున్న పరిస్థితులకు నిదర్శనం. బీజేపీకి వారి అండదండలు అవసరం లేదని పార్టీ అధ్యక్షుడు జగత్‌ప్రకాశ్ నడ్డా గత ఏడాది అన్నప్పుడున్న పరిస్థితులు వేరు. ఇప్పుడున్న పరిస్థితులకూ తేడా కనిపిస్తోంది. అందుకే అనివార్యంగా ఆర్‌ఎస్‌ఎస్ నేపథ్యం ఉన్న రాధాకృష్ణన్ను ఎంపిక చేయక తప్పలేదు. ఓ రకంగా చెప్పాటంలే మోడీ నిరంకుశ విధానాలను గమనిస్తూ వచ్చిన ఆర్‌ఎస్‌ఎస్ మెల్లగా రంగంలోకి దిగందన్న ప్రచారం కూడా ఉంది. రేపటి బిజెపి అధ్యక్ష ఎన్నికల్లో కూడా ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన భూమిక పోషిస్తుందనడంలో సందేహం లేదు. ఇకపోతే రాధాకృష్ణన్ కూడా సామాన్య వ్యక్తి కాదు. ఆయన తన 16 సంవత్సరాల వయసులో ఆర్‌ఎస్‌ఎస్‌కు అంకితమయ్యారు. 'సంఘ్' తిరుప్పూర్ టౌన్ సంఘ చాలక్‌గా తర్వాత జిల్లా సంఘ్ చాలక్‌గా పనిచేసిన తర్వాత 1974లో ఎమర్జెన్సీకి ముందు జనసంఘ్‌లో చేరారు. 1980లో భారతీయ జనతా పార్టీ ఏర్పడ్డప్పుడు రాధాకృష్ణన్ అటల్ బిహారీ వాజపేయికి సహాయకుడుగా ఉన్నారు. బీజేపీ భావజాలానికి ఆయన నిబద్ధత తిరుగులేనిది. తమిళనాడులో 19 వేల కిలోమీటర్ల పాటు- యాత్ర చేసి తమిళనాడులో బీజేపీ అంటే రాధాకృష్ణన్ అననట్లుగా పార్టీకోసం కృషి చేశారు. 1998లో రాధాకృష్ణన్ పోటీ- చేసిన కోయంబత్తూర్ నియోజకవర్గంలో ప్రచారం చేసేందుకు బీజేపీ నేత లాల్ కృష్ణ ఆడ్వాణీ వచ్చినప్పుడే ఆయన పాల్గొనాల్సిన ఎన్నికల సభలోనూ, ఇతర ప్రాంతాల్లోనూ బాంబులు పేలి 85 మంది మరణించారు. ఒక పత్రికా విలేఖరికి ఇంటర్వ్యూ ఇవ్వడం వల్ల ఆడ్వాణీ కోయంబత్తూర్‌కు ఆలస్యంగా వచ్చారు. ఆయనకుస్వాగతం పలికేందుకు రాధాకృష్ణన్ విమానాశ్రయానికి రావడంతో కోయంబత్తూరుకు వెళ్లలేదు. వారిద్దరూ సకాలంలో సభకు చేరుకుని ఉంటే పరిస్థితి ఎలా ఉండేదో బాంబు పేలుళ్లను బట్టి అర్థంచేసుకోవచ్చు. సంఘ్‌ను రాధాకృష్ణన్ కోయంబత్తూర్‌లో బలోపేతం చేసినందుకే తీవ్రవాదులు ఆ ప్రాంతాన్ని ఎంచుకున్నారనేది స్పష్టమయింది. ఆ ఎన్నికల్లో కోయంబత్తూర్‌లో హిందూ ఓటర్లు సంఘటిత మై రాధాకృష్ణన్ అఖండ మెజారిటీతో గెలిచారు. ఈ క్రమంలో పరిణామాలను గమనిస్తే రాధాకృష్ణన్‌ను ఎంపిక చేయడంలో ఆర్‌ఎస్‌ఎస్ ముందున్నదన్నది స్పష్టం అయ్యింది. అందుకేనేమో మోడీ ఇటీవల తరచూ మోహన్ భగవత్ బాటలో నడుస్తున్నారు. నాగపూర్ ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన కార్యాలయం సందర్శించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోటలో మోదీ తన ప్రసంగంలో ఆర్‌ఎస్‌ఎస్‌ను ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇదంతా కూడా ఆర్‌ఎస్‌ఎస్‌ను కాదని ఏమీ చేయలేరన్న సంకేతాలు బలంగా వస్తున్నాయి. అందుకే పార్టీ రాష్ట్ర అధ్యక్షుల ఎంపికలో కూడా ఆర్‌ఎస్‌ఎస్ భావజాలం పనిచేసింది. రేపటి పార్టీ అధ్యక్ష ఎన్నికపైనా ఈ ప్రభావం ఉంటుంది.

# భారీ వర్షాలతో చెరువుకలు జలకళ

## అలుగు పోస్తున్న పలు జలాశయాలు

కామారెడ్డి,

ఇటీవల కురిసిన భారీ వర్షాలతో కామారెడ్డి జిల్లాలోని ప్రాజెక్టులు, చెరువులు నిండుకుండలా మారాయి. జిల్లాలోని 414 చెరువులు అలుగు పారుతున్నాయి. 15 రోజుల కిందటివరకు జిల్లాలోని ప్రాజెక్టులు, చెరువుల్లో చెప్పుకోదగ్గ స్థాయిలో నీటి నిల్వలు లేవు. వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో జలాశయాల్లోకి భారీగా నీళ్లు చేరాయి. ఎగువన ఉన్న సింగూర్, పోచారం ప్రాజెక్టుల నుంచి నిజాంసాగర్ ప్రాజెక్టులోకి 3 రోజులుగా భారీగా వరద వస్తోంది. నిజాంసాగర్ లో దాదాపు పూర్తిస్థాయిలో నీరు చేరింది. నిజాంసాగర్ ఫుల్ కెపాసిటీ- 17.8 టీ-ఎంసీలుకాగా ప్రస్తుతం 15.943 టీఎంసీల నీరు ఉంది. మంగళవారం సాయంత్రం వరకు ఇన్ ఫ్లో 80వేల క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తోంది. మంగళవారం 16 గేట్లు- ఎత్తి 85 వేల క్యూసెక్కుల నీటిని మంజీరానదిలోకి వదిలారు. కౌలాస్ నాలా ప్రాజెక్టు కెపాసిటీ- 1.237 టీ-ఎంసీలకు గాను ప్రస్తుతం 1.164 టీ-ఎంసీల నీరు నిల్వ ఉంది. 5 గేట్లు- ఎత్తి వరద నీటిని బయటకు వదిలారు. కళ్యాణి ప్రాజెక్ట్ లో పూర్తి నీటిమట్టం 409 మీటర్లు కాగా 408 మీటర్ల వరకు నీరుంది. సింగీతం రిజర్వాయర్ పూర్తిగా నిండింది. దీని పూర్తి మట్టం 416 మీటర్లు కాగా 416 మీటర్ల వరకు నీరు నిల్వ ఉంది. పోచారం, కళ్యాణి, కౌలాస్ సింగీతం రిజర్వాయర్ లు నిండాయి. వానకాలం, యాసంగి పంటలకు సాగునీరు పూర్తిస్థాయిలో అందనుంది. జిల్లాలో మొత్తం 1,515 చెరువులు ఉండగా దాదాపు సగం చెరువులు నిండాయి. 173 చెరువుల్లో 25 శాతం వరకు నీరుండగా, 262 చెరువులు 25 నుంచి 50 శాతం వరకు వరకు నిండాయి. 356 చెరువుల్లో 50 నుంచి 70 శాతం వరకు, 260 చెరువుల్లో 75 నుంచి 100 శాతం వరకు నీళు ఉన్నాయని ఇరిగేషన్ ఆఫీసర్లు చెప్తున్నారు. 414 చెరువులు అలుగుపారుతున్నాయి.

# భద్రాచలం వద్ద ప్రమాదస్థాయిలో గోదావరి

భద్రాచలం,

భద్రాచలం వద్ద గోదావరి ఉగ్ర రూపం దాల్చుతుంది. మొదట ప్రమాద హెచ్చరిక స్థాయిని దాటి నీటి ప్రవాహం ఉంది. ప్రస్తుతం అక్కడ 43.5 అడుగుల నీటిమట్టం నమోదైంది. తెలంగాణాలోని లక్ష్మీ బ్యారేజ్ నుంచి 9.04 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేయడంతో భద్రాచలానికి ఇన్ ఎ÷-లో పెరిగింది. దీంతో ప్రతి అరగంటకు అక్కడ ప్రవాహం పెరుగుతోంది. దీనికి తోడు ప్రాణహిత నుంచి వరద నీరు భారీగా చేరడంతో ఉధృతంగా మారింది. ఇదే సమయంలో ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ వద్ద నీటి ప్రవాహం స్థిరంగా ఉంది. ప్రస్తుతం కాటన్ బ్యారేజ్ వద్ద 9.90 అడుగుల నీటి మట్టం నమోదైంది. బ్యారేజీకి చెందిన 175 గేట్లు- పైకి లేపి సముద్రంలోకి 7.40 లక్షల క్యూసెక్కులని విడుదల చేస్తున్నారు. సాయంత్రానికి కాటన్ బ్యారేజ్ వద్ద కూడా నీటి ప్రవాహం మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయికి చేరే అవకాశం ఉండటంతో అధికారులు అప్రమత్తం అయ్యారు. లంక గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు.

# కాళేశ్వరం వద్ద త్రివేణి సంగమం ఉధృతి

భూపాలపల్లి,

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద వరద పోటెత్తింది. ఇక్కడ 12.41 మీటర్ల మేర ప్రవాహం కొనసాగుతోంది. జ్ఞాన సరస్వతి, సాధారణ పుష్కర ఘాట్ల మెట్లపై నుంచి వరద ప్రవహిస్తోంది. త్రివేణి సంగమం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయిలో వరద ప్రవాహం ఉండటంతో పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ ముసుగు తొలగలేదు

## పోరాటాలతో ప్లాంట్‌నుకాపాడుకోవాల్సిందే

## సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.హెచ్.నరసింగరావు

విశాఖపట్టణం,

విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకోవడానికి రాష్ట్ర ప్రజానీకం యావత్తు ముందుకు రావాలని కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ మేరకు సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.హెచ్.నరసింగరావు, విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి.కుమార్, పబ్లిక్ సెక్టార్ కోఆర్డినేషన్ కన్వీనర్ ఎస్.జ్యోతీశ్వరరావు, ప్రధాన కార్యదర్శి, స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్ యు.రామస్వామి విశాఖలో మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్రైవేటీ-రణను ఆపలేదని గత ప్రభుత్వాన్ని ప్రజలు ఘోరంగా ఓడించారని పేర్కొన్నారు. ఎన్నికల ముందు విశాఖ స్టీల్ ప్రైవేటీ-కరణ కానివ్వమని గట్టిగా హామీ ఇచ్చిన తెలుగుదేశం కూటమి ప్రభుత్వం నేడు పూర్తిగా కేంద్ర బిజెపి విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీ-కరణను సమర్ధిస్తున్నదని మండిపడ్డారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను 34 విభాగాలుగా చేసి ఆపరేషన్, మెయిం-టె-నెన్స్ మొత్తం పనులను కొత్త కాంట్రాక్టర్లకు అప్పగించాలని ఆగష్టు 16న ఆశక్తి గలవారు సెప్టెంబరు 9వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని బిడ్‌లు ప్రకటించారని తెలిపారు. దీని వలన పర్మినెంట్ ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు, ఆఫీసర్లతో సహా మొత్తం పనులన్నీ కొత్త కాంట్రాక్టర్లకు అప్పగిస్తారని తెలిపారు. స్థానికులుగా ఉన్నవాందరూ పూర్తిగా పనులు కోల్పోతారని, గాజువాక ప్రాంతం ఎడారిగా మారిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి, జనసేన కూటమి ప్రభుత్వ సాయంతో కేంద్ర ప్రభుత్వం 5వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా, ఒక్క రూపాయి కూడా నష్టపరిహారం చెల్లించకుండా ఏకపక్షంగా తొలగించారు. రెండు దఫాలు వి.ఆర్.ఎస్ పేరుతో అత్యంత నైపుణ్యం కలిగిన ఆఫీసర్లు, కార్మికులను బయటకు గెంటివేస్తున్నారని ఆగ్రహించారు. గత ప్రభుత్వ కాలంలో కొత్తవారిని తీసుకోవాలని పోరాడామని, గత ప్రభుత్వం ప్రైవేటీకరణను ఆపలేక పోయిందని తెలిపారు. నేడు కూటమి ప్రభుత్వం వున్న కార్మికులనే వేలాది మందిని తొలగించి ప్రైవేట్‌వారికి అప్పగించడానికి పూనుకుంటు-న్నదని పేర్కొన్నారు. కార్మికులపై పూర్తిగా నిర్భంధం ప్రయోగించడానికి యాజమాన్యానికి అవకాశం కల్పించిందని, అక్రమ కేసులు బనాయిస్తున్నారని వెల్లడించారు. విశాఖ స్టీల్‌లో తల తిప్పకుండా ఉండేవిధంగా ఎమర్జన్సీని సాగిస్తున్నదని, నిరాహారదీక్షా శిభిరాన్ని కూల్చివేసారని, నిరాహారదీక్షలకు అనుమతించడం లేదని మండిపడ్డారు. కార్మికులను భయపెట్టి ప్రైవేటీకరణ చేయాలని కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్నదన్నారు. ఇప్పటివరకు బిజెపి చేసిన తప్పుడు వాదనలను టిడిపి నాయకులు భుజానవేసుకొని అదే వాదనలు చేస్తున్నారని తెలిపారు.వాస్తవాలు కప్పిపుచ్చి బిజెపి ప్రభుత్వ కుట్రలో భాగంగా విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ఇప్పుడున్న 300 మంది స్థానిక కాంట్రాక్టర్లను తొలగించి బయట వారిని రప్పించి ఆర్సిలార్ మిట్టల్‌కు అప్పగించడానికి రంగం సిద్ధం చేసిందన్నారు. పల్లా శ్రీనివాస్ పదే పదే విశాఖ స్టీల్‌లో ఉన్న ట్రేడ్ యూనియన్లపై తీవ్రంగా విరుచుకుపడ్డారని, 2వేల మంది పనిచేయని ట్రేడ్ యూనియన్ నాయకులున్నారని ఆరోపించారని మండిపడ్డారు. పనిచేయని కార్మికులు ఎవరున్నారో చూపించాలని సవాల్ చేశారు.కొంతమంది టియు నాయకులు కాంట్రాక్ట్ కార్మికుల ఉద్యోగాలు అమ్ముకున్నారని పదే పదే ప్రకటిస్తున్నారని, చిత్తశుద్ధి ఉంటే సిబిఐ, ఎసిబి అన్ని సంస్థలతో వెంటనే విచారణ జరిపించాలని సవాలు విసిరారు. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ట్రేడ్ యూనియన్లు, కార్మికులు శ్రమతోనే స్టీల్ ఉత్పత్తి అవుతున్నదని, ప్రతి సంవత్సరం 50లక్షల టన్నులు ప్రాణాలను ఫణంగా పెట్టి కార్మికులు ఉత్పత్తి చేస్తున్నారని వెల్లడించారు. ఉత్పత్తి చేసే వారిపై హేళన చేయడం, కఠినంగా ఉంటామని హెచ్చరికలు చేయడానికి వీరికి ఏమి అధికారం ఉందని ప్రశ్నించారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో ఇప్పటికీ అన్ని కార్మిక సంఘాలు, కాంట్రాక్ట్ కార్మిక సంఘాలు, ఆఫీసర్లు కలిసి పోరాటాలు చేస్తున్నామని, విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటి ఆధ్వర్యంలో ఈ పోరాటం సాగుతున్నదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్‌ను ప్రవేట్ చేయాలనే ప్రయత్నాలు ముమ్మరం చేసిందని, విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు సొంతగనులు సమకూర్చడం లేదని వెల్లడించారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# సంబురాలు చేసుకోండి, కానీ..!

2025 ఆగస్టు 14న స్టాండర్డ్ అండ్ ప్యూర్ (ఎస్ అండ్ పీ) గ్లోబల్ రేటింగ్స్ భారత సార్వభౌమాధికార క్రెడిట్ రేటింగ్‌ను 'బీబీబీ (మైనస్)' నుంచి 'బీబీబీ'కి పెంచింది. తద్వారా 18 ఏండ్ల సుదీర్ఘ కాలం తర్వాత ఇన్వెస్ట్‌మెంట్ గ్రేడ్‌లో అత్యల్ప స్థాయిలో ఉన్న రేటింగ్‌కు ముగింపు పలికినట్టు అయ్యింది. చాలా కాలంగా ఎదురుచూస్తున్న ఈ రేటింగ్ సవరణ ఆర్థిక రంగంతోపాటు పాలకులకు ఆనందాన్ని కలిగించింది. అధికార పార్టీ నేతలు, మద్దతుదారులు ఈ అప్‌గ్రేడ్‌ను దేశ ఆర్థిక స్థిరత్వానికి నిదర్శనమని పేర్కొంటున్నారు. కానీ, అనుమానాస్పదమైన అంకెలు, సందేహాస్పదమైన డేటా, నెరవేరని సామాజిక-ఆర్థిక వాగ్దానాల నీడలో భారత ఆర్థిక వ్యవస్థలో మార్పులను గత కొన్నేండ్లుగా గమనిస్తున్న నాలాంటి ఫైనాన్షియల్ జర్నలిస్టు, కార్పొరేట్ న్యాయవాదికి రేటింగ్ అప్‌గ్రేడ్‌పై ఆచితూచి స్పందించాల్సిన సందర్భం ఇది. భారత క్రెడిట్ రేటింగ్ అప్‌గ్రేడ్ అవ్వడం కేవలం ఒక సంకేతం కాదు. గ్లోబల్ ఇన్వెస్టర్లు, రుణదాతల్లో భారత పబ్లిక్ ఫైనాన్స్, క్రెడిట్ విశ్వసనీయత గణనీయంగా మెరుగుపడిందనడానికి నిదర్శనం. భారత కంపెనీలు ఇప్పుడు గ్లోబల్ మార్కెట్‌లో చౌకగా నిధులను పొందవచ్చు. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ) పెరిగే అవకాశం ఉంది. రూపాయి, సావరిన్ బాండ్ల విశ్వసనీయతను సంతరించుకుంటాయి. విదేశీ రుణ ఖర్చులు తగ్గుతాయి. మన ఎగుమతులపై అమెరికా 50 శాతం సుంకాలను విధించడంతో భారత్ వాణిజ్య రంగంలో సవాళ్లను ప్రస్తుతం ఎదుర్కొంటున్నది. ఈ నేపథ్యంలో బలమైన క్రెడిట్ రేటింగ్ ఉండటం ఎంతో కీలకం. ఎస్ అండ్ పీ తాజా రేటింగ్ అనేది బలమైన స్థూల ఆర్థిక మౌలిక అంశాలు, మెరుగైన ద్రవ్య విశ్వసనీయత, స్థిరమైన ఆర్థిక ఏకీకరణలపై ఆధారపడింది. భారత రుణ-జీడీపీ నిష్పత్తి ప్రస్తుతమున్న 83 శాతం నుంచి 2029 ఆర్థిక సంవత్సరం నాటికి 78 శాతానికి తగ్గుతుందని ఈ ఏజెన్సీ అంచనా వేసింది. కేంద్ర ప్రభుత్వం మాత్రం వచ్చే మూడేండ్ల సగటు జీడీపీ వృద్ధిరేటు 6.8 శాతం ఉండవచ్చని భావిస్తున్నది. కరోనా మహమ్మారి తర్వాత పునరుద్ధరణ, మౌలిక సదుపాయాలపై పెట్టుబడులతో ఈ వృద్ధి సాధ్యమవుతుందని ప్రభుత్వం చెప్తున్నది. అయితే, ఈ వెలుగుజిలుగుల శీర్షికల నడుమ భారత ఆర్థిక పథం సంక్లిష్టంగా ఉన్నదని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. 2014 నుంచి భారత ఆర్థిక వ్యవస్థలో మెరుగుదల కనిపిస్తున్నప్పటికీ, బీజేపీ పాలనలో అధికారిక డేటా రిపోర్టింగ్, విధాన ఫలితాలపై మొదటినుంచీ వివాదాలున్నాయి. స్వతంత్ర పరిశీలకులు, ఆర్థిక నిపుణులు డేటా సమగ్రతను ప్రశ్నిస్తూనే ఉన్నారు. ముఖ్యంగా భారత ఆర్థిక శాఖ మాజీ సలహాదారు అర్వింద్ సుబ్రమణియన్ అనేక ఆరోపణలు చేశారు. 2012 తర్వాత జీడీపీ వృద్ధి గణాంక విధానంలో సర్దుబాట్ల వల్ల 2-2.5 శాతం అధికంగా అంచనా వేశారని ఆయన అంటున్నారు. జీడీపీ సగటు వృద్ధిరేటు 7 శాతమని అధికారిక గణాంకాలు చెప్తున్నాయి. కానీ, ఇతర అంచనాలు మాత్రం అది 5 శాతం ఉండొచ్చని సూచిస్తున్నాయి. ఇది విధానాలు, రాజకీయాలపై పర్యవసానాలను కలిగి ఉంటుంది. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానని ప్రధాని మోదీ పదే పదే చెప్పే వాగ్దానం నెరవేరలేదు. లీక్ అయిన 2017-18 నేషనల్ శాంపిల్ సర్వే ఆఫీస్ (ఎన్ఎస్ఎస్ఓ) నివేదిక ప్రకారం దేశంలో నిరుద్యోగిత రేటు 6.1 శాతం. ఇది గత 45 ఏండ్లలో అత్యధికం. ఈ నివేదిక విడుదలను ఆలస్యం చేస్తూ, పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (పీఎల్ఎఫ్ఎస్)ను హైలైట్ చేయాలని ప్రభుత్వం చూసింది. కానీ, అర్బన్, యువతలో నిరుద్యోగంపై అంచనాలను చాలా తక్కువ చేసి చూపడం కొనసాగుతున్నదని విమర్శకులు అంటున్నారు. 2011-12 నుంచి 2018 మధ్యకాలంలో 1.5 కోట్ల మంది ఉద్యోగాలు కోల్పోయారు. నిరంతరం ఉద్యోగాల సృష్టి కోసం అత్యధిక డిమాండ్ ఉండే, అధిక జనాభా ఉన్న ఈ దేశంలో ఇది పెద్ద ఎదురుదెబ్బ. దేశంలో తయారీ రంగంలోని పరిశ్రమలను ప్రోత్సహించడానికి, ఎగుమతులను పెంచడానికి ఉద్దేశించిన ప్రత్యేక కార్యక్రమం 'మేక్ ఇన్ ఇండియా'. ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టినప్పటికీ, 2014లో జీడీపీలో 15 శాతం ఉన్న తయారీరంగం వాటా 2022 నాటికి 13 శాతానికి పడిపోయింది. అదే సమయంలో దీర్ఘకాల ఉద్యోగాల సృష్టి లేదా ఎగుమతుల్లో పురోగతి సాధించినట్టు స్పష్టమైన ఆధారాలు లేవు. అందుకు బదులుగా సేవల రంగం, అనధికారిక ఆర్థిక వ్యవస్థ ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. ఇటీవలి సంక్షోభ సమయంలో ఈ

బలహీనత బయటపడింది. దేశంలో పేదరికం 5 శాతానికి తగ్గిందని నీతిఆయోగ్ చెప్తున్నది. కానీ, వరల్డ్ బ్యాంక్, ఆక్స్‌ఫామ్ వంటి స్వతంత్ర సంస్థల అంచనాలు భిన్నంగా ఉన్నాయి. భారత్‌లో పేదరికం 1215 శాతానికి దగ్గరగా ఉండవచ్చని వరల్డ్ బ్యాంక్ అంచనా వేసింది. అయితే ఆక్స్‌ఫామ్ నివేదిక ప్రకారం.. భారతదేశంలోని అత్యంత ధనవంతులైన 1 శాతం మంది వద్ద జాతీయ సంపదలో 40 శాతం పోగుబడింది. ఇది 2014లో ఉన్న 22 శాతంతో పోలిస్తే చాలా ఎక్కువ. అసమానతలో గణనీయమైన పెరుగుదలను ఇది సూచిస్తున్నది. ప్రభుత్వం వాగ్దానం చేసినట్టుగా సంపద పెరుగుదల ఫలితాలు సామాన్యులకు చేరలేదు. భారత వృద్ధి దృశ్యం నుంచి అనేక వర్గాలు మినహాయించబడ్డాయి. ఎస్ అండ్ పీ రేటింగ్ అప్‌గ్రేడ్ అనేది భారత ఆర్థిక క్రమశిక్షణ, లోటు నియంత్రణ, ద్రవ్య విజ్ఞతపై ఆధారపడి ఉంది. మహమ్మారి అనంతరం ఉద్దీపనల వల్ల ఆర్థిక లోటు 2020-21లో ఉన్న 9.3 శాతం నుంచి 202526 నాటికి 4.4 శాతానికి తగ్గుతుందని అంచనా వేయబడింది. ద్రవ్య లోటు తగ్గింపు కోసం ప్రభుత్వం సులభమైన, సరళమైన విధానాన్ని ఎంచుకున్నది. మూలధన వ్యయాన్ని 201415లో 1.6 శాతం నుంచి 202526లో 3 శాతానికిపైగా పెంచింది. అదే సమయంలో సంక్షేమం, మౌలిక రంగంలో వయాన్ని బలోపేతం చేస్తున్నది. అయితే, శీర్షికల్లో మాత్రమే కనిపించే పురోగతి ఈ అంకెల గారడీని దాచిపెడుతుందని పరిశీలకులు విమర్శిస్తున్నారు. బడ్జెట్ వెలుపల రుణాలు, బడ్జెట్ పరిధికి మించిన సబ్సిడీలు, నామమాత్రపు జీడీపీ అంచనాలు.. వాస్తవ రుణాలు, లోటు స్థాయిలను మరుగునపరిచాయని చెప్పవచ్చు. 202425 ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ ఆదాయం 9.4 శాతం పెరిగినప్పటికీ, అందుకు తగ్గట్టుగా వసూళు మాత్రం లక్ష్యాలను చేరుకోలేదు. దేశ స్థూల ప్రభుత్వ రుణాలు 2020లో జీడీపీలో 88 శాతం ఉండగా, ఇప్పుడు 82 శాతానికి తగ్గాయి. అయినప్పటికీ ఆందోళనకరమైన పరిస్థితి అని చెప్పక తప్పదు. ముఖ్యంగా సంక్షేమం, మౌలిక వసతుల విస్తరణ కోసం దేశీయ రుణాలపైనే ప్రభుత్వం ఎక్కువగా ఆధారపడుతున్నది. వడ్డీ వ్యయాలు కూడా ఎక్కువగా ఉన్నాయి. ఆదాయం-జీడీపీ నిష్పత్తి అత్యల్పంగా ఉండటం భారతదేశం భవిష్యత్తులో ఆర్థికపరమైన ప్రమాదాలకు గురిచేస్తుంది. ప్రభుత్వ రంగంలో పెట్టుబడుల ఉపసంహరణ, డిజిటలైజేషన్, లేబర్ కోడ్‌లు వంటి సంస్కరణ ప్రయత్నాలు జరిగాయి. కానీ, నెమ్మదిగా అమలు చేయడం, బ్యూరోక్రాటిక్ ప్రతిబంధకాలు, మారుతున్న రాజకీయ పరిస్థితుల వల్ల కొన్నిసార్లు అడ్డంకులు ఎదురయ్యాయి. వృద్ధిని క్రమశిక్షణతో సమతుల్యం చేస్తూ ఆర్థిక బలోపేతానికి భారతదేశం కట్టుబడి ఉందని 2025-26 బడ్జెట్ స్పష్టం చేసింది. అయితే, దీన్ని కొనసాగించేందుకు ఆదాయ స్థాయులు, ఉత్పాదకత వేగంగా వృద్ధి చెందాలి. అదే సమయంలో మూలధన వ్యయం గణనీయంగా పెరగాలి. ఎస్ అండ్ పీ చూపించిన నమ్మకానికి విధానంలో స్థిరత్వం, మౌలిక రంగంలో పెట్టుబడులే ఆధారం. కానీ, ఈ అభివృద్ధి ఫలితాలు అన్ని వర్గాలకు కాకుండా, కొన్ని వర్గాలకే కేంద్రీకృతమయ్యే ప్రమాదం ఉందని విమర్శకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 2014 నుంచి బీజేపీ అధికారంపై పూర్తి పట్టు సాధించడంతో ఆర్థిక నిర్వహణలో కేంద్రీకృత విధానం ఏర్పడింది. కానీ, దీని వల్ల డేటా స్వతంత్రత క్షీణిస్తుందని విపక్ష నేతలు, ఆర్థికవేత్తలు, మాజీ బ్యూరోక్రాట్లు సహా విమర్శకులు హెచ్చరిస్తున్నారు. ఎన్నికల ముందు తమకు ప్రతికూలంగా ఉన్న సూచీలను అణచివేయడం వంటి చర్యలు నేషనల్ స్టాటిస్టికల్ కమిషన్‌లో రాజీనామాలకు దారితీసింది. అంతేకాదు, రాజకీయ లబ్ధి కోసం గణాంకాల మాయాజాలం పావుగా మారుతున్నదనే భయాందోళనలు వ్యక్తమయ్యాయి. పారదర్శకత ఒక వివాదాస్పద అంశంగా మారింది. విశ్వసనీయ ఆర్థిక నిర్వహణ అంటే గణాంక సంస్థలను బలోపేతం చేయడం, స్పష్టమైన పద్ధతులు, స్వతంత్ర ఆడిట్‌లు, నిజాయితీతో కూడిన రిపోర్టింగ్ ఉండేలా చూడటం. డేటా సమగ్రతపై నెలకొన్న వివాదాలు ఎస్ అండ్ పీ చూపిన విశ్వాసంపై నీలినీడలు కమ్ముకునేలా చేస్తున్నాయి. అంకెలు స్వయం ప్రేరేపిత అంచనాలను కాదు, వాస్తవ పురోగతిని ప్రతిబింబించాలి. కార్పొరేట్ ఇండియా, ప్రపంచ ఇన్వెస్టర్లకు ఈ రేటింగ్ అప్‌గ్రేడ్ సులభసాధ్యత, తమకు పెట్టుబడి వ్యయాలను, ఎఫ్‌డీఐలపై ధీమాలను సమకూరుస్తుంది.

# మాజీమంత్రి కాకాణికి షరతలుతో బెయిల్

## తెలుగు రాష్ట్రాలు దాటి వెళ్లరాదని హైకోర్టు ఆంక్షలు

**అమరావతి,**

మైకా అక్రమ మైనింగ్ కేసులో మాజీ మంత్రి, వైసీపీ కీలక నేత కాకాణి గోవర్ధన్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ బెయిల్ మంజూరు చేసింది. కాకాణికి న్యాయస్థానం షరతులతో కూడిన బెయిల్ ఇచ్చింది. ప్రస్తుతం నెల్లూరు జైల్లో కాకాణి రిమాండ్‌లో ఉన్నారు. దర్యాప్తు అధికారి దగ్గర పాస్‌పోర్ట్ సరెండర్ చేయాలని కాకాణికి హైకోర్ట్ షరతు విధించింది. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలను దాటి వెళ్లడానికి వీల్లేదని కండీషన్ పెట్టింది. ఛార్జిషీట్ దాఖలు చేసే వరకు నెల్లూరు జిల్లాలో అడుగు పెట్టరాదని షరతు విధించింది. మరోవైపు.. క్వార్ట్జ్ అక్రమ రవాణా కేసులో ముద్దాయిగా రిమాండ్‌లో ఉన్నా వైసీపీ నేత బిరదవోలు శ్రీకాంత్ రెడ్డికి అస్వస్థతకు గురయ్యారు. గుండెనొప్పితో నెల్లూరు జీజీహెచ్‌లో చేరారు శ్రీకాంత్ రెడ్డి. రుస్తుం మైనింగ్ కేసులో ఏ-12గా రిమాండ్ ఖైదీగా ఉన్నారు శ్రీకాంత్ రెడ్డి. ఆయనకు గుండె నొప్పి రావటంతో జైలు అధికారులు, వైద్యుని ఆదేశాలతో నెల్లూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. జీజీహెచ్‌లోని కార్డియాలజీ విభాగంలో వైద్య పరీక్షలు చేసి ప్రిజనర్స్ వార్డులో ఉంచి వైద్యం అందిస్తున్నారు. స్పెషల్ రూం కావాలని శ్రీకాంత్ రెడ్డి కోరగా జైలు అధికారులు నిరాకరించారు.

# పులివెందులపై మార్ఫింగ్ వీడియోల పోస్ట్

## అంబటిపై ఎస్పీకి ఫిర్యాదు

**గుంటూరు**

మాజీ మంత్రి, వైసీపీ కీలక నేత అంబటి రాంబాబుపై గుంటూరు ఎస్పీకి గుంటూరు జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబు సోమవారం ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో హరిబాబు మాట్లాడారు. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలో ఓట్లు రిగ్గింగ్ చేశారంటూ అంబటి రాంబాబు తప్పుడు ప్రచారం చేశారని ఫిర్యాదు చేశారు. మార్ఫింగ్ వీడియోలను పోస్ట్ చేసిన అంబటిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు హరిబాబు. పశ్చిమ బెంగాల్‌లో 2023లో జరిగిన ఎన్నికల వీడియోను మార్ఫింగ్ చేసి ట్రోల్ చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల వీడియోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేసి ప్రజలను తప్పుదోవ పట్టించారని ఫైర్ అయ్యారు. 2024లో వైసీపీకి ప్రజలు బుద్ధి చెప్పినా జగన్ మోహన్ రెడ్డి అండ్ బ్యాచ్ మారకపోవడం దారుణమని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫేక్ వీడియోలు పెట్టి టీ-డీపీపై బురద జల్లారని మండిపడ్డారు. ఫేక్ వీడియోలు పెట్టి ప్రజలను తప్పుదోవ పట్టించడం వైసీపీకి పరిపాటిగా మారిపోయిందని ధ్వజమెత్తారు. తప్పుడు ప్రచారం చేస్తే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. అంబటి రాంబాబు జైలుకు వెళ్లడం ఖాయమని వడ్రాణం హరిబాబు వార్నింగ్ ఇచ్చారు.

# పాతకక్షలకు వ్యక్తి దారుణ హత్య

**నెల్లూరు,**

నగరంలో పాత కక్షలు ఓ నిండు ప్రాణాన్ని బలి తీసుకున్నాయి. నెల్లూరు అలంకార్ సెంటర్‌లో కొందరు వ్యక్తులు ఓ యువకుడిని దారుణంగా హత్య చేశారు. లైక్ అనే యువకుడిపై దుండగులు కత్తితో దాడి చేయడంతో అతను ప్రాణాలు కోల్పోయాడు. నూర్ అనే యువకుడికి లైక్‌కి పాత కక్షలు ఉన్నాయని.. ఈ నేపథ్యంలోనే హత్య జరిగిన ఉండొచ్చని పోలీసులు చెబుతున్నారు. ఒకప్పుడు వీరిద్దరు స్నేహితులుగా ఉన్నట్లు- తెలుస్తోంది. కానీ, కొద్ది రోజుల క్రితమే మనస్పర్ధలు వచ్చి విడిపోయారని సమాచారం. ఈ నేపథ్యంలో హత్య జరిగి ఉండొచ్చని అనుమానిస్తున్నారు. వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. లైక్ మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

# భారీ వర్షాలతో కలెక్టర్ అప్రమత్తం

## విజయవాడలో పలు ప్రాంతాల్లో పర్యటన

**విజయవాడ,**

:ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తుండటంతో పాటు- పై నుంచి కృష్ణానదికి భారీగా వరద నీరు చేరుతున్న నేపథ్యంలో బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, మున్సిపల్ కమిషనర్ హెచ్‌ఎం ధ్యానచంద్ర తో కలసి నగరంలో సుడిగాలి పర్యటన చేశారు. ఉదయం 6 గంటల నుండి పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్, నిర్మలా కాన్వెంట్ రోడ్, గుణదల సెయింట్ జోన్స్ స్కూల్ ఈఎస్ఐ రోడ్, దేవీనగర్, మధ్యకట్ట తదితర ప్రాంతాలలో పర్యటిస్తూ అధికారులకు సూచనలు ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా ఇరిగేషన్, రెవెన్యూ, పంచాయతీరాజ్, మునిసిపల్ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రానున్న రెండు మూడు రోజుల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్థాయని వాతావరణ శాఖ సూచించిన నేపథ్యంలో క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. పులిచింతల, మున్నేరు, క్యాచ్‌మెంట్ ప్రాంతాల ద్వారా కృష్ణాకు వరదనీరు పోటెత్తే అవకాశం ఉందని... రానున్న రోజుల్లో క్రమంగా 5 లక్షల క్యూసెక్కులకు పెరిగే అవకాశం ఉందన్నారు. గ్రామ, వార్డు సచివాలయం యూనిట్‌గా 24 గంటలు ప్రత్యేక వరద పర్యవేక్షణ బృందాల ఏర్పాటు- చేస్తున్నామన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో వరద హెచ్చరికల బోర్డులను తప్పనిసరిగా ఏర్పాటు- చేయాలన్నారు. వరద సంబంధించి ఎప్పటికప్పుడు పరిస్థితిని పరీవాహక గ్రామాల ప్రజలకు మైక్, టామ్ టామ్ ద్వారా తెలియజేయాలన్నారు. 91549 70454 నంబరుతో కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు- చేయడం జరిగిందని బుడమేరుకు వరదలంటూ వచ్చే వదంతులను నమ్మవద్దని ప్రచార మాధ్యమాల ద్వారా ప్రచారం చేయాలన్నారు. స్థానికంగా కురిసిన వర్షాల వల్ల అక్కడక్కడా నీళ్లు ఉన్నాయే తప్ప ప్రస్తుతం వరద ముప్పు లేదన్నారు బుడమేరు రెగ్యులేటర్ వద్ద నిరంతర పర్యవేక్షణకు బృందాల ఏర్పాటు- చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఇబ్రహీంపట్నం మండలం చినలంక, పెదలంక ప్రాంతాల్లోనూ అప్రమత్తంగా ఉండాలన్నారు మున్నేరుతో పాటు- పులివాగు వంటి వివిధ వాగుల్లో ప్రవాహాలపై అధికారులు నిరంతర పర్యవేక్షణతో పాటు- ముందు జాగ్రత్తగా లోతట్టు- ప్రాంతాలను పునరావాస శిబిరాలతో మ్యాపింగ్ చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. కొండ ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండేలా అప్రమత్తం చేయాలని కార్పొరేషన్ అధికారులకు కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. జిల్లా కలెక్టర్ పర్యటనలో నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ ఎం, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు, చీఫ్ సిటీ- ఎ÷-లానర్ కె.సంజయ్ రత్నకుమార్, జోనల్ కమిషనర్ కె.ప్రభుదాస్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బాబు శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని ప్రాజెక్టులకు జలకళ

## ప్రధాన జలాశయాల్లో గేట్లు ఎత్తివేత

## ప్రాజెక్టులడ సందర్శనకు పర్యాటకులు రాక

**హైదరాబాద్,**

తెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు నదులు, కాలువులు పొంగిపొర్లుతున్నాయి. దీంతో ప్రాజెక్టులకు వరద పోటెత్తింది. ఈ మేరకు పలు ప్రాజెక్టుల గేట్లు ఎత్తి దిగువ ప్రాంతాలకు నీటి విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయా ప్రాజెక్టుల వద్ద పర్యాటకుల సందడి నెలకొంది. ఆ దృశ్యాన్ని చూడటానికి పర్యాటకులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్తున్నారు. నాగార్జునసాగర్, శ్రీశైలం,జూరాల, తుంగభద్రసింగూరు వంటి ప్రాజెక్టులకు ప్రజలు తరలివస్తున్నారు. వివిధ ప్రాజెక్టులకు సంబంధించి నీటి విలువ వివరాలను తాజాగా అధికారులు వెల్లడించారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో 39 గేట్లు- ఎత్తివేసినట్లు- అధికారులు తెలిపారు. ప్రాజెక్టు నుంచి దిగవ భాగానికి 1.51లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు- పేర్కొన్నారు. శ్రీశైలానికి 3.29 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉందని.. చెప్పారు. ఈ మేరకు శ్రీశైలంలో 10, సాగర్‌లో 26 గేట్లు- ఎత్తినట్లు- అధికారులు ప్రకటించారు. మంచిర్యాల ఎల్లంపల్లి ప్రాజెక్టు 35 గేట్లు- ఎత్తి, లక్షా 83 వేల క్యూసెక్కుల నీరు విడుదల చేపినట్లు- పేర్కొన్నారు. అలాగే నిర్మల్, కడెం ప్రాజెక్టు 2 గేట్లు- ఎత్తి, 16 వేల క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. మహబూబ్ నగర్ పరిధిలోని జూరాల ప్రస్తుత నీటిమట్టం 317.370 మీటర్లకు చేరుకుందని చెప్పుకొచ్చారు. పూర్తిస్థాయి నీటిమట్టం 318.516 మీటర్లుగా ఉందని పేర్కొన్నారు. దేవరకద్ర మండలం కోయిల్ సాగర్ ప్రాజెక్టుకు వరద తగ్గినట్లు- తెలిపారు. ఒక గేట్ ఎత్తి 750 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు- వెల్లడించారు. నల్లగొండ జిల్లాలోని మూసీ ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతున్నట్లు- అధికారులు తెలిపారు. ఈ మేరకు 8 గేట్లు- ఎత్తి దిగువకు 10,279 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు- చెప్పుకొచ్చారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 642.79 అడుగులుగా ఉందని, ప్రస్తుతానికి 642.79 అడుగుల నీటిమట్టానికి చేరుకుందని చెప్పారు. అలాగే.. పులిచింతల ప్రాజెక్టుకు కూడా భారీగా వరద ప్రవాహం ఉందని పేర్కొన్నారు. 14 గేట్లు- ఎత్తి దిగువకు 4,18,092 క్యూసెక్కులు నీటిని విడుదల చేసినట్లు- వివరించారు. పూర్తిస్థాయి నీటి మట్టం 175 అడుగులు కాగా ప్రస్తుత నీటి మట్టం 167.485 అడుగులుగా ఉందని వెల్లడించారు. జిల్లాలోని మరో భారీ ప్రాజెక్టు అయిన నాగార్జున సాగర్‌కు భారీ వరద కొనసాగుతున్నట్లు- అధికారులు తెలుపుతున్నారు. ఈ నేపథ్యంలో 26 గేట్లు- ఎత్తి దిగువకు 3,98,660 క్యూసెక్కులు నీటిని విడుదల చేసినట్లు- వెల్లడించారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి నిల్వ సామార్థం 312.0450 టీ-ఎంసీలుగా ఉంటే..ప్రస్తుతం 298.12 టీ-ఎంసీలకు చేరుకుందని స్పష్టం చేశారు. సంగారెడ్డి సింగూరు ప్రాజెక్టులోకి కూడా వరద కొనసాగుతుంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థం 29.917 టీ-ఎంసీలుగా ఉంటే.. ప్రస్తుతం 19.534 టీ-ఎంసీలుగా నీటి నిల్వ ఉందని అధికారులు వెల్లడించారు. ఇకపోతే అధిక వర్షాల కారణంగా పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు భారీగా వరదనీరు వచ్చి చేరుతుంది. ఎస్.ఆర్.ఎస్.పి ప్రాజెక్టు నుండి అధికంగా వరద నీరు రావటంతో ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో పెరిగింది. ఎస్.ఆర్.ఎస్.పి ప్రాజెక్టు నుండి అధికంగా 1,73,578 క్యూసెక్కుల వరద నీరు ప్రాజెక్టుకు వచ్చిచేరుతుంది. కడెం ప్రాజెక్టు నుండి 11 వేల క్యూసెక్కుల వరద నీరు, వర్షం ద్వారా 71 వేల క్యూసెక్కుల నీరు ప్రాజెక్టుకు చేరుతుంది. ఎల్లంపల్లి ప్రాజెక్టు ఇన్ ఎ÷-లో 2,55,707 క్యూసెక్కులు కాగా అధికారులు 35 గేట్లు- తెరిచి 3,46,846 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టులో 16.7912 టీ-ఎంసీల నీరు నిల్వ ఉంది. గోదావరి పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# మంగపేటలో 18.6 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు

## పలుచోట్ల నీట మునిగిన పంట చేలు

## కల్వర్టులపై నుంచి పారుతున్న నీరు

హైదరాబాద్: రాష్ట్ర వ్యాప్తంగా వానలు దంచికొడుతున్నాయి. దీంతో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. పలుచోట్ల రోడ్లు, కల్వర్టులు తెగిపోవడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఇండ్లలోకి నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంట పొలాలు నీట మునగడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. రాష్ట్రంలో అత్యధికంగా ములుగు జిల్లా మంగపేటలో 18.6 సెంటీ-మీటర్ల వర్షపాతం నమోదయింది. ఏటూరునాగారం 16.1, వెంకటాపురం (ములుగు)లో 12.1 సెం.మీ., జైనథ్ (ఆదిలాబాద్)లో 11.6, మల్లూరు (ములుగు)లో 11.6 సెం.మీ., వాంకిడి (ఆసిఫాబాద్)లో 11.3, సాత్నాల (ఆదిలాబాద్)లో 11, ములుగు జిల్లా తాడ్వాయిలో 10.4, కన్నాయిగూడెంలో 10.2, ధర్మవరంలో 10.2, మేడారంలో 10.2, ఆదిలాబాద్ జిల్లా సిరికొండ 9.7, రాంనగర్ 8.9, గుడిహత్నూరులో 8.9, జంబుగ (ఆసిఫాబాద్)లో 8.6 సెం.మీ., సర్వాయిపేట (భూపాలపల్లి) 8, ధనోరా (ఆసిఫాబాద్) 7.5, ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెనలో 7.5, కెరమెరిలో 7.3, ఆదిలాబాద్ అర్బన్‌లో 7.1, బిక్నూర్ (కామారెడ్డి) 6.8, వాజేడు (ములుగు) 6.7, ఉట్నూరు (ఆదిలాబాద్) 6.5, సిర్పూర్ (టి) (ఆసిఫాబాద్) 6.4, ఇచ్చోడ 6.3, మెదక్ జిల్లా కాగజ్‌మద్దూరులో 6.2 సెంటీ-మీటర్ల చొప్పున వర్షపాతం నమోదయింది.

# ప్రకాశం బ్యారేజి వద్ద కృష్ణమ్మ పరుగులు

## పరివాహక ప్రాంత ప్రజలకు హెచ్చరిక జారీ

**విజయవాడ,**

ఎగువ నుంచి చేరుతోన్న వరద నీటి కారణంగా ప్రకాశం బ్యారేజ్ వద్ద కృష్ణమ్మ పరుగులు తీస్తోంది. ప్రస్తుత ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 3.25 లక్షల క్యూసెక్కులుగా ఉంది. ఇది 5 లక్షల క్యూసెక్కులు వరకు చేరవచ్చని అధికారులు భావిస్తున్నారు. మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం కనిపిస్తోంది. కృష్ణమ్మ ఉగ్రరూపం దాల్చే అవకాశం ఉండడంతో.. ప్రభావిత జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. కృష్ణానది పరీవాహక ప్రాంత ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. లంక గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. వాగులు.. కాలువలు దాటే ప్రయత్నం చేయవద్దని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ ఒక ప్రకటనలో ప్రజలను హెచ్చరించారు. వాయుగుండం ప్రభావంతో గడచిన 24 గంటల్లో.. పాడేరులో 16 సెంమీ వర్షపాతం నమోదైంది. రాష్ట్రమంతటా ఇవాళ తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు, అలాగే కోస్తా జిల్లాల్లో అక్కడక్కడ భారీ వానలు పడతాయని వాతావరణ శాఖ తెలిపింది. తీరం వెంబడి ఈదురు గాలులు కొనసాగుతాయని పేర్కొంది. వాయువ్య బంగాళాఖాతంలో వాయుగుండం మంగళవారం మధ్యాహ్నానికి దక్షిణ ఒడిశా వద్ద తీరం దాటనుంది. ఈ క్రమంలో.. గడిచిన 24 గంటల్లో ఎపిలో కుండపోత వానలు కురిశాయి. నిన్న రాత్రి నుంచి వానలు తగ్గుముఖం పట్టినప్పటికీ.. ఈరోజు అక్కడక్కడ భారీ వానలు కురుస్తాయని విశాఖ వాతావరణ కేంద్రం తెలిపింది.

# రాజమహేంద్రి వద్ద గోదావరి ఉరకలు

## పోటెత్తి ప్రవహిస్తున్న ఉపనదులు

**రాజమండ్రి,**

ఎగువ ప్రాంతాల్లో నుండి చేరుతోన్న వరదకు గోదావరి ఉప్పొంగుతోంది. రాజమహేంద్రవరం వద్ద నది ఉరకలేస్తుంది. ధవళేశ్వరం వద్ద 10.5 అడుగుల నీటి మట్టం నమోదైంది. దీంతో అధికారులు డెల్టా కాల్వలకు 2,100 క్యూసెక్కులు, సముద్రంలోకి 8.23 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. మరోవైపు ... భద్రాచలం వద్ద గోదావరి ఉధృతి పెరిగింది. అక్కడ నీటిమట్టం 37.3 అడుగులకు చేరింది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు వరద కొనసాగుతోంది. ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 1.45 లక్షల క్యూసెక్కులు కాగా.. ఔట్ ఫ్లో 2 లక్షల క్యూసెక్కులుగా ఉంది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 1091 అడుగులకు గానూ.. ప్రస్తుతం 1089 అడుగుల నీటిమట్టం ఉంది. పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థం 80.5 టీ-ఎంసీలకు గానూ.. ప్రస్తుతం 73.37 టీ-ఎంసీల నీరు ఉంది. ప్రధాన గేట్ల ద్వారా 1.73 లోల క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి విడుదల చేస్తున్నారు. కోనసీమలో వశిష్ఠ, వైనతేయ, గౌతమి, వృద్ధ గౌతమి నదీపాయలు పోటెత్తి ప్రవహిస్తున్నాయి. బూరుగులంక, అరిగెలవారిపేట, ఉడుముడిలంక, జి.పెదపూడిలంక, పెదమల్లంక, ఆనగారిలంక, అయోధ్యలంక, మగ్రిమూల ప్రజలు మర పడవల్లో రాకపోకలు సాగిస్తున్నారు. ఏలూరు జిల్లా పోలవరం ప్రాజెక్టు వద్ద గోదావరి భారీగా ప్రవహిస్తోంది. స్పిల్‌వే ఎగువన 31.68 మీటర్లు, దిగువన 23.07 మీటర్ల నీటిమట్టం ఉంది. 48 రేడియల్ గేట్ల ద్వారా 7,92,679 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

# సెప్టెంబర్ 24 నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు

తిరుమల, తిరుమలలో ఈ ఏడాది వార్షిక బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 2 వరకు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో టీటీడీ ఈవో జె. శ్యామలారావు బరహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్షించారు. వివిధ ఏర్పాట్లను సమీక్షించారు. సమీక్షలో అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్పీ హర్షవర్ధన్ రాజులతో పాటు టీటీడీ జేఈవో శ్రీ వీరబ్రహ్మం, సీవీఎస్వో శ్రీ మురళీకృష్ణలతో కలిసి సోమవారం సాయంత్రం అన్నమయ్య భవనంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సెప్టెంబర్ 24న బ్రహ్మోత్సవాల తొలిరోజు పట్టు వస్త్రాలను సమర్పిస్తారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక


# స్పోర్ట్స్



## ప్రసిధ్ కృష్ణ విషయంలో నిర్ణయాలు కరెక్ట్ కాదు

### గంభీర్, మోర్కెల్ పై భరత్ అరుణ్ సీరియస్

టీమ్ హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ , బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ పై టీమిండియా మాజీ బౌలింగ్ కోచ్ భరత్ అరుణ్ సీరియస్ అయ్యాడు. ఇంగ్లాండ్ సిరీస్‌లో పేసర్ ప్రసిధ్ కృష్ణ విషయంలో టీమ్ మేనేజ్‌మెంట్ తీసుకున్న నిర్ణయాలు కరెక్ట్ కాదని విమర్శించాడు. ప్రసిధ్ కృష్ణ తన బౌలింగ్ లెంగ్త్‌ను మార్చుకుని, బాగా బౌలింగ్ చేస్తున్న టైమ్‌లోనే అతన్ని పక్కనపెట్టేశారని అభిప్రాయపడ్డాడు. ఈ నిర్ణయంతో అతని రిథమ్ పోయిందని, గ్రోత్ ఆగిపోయిందని భరత్ అరుణ్ అసహనం వ్యక్తం చేశాడు. ఇంగ్లాండ్‌తో ఆడిన అండర్సన్–టెండూల్కర్ సిరీస్‌లో ప్రసిధ్ ఐదు టెస్టుల్లో మూడింటిలో ఆడి 14 వికెట్లు తీశాడు. కానీ, స్టార్టింగ్ మాత్రం చాలా టఫ్‌గా సాగింది. హెడింగ్లీలో జరిగిన ఫస్ట్ టెస్టులో, ప్రసిధ్ ఎక్కువగా షార్ట్ బాల్స్ వేసి, ఓవర్‌కు ఐదుకు పైగా రన్స్ ఇచ్చేశాడు. ఆ మ్యాచ్ ఇండియా




ఓడిపోయింది. ఆ మ్యాచ్ తర్వాత, ఇంగ్లాండ్ కండిషన్స్‌లో గుడ్–లెంగ్త్ బాల్స్ వేయాలని అతనికి క్లియర్‌గా చెప్పినట్టు అరుణ్ గుర్తుచేశాడు. షాకింగ్ విషయం ఏంటంటే, నెక్స్ట్ మ్యాచ్‌లోనే ప్రసిధ్ తన లెంగ్త్‌ను మార్చుకుని, కంట్రోల్‌తో బౌలింగ్ చేయడం స్టార్ట్ చేశాడు. సరిగ్గా అదే టైమ్‌లో అతన్ని డ్రాప్ చేశారు.బుమ్రా టీమ్‌లోకి రీ–ఎంట్రీ ఇచ్చినప్పుడు, ఎవరో ఒకరు తప్పుకోవాల్సిందేనని అరుణ్ ఒప్పుకున్నాడు. కానీ, లార్డ్స్‌లో తీసుకున్న నిర్ణయమే అతనికి నచ్చలేదు. అప్పుడప్పుడే ఫామ్ అందుకుంటున్న ప్రసిధ్ కృష్ణను పక్కనపెట్టి, డెబ్యూ ప్లేయర్ అన్షుల్ కంబోజ్‌ను టీమ్‌లోకి తీసుకున్నారు. ఆ టెస్టులో ఇండియా 22 రన్స్‌తో ఓడిపోయింది. గంటకు 140 కి.మీ స్పీడ్‌తో బౌలింగ్ చేసే ఒక బౌలర్, కరెక్ట్ లెంగ్త్ అందుకున్నప్పుడు, అతన్ని ఎంకరేజ్ చేయాలి గానీ, బెంచ్‌కి పరిమితం చేయడం ఏంటని అరుణ్ క్వశ్చన్ చేశాడు.”మీరు గేమ్‌కు కాదు, ప్లేయర్‌కు, అతని మైండ్‌సెట్‌కు కోచింగ్ ఇవ్వాలి” అని అరుణ్ స్ట్రాంగ్‌గా చెప్పాడు. ఒక ఫాస్ట్ బౌలర్‌కు పిచ్, కండిషన్స్ ఎలా ఉన్నాయో అర్థమయ్యాక, అతనికి బ్యాకప్‌గా ఉండాలి. ముఖ్యంగా, ఒక మిస్టేక్‌ను సరిదిద్దుకున్నాక అతన్ని టీమ్ నుంచి తీసేస్తే, అది అతని కాన్ఫిడెన్స్‌ను దెబ్బతీయడమే కాకుండా, లెర్నింగ్ కర్వ్‌ను కూడా పాడు చేస్తుందని అరుణ్ చెప్పుకొచ్చాడు.సిరీస్ డిసైడ్ చేసే ఓవల్ టెస్టులో ప్రసిధ్‌ను మళ్లీ టీమ్‌లోకి తీసుకోగా, ఆ మ్యాచ్‌లో అతను చెలరేగిపోయాడు. మ్యాచ్ మొత్తంలో 8 వికెట్లు పడగొట్టి, సిరాజ్‌తో కలిసి ఇంగ్లాండ్ బ్యాటింగ్‌ను కుప్ప కూల్చేశాడు. ఈ పెర్ఫార్మెన్స్‌తో ఇండియా సెన్సేషనల్ విక్టరీ కొట్టి సిరీస్‌ను లెవెల్ చేసింది. దీంతో, అరుణ్ చెప్పిన మాటలు 100% కరెక్ట్ అయ్యాయి. సరైన టైమ్‌లో నమ్మకం పెట్టి ఉంటే, ప్రసిధ్ ఈ ఫామ్‌ను ఎప్పుడో అందుకునేవాడు.అయితే, అరుణ్ కామెంట్స్ ప్రసిధ్ టాలెంట్‌ను క్వశ్చన్ చేసేవి కాదు. “గంటకు 140 కి.మీ స్పీడ్‌తో కన్సిస్టెంట్‌గా బౌలింగ్ చేసే ఏ బౌలర్‌కైనా టాలెంట్ ఉంటుంది” అని క్లారిటీ ఇచ్చాడు. ప్రాబ్లమ్ అతని ఎబిలిటీతో కాదు, ఇంగ్లాండ్ కండిషన్స్‌లో సరైన లెంగ్త్ ఎంచుకోవడంలోనే వచ్చింది. అది కోచింగ్ ద్వారా ఈజీగా సెట్ చేయొచ్చని, దానికోసం అతన్ని డ్రాప్ చేయాల్సిన అవసరం లేదని అరుణ్ స్పష్టం చేశాడు.



## షఫాలీ వర్మకు దక్కని అవకాశం

### వరల్డ్ కప్ జట్టు ప్రకటించిన బీసీసీఐ

ఈ ఏడాది జరగనున్న మహిళల ప్రపంచకప్ కోసం టీమ్ఇండియా సభ్యుల పేర్లను ప్రకటించింది భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ). స్వదేశంలో జరగనున్న ఈ టోర్నీకి 15 మంది సభ్యులతో కూడిన జట్టును కూర్పు చేసింది. ఈ జట్టుకు హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్ కాగా.. స్మృతి మంధాన వైస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తారు. అయితే ఈ టీమ్‌లో స్టార్ బ్యాటర్ షఫాలీ వర్మకు అవకాశం దక్కకపోవడం గమనార్హం. ఇటీవల ముగిసిన ఆస్ట్రేలియా పర్యటనలో షఫాలీ




ఇండియా %ూ% జట్టులో భాగమైంది. కానీ ఆమె ఆడిన గత మూడు వన్డే మ్యాచ్‌లతో సహా ఆరు వైట్–బాల్ మ్యాచ్‌లలో పెద్దగా ఆకట్టుకోలేకపోయింది. దీంతో షఫాలీ వర్మను పక్కన పెట్టనట్లు తెలుస్తోంది. అయితే టీమ్ విషయానికొస్తే.. అంచనాలకు తగ్గట్టుగానే జట్టు కూర్పు




జరిగినట్లు తెలుస్తోంది. అందరూ ఆశ్చర్యకరంగా భావించే పెద్దపెద్ద మార్పులేవి జరగలేదు. ఆల్ రౌండర్ అమన్‌జోత్ కౌర్ ప్రస్తుతం గాయపడి బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (%జశీజు%)లో కోలుకుంటోంది. ఆస్ట్రేలియాతో జరిగే వన్డే సిరీస్‌కు ఆమెను ఎంపిక చేయలేదు. వరల్డ్ కప్ కోసం ఆమె ఫిట్ గా అవుతుందని భావిస్తున్నట్లు కెప్టెన్ హర్మన్ ప్రీత్ సింగ్ చెబుతోంది. మహిళల ప్రపంచకప్ కోసం ఎంపిక చేసిన టీమ్ఇండియా జట్టు ఇదే. హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), ప్రతికా రావల్, హర్లీన్ డియోల్, దీప్తి శర్మ, జెమిమా రోడ్రిగ్స్, రేణుకా సింగ్ ఠాకూర్, అరుంధతి రెడ్డి, రిచా ఘోష్ (వికెట్ కీపర్), క్రాంతి గౌడ్, అమంజోత్ కౌర్, రాధా యాదవ్, శ్రీ చరణి, యాస్తిక భాటియా (వికెట్ కీపర్), స్నేహ్ రాణా.
రిజర్వ్ ప్లేయర్స్: తేజల్ హసబ్నిస్, ప్రేమా రావల్, ప్రియా మిశ్రా, ఉమా చెత్రీ, మిన్ను మణి, సయాలి సత్ఘారే.
ప్రపంచ కప్‌తో పాటు ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్ కోసం భారత మహిళా జట్టును కూడా ప్రకటించింది బీసీసీఐ. అయితే ప్రపంచకప్ జట్టుతో పోలిస్తే ఆస్ట్రేలియా సిరీస్‌లో జట్టులో ఒకేఒక్క మార్పు జరిగింది. సయాలి సత్ఘారే ఈ సిరీస్ కోసం జట్టులో చేర్చారు.
ఆస్ట్రేలియా సిరీస్ కోసం ఎంపిక చేసిన భారత జట్టు: హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), ప్రతీకా రావల్, హర్లీన్ డియోల్, దీప్తి శర్మ, జెమీమా రోడ్రిగ్స్, రేణుకా సింగ్ ఠాకూర్, అరుంధతీ రెడ్డి, రిచా ఘోష్ (వికెట్ కీపర్), క్రాంతి గౌడ్, సయాలీ చారియా సతారే (వికెట్ కీపర్), స్నేహ రానా.


## తిరిగి జట్టులోకి వచ్చిన జస్ప్రీత్ బుమ్రా

### శ్రేయాస్ అయ్యర్‌కు సెలక్టర్లు మొండిచేయి


### వైస్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ ఎంపిక

### ఆసియా కప్‌కు భారత జట్టు ప్రకటన

ఆసియా కప్ 2025 టోర్నీకి బీసీసీఐ సెలక్షన్ కమిటీ టీమ్‌ను ప్రకటించింది. యూఏఈ వేదికగా సెప్టెంబర్ 9వ తేదీ నుంచి ఆసియా కప్ ప్రారంభంకానుంది. టీ20 ఫార్మాట్‌లో జరుగుతున్న ఈ టోర్నీకి ఎంతో ఉత్కంఠ తరువాత టీమ్‌ను ఎంపిక చేశారు. ముంబైలో వాతావరణం సరిగా




లేకపోవడంతో టీమ్ ఎంపిక ఆలస్యమైంది. టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు జట్టులో చోటు కల్పిస్తూ.. వైస్ కెప్టెన్‌గా ఎంపిక చేశారు. ఐపీఎల్‌లో అదరగొట్టిన శ్రేయాస్ అయ్యర్‌కు సెలక్టర్లు షాకిచ్చారు. కచ్చితంగా టీమ్‌లో ఉంటాడని భావించిన యశస్వి జైస్వాల్‌ను కూడా పక్కనపెట్టారు. జైస్వాల్‌ను స్టాండ్ బై ప్లేయరగా ఎంపిక చేశారు. జితేష్ శర్మ రెండో వికెట్ కీపర్‌గా




ఎంపికయ్యాడు. జస్ప్రీత్ బుమ్రా తిరిగి జట్టులోకి వచ్చాడు. ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్‌లో అదరగొట్టిన సిరాజ్ పేరును కూడా పరిగణలోకి తీసుకోలేదు. జైస్వాల్‌తోపాటు ప్రసిద్ధ్ కృష్ణ, ధ్రువ్ జురెల్, రియాన్ పరాగ్, వాషింగ్టన్ సుందర్‌ను ఎంపిక చేశారు.ఈ టోర్నీ మొదట భారత్ వేదికగా జరగాల్సి ఉంది. అయితే భారత్–పాకిస్థాన్ దేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతల కారణంగా యుఎఈకి మార్చారు. డిఫెండింగ్ ఛాంపియన్స్ భారత్ సెప్టెంబర్ 10న దుబాయ్‌లో యూఏఈతో పోరుతో ఆసియా కప్ వేట ప్రారంభిస్తుంది. మూడు రోజుల తర్వాత అదే వేదికపై పాకిస్థాన్‌తో తలపడుతుంది.
ఆసియా కప్‌కు టీమిండియా జట్టు: సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జితేష్ శర్మ, జస్ప్రీత్ బుమ్రా, వరుణ్ చకరవర్తి. అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, సంజూ శాంసన్, హర్షిత్ రాణా, రింకూ సింగ్.

# నిధుల్లేక నీరసం

## ముందుకు సాగని సాగునీటి ప్రాజెక్టుల పనులు ఐదేళ్లలో కేటాయింపులు ఘనం..ఖర్చు స్వల్పమే

: రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం కోసం నిర్దేశించుకున్న లక్ష్యాన్ని ప్రభుత్వం విస్మరించింది. తమ పార్టీ అధికారంలోకి రాగానే ప్రాధాన్యతా క్రమంలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని చెప్పిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. వైసిపి ప్రభుత్వం ఏర్పడ్డాక సాగునీటి ప్రాజెక్టులన్నిటినీ అటకెక్కించారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం నుండి కరువు ప్రాంతాలకు జలకళను పంచే హంద్రీనీవా సుజల స్రవంతి, గాలేరు నగరి స్రవంతి, రాయలసీమ ఎత్తిపోతల పథకం, వెలిగొండ ప్రాజెక్టు, పల్నాడు కరువు నివారణ ప్రాజెక్టు, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ఇలా ప్రతి ప్రాజెక్టు నిర్మాణం ఈ ఐదేళ్లకాలంలో నిధుల్లేక నీరసించిపోయాయి. బడ్జెట్ కేటాయింపుల్లో రూ.61,573 కోట్లు చూపినా.. రూ.33 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు లెక్కలు తెలుపుతున్నాయి. తాము అధికారంలోకి రాగానే పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీ ఇచ్చి ప్రాజెక్టును సత్వరం పూర్తి చేస్తామని చెప్పినప్పటికీ చేసింది లేదు. పునరావాసానికి నిధులివ్వని కేంద్రాన్ని నిలదీసిందీ లేదు. రెండు దశలుగా నిర్మాణాన్ని పూర్తి చేస్తామని చెప్పిన ప్రభుత్వం మొదటి దశకు సంబంధించి 41.15 మీటర్లు వరకూ వుండే పునరావాసానికి కూడా నిధులివ్వలేదు. 2019 నాటికి పూర్తి చేస్తామని టిడిపి ప్రభుత్వం చెబితే, 2021 నాటికి పూర్తి చేస్తామని వైసిపి ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటనలు చేసినా.. 2026 నాటికి గానీ మొదటి దశ పనులు పూర్తికావని కేంద్ర ప్రభుత్వం ఏకంగా పార్లమెంటులో ప్రకటన చేసింది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పోలవరం ప్రాజెక్టును అటకెక్కించి నట్లే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాల్సిన ప్రాజెక్టులన్నింటినీ నిలిపేసింది. అలాగే వెలిగొండ ప్రాజెక్టుకు సంబంధించి రెండు టన్నెల్ నిర్మాణాలు పూర్తయినా పునరావాసానికి సంబంధించి భూసేకరణ కోసం రూ.1,100 కోట్లు చెల్లించక పోవడంతో నీరు ఎప్పుడు వస్తుందనేది ప్రశ్నార్థకంగా మారింది. ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన ప్రాజెక్టు పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజె క్టును అటకెక్కించేశారు. హంద్రీనీవా ప్రాజెక్టుకు సంబంధించి రెండో దశ విస్తరణ పనులను ప్రారంభించ కుండా కాంట్రాక్టరు మొండికేశారు. పనులు చేస్తే బిల్లులు రావనే కారణంతో చాలా పనులకు టెండర్లు పిలిచినా కాంట్రాక్టర్లు పనులు చేయని



పరిస్థితి వుంది. కొత్త ప్రాజెక్టులను అటకెక్కిం చడమే కాదు.. వున్న ప్రాజెక్టుల నిర్వహణకు నిధులివ్వలేదు. అలాగే పులిచింతల ప్రాజెక్టు, పించా డ్యామ్, అన్నమయ్య, గుండ్లకమ్మ తదితర ప్రాజెక్టులు ధ్వంసమయ్యాయి. సాగునీటి ప్రాజెక్టులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరించాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# 'కొల్లేరు'పై కల్లబొల్లి మాటలు !

## ప్రజలను మోసగిస్తున్న అధికార, ప్రతిపక్ష పార్టీలు

: కొల్లేరు ప్రజలను మరోసారి మోసగించేందుకు అధికార, ప్రతిపక్ష పార్టీలు సిద్ధమయ్యాయి. ఓట్ల కోసం నిస్సిగ్గుగా మాయమాటలు చెబుతున్నాయి. కొల్లేరును మూడో కాంటూరుకు కుదిస్తామని, అక్కడి ప్రజలను ఆదుకుంటామని చెప్పి మళ్లీ హామీలు గుప్పిస్తున్నాయి. కొల్లేరు ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపకుండా వంచించడంలో ప్రధాన ముద్దాయి బిజెపినే. పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న ఆ పార్టీకి కాంటూరు కుదింపు ఏమంత కష్టం కాదు. మాతోనే కొల్లేరు సమస్య పరిష్కారమంటూ కైకలూరు బిజెపి అభ్యర్థి మళ్లీ చెప్తుండడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొల్లేరు ప్రాంతం 77 వేల ఎకరాల్లో విస్తరించి ఉంది. కొల్లేరులో బెడ్, బెల్ట్ గ్రామాలు 120కుపైగా ఉన్నాయి. ఈ గ్రామాల్లోని లక్షలాది మంది ప్రజలు కొల్లేరుపై ఆధారపడి జీవిస్తున్నారు. కొల్లేరులో సంప్రదాయ పద్ధతిలో రైతులు వరి సాగు చేసేవారు. జలగం వెంగళరావు ప్రభుత్వ హయాంలో కొల్లేరు గ్రామాల్లో సొసైటీలు ఏర్పాటు చేసి భూములను పంపిణీ చేశారు. భూములు చేపల చెరువులకు అనుకూలంగా ఉంటాయంటూ ప్రభుత్వమే బలవంతంగా చేపల చెరువులు తవ్వించింది. అయితే, 2005లో ఆపరేషన్ కొల్లేరు పేరుతో వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో కొల్లేరులోని చేపల చెరువులన్నింటినీ బాంబులు పెట్టి ధ్వంసం చేశారు. కొల్లేరు భూములనే కాకుండా దాదాపు పది వేల ఎకరాల్లోని పట్టా భూముల్లోని చెరువులను ధ్వంసం చేయడంతో అప్పటి నుంచి కొల్లేరు ప్రజల బతుకులు దుర్భరంగా మారాయి. ఉపాధి లేక కర్ణాటక, కేరళ, తమిళనాడు వంటి రాష్ట్రాలకు వలస వెళ్లి బతుకులు నెట్టుకొస్తున్నారు. రాష్ట్ర విభజన తర్వాత 2014లో టిడిపి, బిజెపి కలిసి ఎన్నికల్లో పోటీ చేశాయి. భీమవరంలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని అభ్యర్థిగా ఉన్న మోడీ మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే కొల్లేరును మూడో కాంటూరుకు కుదిస్తామని హామీ ఇచ్చారు. దీంతో, కైకలూరు ఎమ్మెల్యేగా బిజెపి అభ్యర్థి కామినేని శ్రీనివాస్‌ను ప్రజలు గెలిపించారు. సర్వేల పేరుతో హడావుడి చేయడం తప్ప, కొల్లేరు ప్రజలకిచ్చిన మాటను నిలుపుకోలేదు. కొల్లేరును మూడో కాంటూరుకు కుదించాలంటూ అసెంబ్లీలో తీర్మానం చేసి రాష్ట్రంలోని టిడిపి, బిజెపి ప్రభుత్వం అప్పట్లో చేతులు దులుపుకుంది. ధ్వంసం చేసిన పట్టా భూములను రైతులకు అప్పగించలేదు. అధికారులు, రాజకీయ నాయకుల చుట్టూ తిరుగుతున్నా బాధిత ప్రజలకు నేటికీ న్యాయం జరగలేదు.

### ఎకో సెన్సిటివ్ జోన్ పేరుతో వైసిపి వెన్నుపోటు !

2019 ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తే కొల్లేరు ప్రజలకు న్యాయం చేస్తామంటూ వైసిపి హామీ ఇచ్చింది. అయితే, అధికారంలోకి వచ్చాక మూడో కాంటూరు కుదింపుపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేలేకపోయింది. కొల్లేరును పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని ఇచ్చిన హామీనీ గాలికొదిలేసింది. మూడో కాంటూరుకు కుదింపును పక్కనపెట్టి ఎకో సెన్సిటివ్ జోన్ పేరుతో కొల్లేరు ప్రజలకు వెన్నుపోటు పొడించేందుకు సిద్ధమైంది. కొల్లేరును పదో కాంటూరు వరకూ విస్తరించేందుకు ఏరియల్ సర్వే నిర్వహించడంతోపాటు మండల కేంద్రాల్లో ప్రజలతో సమావేశాలు ఏర్పాటు చేసింది. దాదాపు మరో 80కుపైగా గ్రామాలను ఎకోసెన్సిటివ్ జోన్‌లోకి చేర్చేందుకు ప్రణాళికలు రూపొందించింది. ప్రజలు వ్యతిరేకిస్తున్నా పట్టించుకోలేదు.

### మళ్లీ ఓట్ల కోసం మోసపూరిత మాటలు

ప్రస్తుత ఎన్నికల్లో టిడిపి, బిజెపి, జనసేన కూటమిగా ఏర్పడి పోటీ చేస్తున్నాయి. పొత్తులో భాగంగా కైకలూరులో బిజెపి పోటీ చేస్తోంది. 2014లో గెలుపొందిన కామినేని శ్రీనివాస్‌కే మరోసారి టికెట్ దక్కింది. అప్పుడు ఐదేళ్లపాటు కొల్లేరు ప్రజలను మోసగించిన బిజెపి అభ్యర్థి%ోా% కొల్లేరు సమస్య మాతోనే పరిష్కారమంటూ ఇప్పుడు మళ్లీ కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారు. వైసిపి, టిడిపి కూడా కొల్లేరు ప్రజలను మరోసారి మాటమాటలతో మభ్యపెట్టాలని చూస్తున్నాయి. ఈ పార్టీల తీరును నిశితంగా గమనిస్తున్న కొల్లేరు ప్రజలు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తామని అంటున్నారు.



# చంద్రబాబు కోరుకునే రాష్ట్ర ప్రయోజనాల్లో స్టీల్‌ప్లాంట్ స్థానం ఎక్కడ ?

### ఉక్కు ఫ్యాక్టరీ వైపు కన్నెత్తి చూడలేదెందుకు !

### నామమాత్రంగానే రాష్ట్ర ప్రభుత్వ స్పందన

### విశాఖ కార్మికులు, ప్రజల్లో నడుస్తోన్న చర్చ

రాష్ట్ర విస్తృత ప్రయోజనాలు, ప్రజల భవిష్యత్తు కోసమే బిజెపితో తెలుగుదేశం పార్టీ పొత్తు పెట్టుకుందని ప్రకటించిన చంద్రబాబుకు మూడేళ్లుగా స్టీల్‌ప్లాంట్ గుర్తుకు రాకపోవడం చర్చనీయాంశంగా మారింది. రాష్ట్ర విభజన తర్వాత రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, పోలవరం ప్రాజెక్టు తర్వాత వెంటనే వినపడేది వైజాగ్ స్టీల్‌ప్లాంట్ రక్షణ అన్నది ఆ పార్టీ నాయకులు సైతం చటుక్కున చెబుతారు. కేంద్రంలోని మోడీ సర్కారు మూడేళ్ల క్రితం విశాఖ స్టీల్‌ప్లాంట్ వంద శాతం వ్యూహాత్మక అమ్మకం చేస్తున్నట్లు తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్రంలోని ప్రధాన ప్రతిపక్ష అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యతిరేకించలేదు. ఇటీవల కేంద్రంలోని బిజెపితో పొత్తు పెట్టుకున్నప్పుడు సైతం టిడిపి, జనసేన అధినేతలు స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను ఆపుతామని చెప్పకపోవడం ఏ ప్రయోజనాల కోసం వీరు బిజెపితో కలిశారు? అన్న ప్రశ్న రాష్ట్రంలోని కార్మికులే కాదు అన్ని తరగతుల నుంచీ వినిపిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం, అధికార వైసిపి నామ్‌కేవాస్తేగా ఒక తీర్మానం చేసిందే తప్ప, ప్రయివే టీకరణకు వ్యతిరేకంగా కేంద్రాన్ని నిలేసింది లేదు. వారి తీరు అలా ఉంటే, వీరి తీరు ఇలా ఉంది.

### కనీసం ఆ సభలోనైనా ప్రకటన వస్తుందని

చిలకలూరిపేటలో ఇటీవల జరిగిన బిజెపి, టిడిపి, జనసేన (కూటమి) సభకు దేశ ప్రధానమంత్రి మోడీ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయన ద్వారా చంద్రబాబు, పవన్ కల్యాణ్ 'స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ జరగదు' అన్న ప్రకటన చేయిస్తారన్న ఆశతో కార్మికులు చూశారు. కానీ, సభ అంతా పూర్తయినా స్టీల్‌ప్లాంట్ ఊసే లేకపోవడం ప్రజలను తీవ్ర మనస్తాపానికి గురిచేసింది. మోడీ ప్రభుత్వం విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు కుట్రలు కొనసాగిస్తుండడంతో పాటు సొంత గనులు ఇవ్వకుండా ప్లాంట్‌ను ఎండగట్టేసింది. బ్లాస్ట్ ఫర్నేస్-3లోకి జిందాల్‌ను




తీసుకొచ్చేసింది. పలు విభాగాలను ముక్కలు ముక్కలు చేసి ప్రయివేట్ వారికి ఇచ్చేయాలన్న కుట్రలు బిజెపి చేస్తూనే ఉంది.

### ఎందుకు పర్యటించడం లేదు ?

వైజాగ్ స్టీల్‌ను రక్షించుకోవడానికి 1144 రోజులు పోరాటం కొనసాగుతున్నా ఏనాడూ ప్లాంట్ పర్యటనకు చంద్రబాబు రాలేదు. కార్మికులను కలవడంగానీ, వారి పోరాటానికి మద్దతు ప్రకటించడంగానీ చేయలేదు. ఇది స్టీల్‌ప్లాంట్ కార్మికుల్లో తీవ్ర అసంతృప్తిని కలిగించింది. కేంద్రం స్టీల్ ప్లాంట్‌ను ప్రయివేటీకరించాలని నిర్ణయిస్తే ఆ పార్టీతో మీరెలా పొత్తుపెట్టుకున్నారంటూ ఉక్కులో టిఎన్‌టియుసి నేతలను మిగతా కార్మికులు ప్రశ్నిస్తుండడంతో వారి నోట సమాధానం రావడం లేదు. విశాఖ స్టీల్‌ప్లాంట్ వద్ద లేదా రాష్ట్రంలో ఎక్కడ సభ నిర్వహించినా వైసిపి కబంధ హస్తాల్లో రాష్ట్రం చిక్కుకుందంటూ చంద్రబాబు, పవన్ కల్యాణ్ అన్నారే తప్ప, స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ సరైంది కాదని ప్రకటించలేదు. టిడిపి నాయకుడు పల్లా శ్రీనివాసరావు (గాజువాక టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి) దీక్ష చేసినప్పుడు సైతం ఆయనను పరామర్శించడానికి రాలేదంటే బిజెపి నిర్ణయాన్ని వ్యతిరేకించే ఉద్దేశం చంద్రబాబుకు లేదని స్పష్టమవుతోంది.

### నాగర్‌నార్ ఉక్కు ఫ్యాక్టరీ ప్రతిపక్షాల ఆందోళనతో నిలవలేదా ?

కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలపై ప్రజలు, కార్మికులు చేస్తోన్న పోరాటాలు ఆయా రాష్ట్రాల్లోని అధికార పక్షం లేదా ప్రతిపక్షం కలిసి వస్తే విజయం అవుతాయి. దీనికి ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని నాగర్‌నార్ ఉక్కు ఫ్యాక్టరీ పరిరక్షణ పోరాటం తాజా ఉదాహరణ. ఈ ఫ్యాక్టరీని బిజెపి ప్రయివేటీకరణకు పెట్టిన సందర్భంగా అక్కడి ప్రతిపక్షాలు పోరాడి నిలుపుదల చేశాయి. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ విషయంలో మన రాష్ట్రంలో అధికార, ప్రతిపక్షాలు రెండూ బిజెపి నిర్ణయాన్ని గట్టిగా వ్యతిరేకించడం లేదు. 2024 ఎన్నికల్లో అధికారం కోసం ఆశిస్తోన్న టిడిపి, ఈ రాష్ట్ర జనహితం, భవిష్యత్తు కోసం దేనికైనా సిద్ధం అని చెప్పుకుంటున్న జనసేన కూడా బిజెపికి వంతపాడుతూ వస్తున్నాయి. బిజెపితో పొత్తు జనహితమేనని జనసేన అధినేత పవన్ కల్యాణ్ చెబుతున్నప్పుడు వైజాగ్ స్టీల్‌ప్లాంట్ జనహితం కాదా? అనేది చెప్పాలి.

అక్షరకలం
తెలుగు దినపత్రిక







# దృశ్య కావ్యంగా శశివదనే

రక్షిత్ అట్లూరి, కోమలి ప్రసాద్ జంటగా రూపొందుతున్న ఫీల్‌గుడ్ వింటేజ్ విలేజ్ లవ్‌స్టోరీ 'శశివదనే'. సాయిమోహన్ ఉబ్బన దర్శకుడు. అహితేజ బెల్లంకొండ, అభిలాష్‌రెడ్డి గోదాల నిర్మాతలు. ఈ సినిమా నిర్మాణం తుదిదశకు చేరుకున్నది. ఈ సందర్భంగా సోమవారం ఈ సినిమా రిలీజ్ డేట్‌ను మేకర్స్ ప్రకటించారు. అక్టోబర్ 10న సినిమా విడుదల కానుంది. ఓ దృశ్యకావ్యంగా ఈ సినిమాను రూపొందించామని, అనుదీప్‌దేవ్ అందించిన నేపథ్య సంగీతం ఈ సినిమాకు ప్రధాన బలమని, విజువల్‌గా కూడా సినిమా అద్భుతంగా ఉంటుందని మేకర్స్ తెలిపారు. శ్రీమాన్, దీపక్ ప్రిన్స్, జబర్దస్త్ బాబీ తదితరులు ఇతర పాత్రలు పోషించిన ఈ చిత్రానికి కెమెరా: శ్రీసాయికుమార్ దారా, సమర్పణ: గౌరీనాయుడు, నిర్మాణం: ఏజీ ఫిల్మ్ కంపెనీ.

# ఏదోటి చేయ్ గుర్రం పాపిరెడ్డి

నరేష్ అగస్త్య, ఫరియా అబ్దుల్లా జంటగా రూపొందుతున్న చిత్రం 'గుర్రం పాపిరెడ్డి'. డార్క్ కామెడీ కథాంశంతో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి మురళీమనోహర్ దర్శకుడు. వేణు సద్ది, అమర్ బురా, జయకాంత్(బాబీ) నిర్మాతలు. నిర్మాణం తుదిదశకు చేరుకున్న ఈ చిత్రం త్వరలో విడుదల కానుంది. ప్రమోషన్స్‌లో భాగంగా ఈ సినిమా నుంచి ఓ లిరికల్ సాంగ్‌ని మేకర్స్ విడుదల చేశారు. 'ఏదోటి చేయ్ గుర్రం పాపిరెడ్డి..' అంటూ సాగే ఈ పాటను సురేష్ గంగుల రాయగా, కృష్ణ సౌరభ్ స్వరపరిచారు.



# నా కల నిజమైంది

కన్నడ సొగసరి రుక్మిణి వసంత్‌కు కెరీర్‌లో బ్రేక్ రావడానికి కాస్త సమయం పట్టింది. అయితే రెండేళ్ల క్రితం వచ్చిన కన్నడ చిత్రం 'సప్తసాగరాలు దాటి' ఆమె సినీ ప్రయాణాన్ని పూర్తిగా మలుపు తిప్పింది. ఈ చిత్రంలో ఆమె అభినయానికి మంచి ప్రశంసలు దక్కాయి. దాంతో వరుస అవకాశాలు వెల్లువెత్తాయి. ఇప్పుడీ భామ చేతిలో ఉన్నవన్నీ భారీ చిత్రాలే. 'కాంతార చాప్టర్-1'లో ఈ భామ కనకావతి అనే పాత్రను పోషిస్తున్నది. ఇటీవలే ఆమె ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. తాజా ఇంటర్వ్యూలో 'కాంతార చాప్టర్-1' సినిమా గురించి ఆసక్తికరమైన విషయాలను పంచుకుంది రుక్మిణి వసంత్.చిత్ర హీరో, దర్శకుడు రిషబ్‌శెట్టి సినిమా కోసం తనను సంప్రదించినప్పుడు ఆనందానికి అవధులు లేకుండా పోయానని, తన కల నిజమైందనే భావన కలిగిందని రుక్మిణి వసంత్ పేర్కొంది. "కాంతార చాప్టర్-1' నా కెరీర్‌లో చాలా ప్రత్యేకం. చిత్రబృందం కోరిక మేరకు సినిమాలో నేను నటిస్తున్న విషయం కానీ, నా పాత్ర గురించి కానీ ఎక్కడా మాట్లాడలేదు. ఆ విషయాన్ని ఓ రహస్యంగా దాచి ఉంచాను. కొద్ది రోజుల క్రితమే విడుదలైన ఫస్ట్‌లుక్‌తో నా పాత్ర గురించి అందరికీ తెలిసింది' అని రుక్మిణి వసంత్ చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఈ భామ తెలుగులో ఎన్టీఆర్ సరసన 'డ్రాగన్' చిత్రంలో నటిస్తున్నది. తమిళంలో 'మదరాసి', కన్నడంలో యష్ 'టాక్సిక్'లో నాయికగా నటిస్తున్నది.



# నల్గొండ నాగులయ్య స్ఫూర్తితో..

'అమెరికాలో మాది సాఫ్ట్‌వేర్ కంపెనీ. క్రియేటివ్ వర్క్ చేస్తుంటాం. ఆ క్రియేటివిటీ మీద ఇష్టమే మమ్మల్ని సినిమాల వైపు నడిపించింది. క్రియేటివ్‌గా ఏదైనా కొత్తగా చేస్తున్నప్పుడు ఆ ఆనందం వేరుగా ఉంటుంది. కబడ్డీ నేపథ్యంలో ఇప్పటివరకూ కొన్ని కథలు వచ్చాయి. అయితే.. మా సినిమాలో చూపించినంత సీరియస్‌గా ఇప్పటివరకూ ఏ సినిమాలో చూపించలేదు. కచ్చితంగా ఒక బెంచ్ మార్క్ మూవీ అవుతుంది.' అని నమ్మకం వ్యక్తం చేశారు నిర్మాత శ్రీని గుబ్బల. విజయ రామరాజు టైటిల్‌రోల్ పోషించిన స్పోర్ట్స్ డ్రామా 'అర్జున్ చక్రవర్తి'. విక్రాంత్ రుద్ర దర్శకుడు. ఈ నెల 29న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లో విలేకరులతో ముచ్చటించారు నిర్మాత శ్రీని గుబ్బల.



# నేటి యువత మెచ్చేలా..

రోహిత్‌వర్మ, రియా సుమన్ జంటగా క్రేజీ కింగ్స్ స్టూడియోస్ సంస్థ నిర్మిస్తున్న తాజా చిత్రం మంగళవారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. గోవిందరెడ్డి చంద్ర దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి నజీర్ జమాల్ నిర్మాత. ముహూర్తపు సన్నివేశానికి దర్శకుడు విజయ్ కనకమేడల క్లాప్‌నివ్వగా, రామ్‌ప్రసాద్ కెమెరా స్విచాన్ చేశారు. నేటి యువతకు కనెక్ట్ అయ్యే కథాంశమిదని, అన్ని కమర్షియల్ హంగులతో తెరకెక్కిస్తామని దర్శకుడు తెలిపారు. నిర్మాతగా తెలుగులో తనకిది తొలి చిత్రమని, మంచి కథ కుదిరిందని నిర్మాత నజీర్ జమాల్ పేర్కొన్నారు. నిఖిల్ దేవేదుల, అక్షర, హరీష్ ఉత్తమన్, నవీన్ నేని తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: సురేష్ రఘుతు, సంగీతం: మణిశర్మ, సంభాషణలు: రాకేందుమౌళి, దర్శకత్వం: గోవిందరెడ్డి చంద్ర.



# వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## రామన్నపేట ఎస్సై డి నాగరాజు

**నకిరేకల్ నియోజకవర్గం/ అక్షర కలం (ప్రతినిధి)**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల పరిధి లోని వివిధ గ్రామాల ప్రజలను వరదల వచ్చే ప్రమాదాల నుండి అప్రమత్తంగా ఉండాలని రామన్నపేట ఎస్సై డి నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గత కొద్దీ రోజుల నుండి ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు, చేపలు పట్టడానికి వెళ్లి వలిగొండ లో ఒకరు, బొమ్మలరామారం లో ఒకరు , భువనగిరి రూరల్ ఏరియా ఇద్దరు మృతి చెందిన సంఘటనను చోటుచేసుకున్నాయని , ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండటానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. రామన్నపేట పరిసర ప్రాంతాలలో ఉన్న వాగులు, చెరువులు, కుంటలు నిండి, వరద ఉదృతంగా ప్రవహిస్తున్నాయని మీ సమీపంలోని చెరువులు, కుంటలు, నీటి కాలువ వద్ద ఎవరైనా చేపలు పట్టడానికి, సెల్ఫీ ఫోటోలు దిగడానికి, గానీ ఈత కొట్టడానికి గాని వెళితే అటువంటి వారిని హెచ్చరించి అక్కడి నుండి పంపివేయాలని స్థానికులకు విజ్ఞప్తి చేశారు.

# ఆన్‌లైన్ బెట్టింగ్ గేమ్‌లపై ఉక్కుపాదం..

**లోక్‌సభలో కీలక బిల్లు ఆమోదం!**

**డబ్బుతో ఆడే ఆన్‌లైన్ గేమ్‌లపై నిషేధం విధింపు**

**లోక్‌సభలో ఆన్‌లైన్ గేమింగ్ నియంత్రణ బిల్లుకు ఆమోదం**

**నిర్వాహకులకు మూడేళ్ల వరకు జైలు, కోటి రూపాయల జరిమానా**

**ప్రకటనలు ఇచ్చినా రెండేళ్ల శిక్ష, రూ. 50 లక్షల ఫైన్**

**ఈ-స్పోర్ట్స్ రంగానికి కొత్త చట్టంతో ప్రోత్సాహం**

దేశంలో వేగంగా విస్తరిస్తున్న ఆన్‌లైన్ గేమింగ్ రంగాన్ని నియంత్రించేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. డబ్బుతో ఆడే ఆన్‌లైన్ గేమ్‌లను (రియల్ మనీ గేమింగ్) పూర్తిగా నిషేధిస్తూ రూపొందించిన 'ఆన్‌లైన్ గేమింగ్ (ప్రోత్సాహం, నియంత్రణ) బిల్లు, 2025'కు లోక్‌సభ బుధవారం ఆమోదం తెలిపింది. విపక్షాల నిరసనల మధ్యే ఈ బిల్లు పాస్ కావడం గమనార్హం. ఈ కొత్త చట్టం ప్రకారం, నిబంధనలు ఉల్లంఘించిన వారు కఠినమైన జైలు శిక్షలు, భారీ జరిమానాలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఈ బిల్లులోని నిబంధనల ప్రకారం, డబ్బుతో కూడిన ఆన్‌లైన్ గేమ్‌లను అందించడం, ప్రోత్సహించడం లేదా వాటిలో పాల్గొనడం పూర్తిగా నిషేధం. ఇలాంటి గేమింగ్ సేవలను అందించే సంస్థలకు మూడేళ్ల వరకు జైలు శిక్ష లేదా కోటి రూపాయల వరకు జరిమానా విధించే అవకాశం ఉంది. అంతేకాకుండా, ఈ గేమ్‌లకు సంబంధించిన ప్రకటనలు ప్రచురించినా, ప్రసారం చేసినా రెండేళ్ల వరకు జైలు శిక్షతో పాటు 50 లక్షల రూపాయల జరిమానా విధిస్తారు. ఇలాంటి ప్లాట్‌ఫామ్‌లకు జరిపే ఆర్థిక లావాదేవీలను నిలిపివేయాలని బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలను ఈ బిల్లు సూచిస్తుంది. ఈ కఠిన నిర్ణయం వెనుక గల కారణాలను ప్రభుత్వం స్పష్టంగా వివరించింది. డబ్బు డిపాజిట్ చేయించి ఆడే ఆన్‌లైన్ గేమ్‌ల వల్ల సమాజంలో తీవ్రమైన ఆర్థిక, సామాజిక, మానసిక సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపింది. ముఖ్యంగా యువత, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు ఈ గేమ్‌ల బారినపడి సర్వస్వం కోల్పోతున్నారని ప్రభుత్వం పేర్కొంది. వారిని ఈ వ్యసనం నుంచి కాపాడేందుకే ఈ చట్టం తెచ్చినట్లు వివరణ ఇచ్చింది. అయితే, ఈ బిల్లు ఈ-స్పోర్ట్స్, ఎడ్యుకేషనల్ గేమ్స్, సోషల్ గేమింగ్ వంటి ఇతర ఆన్‌లైన్ గేమింగ్ విభాగాలను ప్రోత్సహించి, వాటిని నియంత్రించనుంది. ఇందుకోసం ఒక కేంద్ర నియంత్రణ సంస్థను ఏర్పాటు చేయనున్నారు. ఈ నిర్ణయంతో ఈ-స్పోర్ట్స్ పరిశ్రమ హర్షం వ్యక్తం చేస్తోంది.

# నిరాధార వార్తలపై సాక్షిపై పరువునష్టం దావా

## బిఆర్ నాయుడు వెల్లడి..తిప్పి కొట్టిన సాక్షి

**తిరుపతి,**

సాక్షి టీవీ, సాక్షి పత్రికపై టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు పరువునష్టం దావా వేశారు. ఈనెల 10, 14 తేదీల్లో సాక్షిలో నిరాధార వార్తలు ప్రచురించారని ఆయన ఆరోపించారు. ఈ వార్తలతో తన వ్యక్తిగత ప్రతిష్ఠతోపాటు భక్తుల మనోభావాలను దెబ్బతీశారని పేర్కొన్నారు. బేషరతుగా క్షమాపణ చెప్పాలని.. రూ.10 కోట్లు- తితిదేకు చెల్లించాలని డిమాండ్ చేశారు. సాక్షి టీవీ ప్రసారాలు నిలిపివేయాలంటూ సమాచార, ప్రసార మంత్రిత్వశాఖకు ఫిర్యాదు చేశారు. అయితే తిరుమల తిరుపతి దేవస్థానం కథనాలల వ్యహారంలో లీగల్ నోటీసుల అంశంపై సాక్షి మీడియా సంస్థ స్పందించింది. టీ-వీ5 లీగల్ నోటీసుల ఉడత ఊపులకు భయపడేది లేదని, పుణ్యక్షేత్రంలో జరుగుతున్న అరాచకాలపై పోరాటం ఆగదని స్పష్టం చేసింది. మీ నిర్లక్ష్యంతో తొక్కిసలాటలో భక్తులు చనిపోయారు.. అది నిజంకాదా?. క్షమాపణ చెప్తే చనిపోయిన వారు బతికొస్తారా? అని టీ-టీ-డీ ఛైర్మన్ బీఆర్ నాయుడు అన్నది నిజం కాదా?. బీఆర్‌నాయుడి హయాంలో.. తిరుమలలో దళారుల దందా పెరిగిపోయిన మాట వాస్తవం కాదా?. మీ చేతకానితనంలో సామాన్యులకు ఇబ్బందులు వాస్తవం కాదా?. రోజుల తరబడి క్యూలైన్‌లో ఇబ్బంది పడుతోంది నిజం కాదా?. ఏఐ -టెక్నాలజీతో దర్శనాలు సాధ్యం కాదని మాజీ సీఎస్ ఎల్వీ సుబ్రమణ్యం వెంకన్న సాక్షిగా చెప్పింది నిజం కాదా?. డిప్యూటీ- సీఎం పవన్ దర్శనానికి వెళ్లారనే అక్కసుతో పూజారికే మెమో ఇచ్చింది నిజం కాదా?.. అని సాక్షి మీడియా సంస్థ నిలదీసింది. భక్తులకు సరైన సదుపాయలు కల్పించాలన్నదే మా తాపత్రయం. టీడీపీని రాజకీయాలకు అతీతంగా ఉంచాలన్నదే సాక్షి ఆకాంక్ష. సామాన్య భక్తుడికి మెరుగైన సేవలు అందించాలన్నదే మా డిమాండ్. శ్రీవారిని కేవలం వీఐపీలకు పరిమితం చేయడంపై ప్రశ్నించడం ఆగదు. తిరుమల పుణ్యక్షేత్రంలో జరుగుతున్న అరాచకాలపై మా పోరాటం ఆగదు అని సాక్షి మీడియా సంస్థ ఒక ప్రకటనలో పేర్కొంది.

# శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మీవ్రతాలు

పదివేలమంది ఆడపడచులకు సారెతో పాటు చీర

పిఠాపురం మహిళలకు పవన్ కానుక

అమరావతి,

శ్రావణమాసంలోని చివరి శుక్రవారం సందర్భంగా పిఠాపురం మహిళలకు ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కానుక ప్రకటించారు. 10 వేల మంది ఆడపడుచులకు పసుపు, కుంకుమ, చీరలు పంపిణీ చేయాలని ఆయన నిర్ణయించారు. పిఠాపురంలోని శ్రీ పాదగయ క్షేత్రంలోని ఉమా కుక్కుటేశ్వరస్వామి, పురుహూతిక అమ్మవారి ఆలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలకు ఏర్పాట్లు చేశారు. 22వ తేదీ ఉదయం 5 గంటల నుంచి ఈ వరలక్ష్మీ వ్రతాలు ప్రారంభం కానున్నాయి. మొత్తం 5 విడతలుగా వరలక్ష్మీ వ్రతాలు నిర్వహిస్తారు. ఒక్కో బ్యాచ్‌కు ఒక్కో అమ్మవారి పేరున అంబిక, భ్రమరాంబ, చాముండి, దుర్గ, ఈశ్వరి అని నామకరణం చేశారు. ఉదయం 5 గంటల నుంచి 12.30 గంటల వరకు బ్యాచ్‌ల వారీగా వరలక్ష్మీ వత్రం నిర్వహిస్తారు. మధ్యాహ్నం ఒంటిగంట తర్వాత వచ్చే ఆడపడుచులకు కూడా పసుపు, కుంకుమ, చీరలను కానుకగా అందిస్తారు. మొత్తం 10 వేల మంది ఆడపడుచులకు చీరల పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నారు. దీనికి సంబంధించిన కూపన్ల పంపిణీ గురువారం నుంచి ప్రారంభ మవుతుంది. కూపన్లపై సమయం ముద్రించి ఉంటు-ంది. ఆ సమయానుసారం వ్రతానికి ఏర్పాట్లు- చేసుకోవాలని మహిళలకు సూచించారు. చీరలను దేవాలయ సిబ్బంది, పోలీసులు, జనసేన వాలంటీర్లు పంపిణీ చేయనున్నారు.

# నల్లవాగు ప్రాజెక్ట్ ను సందర్శించిన కలెక్టర్

**- జిల్లాలో యూరియా కొరత లేదు**

**- రైతులకు బయోమెట్రిక్ ద్వారా యూరియా విక్రయాలు**

**- గురుకుల పాఠశాలలో శానిటేషన్ లోపాలపై కలెక్టర్ అసహనం, వెంటనే మెరుగుపరచాలని ఆదేశం**

**- ఈపాస్ యంత్రాల ద్వారా యూరియా విక్రయించాలని ఆదేశం.**

**అక్షరకలం, సంగారెడ్డి ప్రతినిధి :**





నారాయణఖేడ్ డివిజన్, సిర్గాపూర్ మండల పరిధిలోని నల్లవాగు ప్రాజెక్టును జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య ,నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి తో కలిసి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ నీటి నిలువ సామర్థ్యం, ప్రాజెక్టుకు వస్తున్న ఇన్ఫ్లో, అవుట్ ఫ్లో వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్ట్ కుడి ,ఎడమ కాలువల ద్వారా ఎంత విస్తీర్ణంలో పంటలు సాగు వివరాలు నీటిపారుదల శాఖ అధికారులు కలెక్టర్కు వివరించారు. ప్రాజెక్టు ద్వారా కుడి కాలువ కింద 4080, ఎడమకాల ద్వారా ఎడమకాల ద్వారా 1980 ఎకరాలకు సాగునీరు అందుతుందని అధికారులు కలెక్టర్ కు తెలిపారు. ప్రాజెక్టు కుడి కాలువ ఎడమ కాలువలలో జరుగుతున్న పూడికతీత చెట్ల తొలగింపు పనులకు జెసిబిలను ఉపయోగించి త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని ఈ సందర్భంగా అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ప్రాజెక్టు వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. చెరువులు నిండిన పరిస్థితుల్లో ప్రజలు చెరువుల వద్దకు వెళ్లకుండా, ముఖ్యంగా చెరువు కట్ట దగ్గర జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. త్వరలో మండలంలోని అప్రోచ్ రోడ్లో నిర్మాణం, మరమ్మత్తు పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఎఫ్ డి ఆర్ నిధులతో మండలంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు ప్రతిపాదన సిద్ధం చేయాలని ఈ సందర్భంగా పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి శాఖల అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా సిర్గాపూర్ మండల కేంద్రంలోని శ్రీ వెంకట సాయి ఫర్టిలైజర్స్ దుకాణంలో ఎరువుల విక్రయాలను కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలో వ్యవసాయ సాగుకు అవసరమైన యూరియా సమృద్ధిగా ఉందని, యూరియాను పంట సాగుకు మాత్రమే వినియోగించాలని అన్నారు. జిల్లాలో సమృద్ధిగా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖల సమన్వయంతో ఏర్పాటుచేసిన టాస్క్ ఫోర్స్ టీం ద్వారా యూరియా అక్రమ రవాణా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. యూరియా విక్రయ దుకాణదారులు తమ దుకాణంలో యూరియా నిల్వలు, ధరల పట్టికను ప్రదర్శించాలని, వ్యవసాయ శాఖ అధికారులు యూరియా సంబంధిత వివరాలతో ప్రతిరోజు నివేదిక అందించాలని మండల వ్యవసాయ అధికారిని ఆదేశించారు. ఈపాస్ యంత్రాలను ఉపయోగించి బయోమెట్రిక్ తీసుకొని రైతులకు యూరియా ఇతర ఎరువులు సరఫరా చేయాలని ఈ సందర్భంగా యజమాని కి కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా ఎరువుల దుకాణం లో స్టాక్ రిజిస్టర్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

## నల్ల వాగు రెసిడెన్షియల్ పాఠశాల సందర్శించిన కలెక్టర్

సిర్గాపూర్ మండల పరిధిలో భాగంగా కలెక్టర్ పి ప్రావిణ్య నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి లు నల్ల వాగు లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. పాఠశాలలో శానిటేషన్ పరిస్థితి పై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. పాఠశాలలో సానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించి మెరుగుపరచాలని పాఠశాల ప్రిన్సిపల్, సిబ్బందిని ఆదేశించారు. పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన భోజనం నాణ్యమైన విద్యను రెసిడెన్షియల్ పాఠశాలలో అందించాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలో డైనింగ్ హాలు కిచెన్ షెడ్డు స్టోర్ రూమ్ లోని తరగతి గదులను పరిశీలించారు. శానిటేషన్ సమస్య వల్ల అనేక



రకాల సమస్యలు అవకాశం ఉన్నందున శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించి పరిస్థితిని మెరుగుపరచాలని సిబ్బందికి సూచించారు. అంటువ్యాధులు విష జ్వరాలు డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా లాంటి సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఉండాలంటే ముందుగా సానిటేషన్ సమస్యను మెరుగు పరచాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాల ప్రిన్సిపల్, సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ ఇరిగేషన్ డివిజన్ ఈ ఈ సుందర్ ,డి ఈ పవన్ కుమార్, సిర్గాపూర్ తాసిల్దార్ హేమంత్ కుమార్,,రెవెన్యూ శాఖ అధికారులు పంచాయతీరాజ్ శాఖ అధికారులు, ఇరిగేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎఐ ద్వారా రెండుగంటల్లోనే దర్శనం

**శ్రీవాణి దర్శన వేళలు మారుస్తున్నాం**

**విఐపి దర్శనాలను 8నుంచి 8-30కి ముగిస్తాం**

**అన్యమతస్థులు ఉంటే విఆర్ఎస్ ద్వారా పంపిస్తాం**

**టిటిడిపై భూమన పనికట్టుకుని దుష్ప్రచారం**

**టూరిజం పేరుతో రోజా టిక్కెట్లు అమ్ముకున్నారు**

**మీడియా సమావేశంలో టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు**

**తిరుపతి,**



ఏఐ ద్వారా భక్తులకు రెండు గంటల్లో శ్రీవారి దర్శనానికి చర్యలు తీసుకుంటున్నామని టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. శ్రీవాణి దర్శన సమయాల వేళలు మారుస్తాం. ఉదయం టికెట్లు- తీసుకుని సాయంత్రం దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నాం. గతంలో వీఐపీ దర్శనం ఉదయం 10 గంటలకు ఉండటంతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వీఐపీ దర్శనాలు ఉదయం 8 నుంచి 8.30గంటలకు ముగించేలా చర్యలు తీసుకుంటున్నాం అని అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. టిటిడిలో పనిచేసే అన్యమత సిబ్బందిని మరో విభాగానికి బదిలీ చేసేందుకు, వాలంటరీ రిటైర్‌మెంట్ స్కీమ్ కింద పంపేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అన్యమత ప్రచారంలో పాల్గొంటే సిబ్బందిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటా మని స్పష్టం చేశారు. తిరుమలలో రాజకీయాలు మాట్లాడకూడదని తీసుకున్న చర్యలతో సత్ఫలితాలు వస్తున్నాయి. తిరుమల వచ్చి జగన్, భారతి ప్రసాదాలు తింటారా? తిరుమలలో తప్పు చేస్తే మాట్లాడాలి.. లేని పోని విమర్శలు సరికాదు. జగన్ మోహన్ రెడ్డి, భారతి రెడ్డి ఎప్పుడైనా తిరుపతికి వచ్చి శ్రీవారికి తలనీలాలు ఇచ్చారా..? వేంకటేశ్వర స్వామి వారి ప్రసాదం తిన్నారా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. హిందూ ధర్మం అంటే వారికి పడదని.. అందుకే దాడులు చేస్తున్నారని.. వారు దాడులు చేస్తే చూస్తూ ఊరుకోవాలా అని నిలదీశారు. తాము తప్పు చేస్తే చెప్పాలి కానీ ఇలా నిందలు వేయడం సరికాదని హితవు పలికారు. మీరు ఎవరితో అయినా పెట్టుకోండి తనతో పెట్టుకోవద్దని హెచ్చరించారు. తన మీద దాడి చేయండి.. కానీ వెంకటేశ్వర స్వామిని అడ్డం పెట్టుకొని అసత్య ప్రచారం చేయొద్దని హితవు పలికారు. వైసీపీ నేత భూమాన కరుణాకర్ రెడ్డి అవినీతి సామ్రాట్, డెకాయిట్ అని ఆరోపించారు. రూ.1600 వందల కోట్లు -టెండర్లు ఇచ్చి పది శాతం పర్సెంట్ తీసుకున్నారని బీఆర్ నాయుడు విమర్శించారు. వైకాపా నేతలు అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదన్నారు. భూమన కరుణాకర్‌రెడ్డి పనిగట్టుకుని తిరుమలపై దుష్ప్రచారం చేస్తున్నారు. కరుణాకర్‌రెడ్డి అవినీతి చిట్టా అంతా నా దగ్గర ఉంది. సుబ్బారెడ్డి, కరుణాకర్‌రెడ్డి ఎవరెవరికి ఎన్ని టికెట్లు ఇచ్చారో నాకు తెలుసు. రోజా టూరిజం ముసుగులో ఒక్కో దర్శన టికెట్ రూ.5వేలకు అమ్ముకున్నారు. తిరుమలలో ఎవరేం చేశారో చర్చకు సిద్ధమా? అని బీఆర్ నాయుడు సవాల్ విసిరారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ఒంటిమిట్టలో అన్నదాన కార్యక్రమం నిరంతరం కొనసాగుతోంది. ఒంటిమిట్టలో అన్నదానం కోసం రూ.4కోట్లు- కేటాయించాం. గత పాలనలో 12 మంది వైకాపా వర్గీయులకు తిరుమలలో హోటళ్లు ఇచ్చారు. గతంలో హోటళ్ల కేటాయింపు మాఫియాలా తయారైంది. ప్రస్తుతం ఈ- టెండర్ల ద్వారా హోటళ్లు కేటాయించాం. తిరుమలలో త్వరలో కొత్త క్యాంటీన్లు ప్రారంభిస్తాం. శ్రీవారి దర్శనాలు, ప్రసాదాల విషయంలో సైబర్ మోసాలు జరుగుతున్నాయి. వాటిని అరికట్టేందుకు సైబర్ సెక్యూరిటీ- ల్యాబ్ ఏర్పాటు చేయాలని యోచిస్తున్నాం. ఏడాది కాలంలో 30వేల నకిలీ వెబ్‌సైట్లను క్రాష్ చేశాం. భద్రతా చర్యల్లో భాగంగా అలిపిరిలో స్కానర్లు అప్‌డేట్ చేస్తున్నాం. బర్డ్ ఆసుపత్రి విస్తరణపై దృష్టి సారించామని నాయుడు తెలిపారు. టిటిడి పరిధిలోని 90శాతం అటవీ ప్రాంతాన్ని మరింత పెంచేందుకు ప్రయత్నిస్తున్నాం. తిరుమల కల్యాణకట్టలో అత్యాధునిక పరికరాలు వాడేలా చర్యలు తీసుకుంటున్నాం. తీర ప్రాంతాల్లో మతమార్పిడులు ఎక్కువగా జరుగుతున్నాయి. మత మార్పిడులు జరగకుండా ఆలయాలు నిర్మించాలని నిర్ణయించాం. దేశ వ్యాప్తంగా ఇప్పటికే 320 ఆలయాలు నిర్మించాం. మరో 500 నుంచి వెయ్యి ఆలయాలు నిర్మించాలని, ప్రతి రాష్ట్రంలో వేంకటేశ్వరస్వామి ఆలయం ఉండాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. టిటిడి అనుబంధ ఆలయాలను దశలవారీగా అభివృద్ధి చేస్తాం. ప్రస్తుతం 9 రాష్ట్రాల్లో శ్రీవారి ఆలయాలు ఉన్నాయి. ఆలయాల విషయమై మిగిలిన రాష్ట్రాల సీఎంలకు లేఖలు రాశాం. మిగతా రాష్ట్రాలు భూమి ఇవ్వగానే ఆలయాల నిర్మాణం చేపడతామని అన్నారు.

# విద్యాశాఖకు అదనంగా నిధులు మంజూరు

**అమరావతి,**

విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలో దేశంలోనే ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. మునుపెన్నడూ లేనివిధంగా కేంద్రం నుంచి రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలోని వివిధ విభాగాలకు అదనంగా నిధులు మంజూరయ్యాయి. ఈ విద్యా సంవత్సరం సమగ్ర శిక్షణకు గతంలో కంటే అదనంగా రూ.432.19 కోట్ల నిధులను రాష్ట్రానికి కేంద్రం మంజూరుచేసింది. మంత్రి లోకేశ్ చొరవతో నిధుల కేటాయింపు విషయంలో రాష్ట్రానికి కేంద్రం అధిక ప్రాధాన్యం ఇస్తోంది. సెకండరీ, సీనియర్ సెకండరీ పాఠశాలలను బలోపేతం చేయడానికి ఐసీటీ- ల్యాబ్స్, స్మార్ట్ తరగతులు, సైన్స్ ల్యాబ్‌ల ఏర్పాటు-కు కేంద్రం ఈసారి రూ.167.46 కోట్ల అదనపు నిధులను మంజూరు చేసింది. దీంతోపాటు- డైట్ కళాశాలలను సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా మార్చడానికి గతంలో 50 శాతం మాత్రమే నిధులు రాగా.. ఈ ఏడాది రూ.45 కోట్లకు గానూ 96 శాతం మేర రూ.43.23 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఆదివాసీ విద్యార్థులకు వసతిగృహాల కోసం రూ.11 కోట్లు- మంజూరుచేసింది.

# సిద్ధాంత నిబద్ధకు కట్టుబడిన కార్యకర్త పుల్లయ్య

## ఉసిరికాయలపల్లిలో పోతురాజు పుల్లయ్య సంస్మరణ సభ



**అక్షర కలం/ కారేపల్లి:**

కారేపల్లి: సిద్ధాంత నిబద్ధకు కటుబడిన కార్యకర్తల పోతురాజు పుల్లయ్య అని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ, కొండబోయిన నాగేశ్వరరావు, మెరుగు సత్యనారాయణ లు అన్నారు. కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి చెందిన సిపిఐ(ఎం) సీనియర్ కార్యకర్త పోతురాజు పుల్లయ్య సంస్మరణ కార్యక్రమం బుధవారం జరిగింది. అమరజీవి పోతురాజు పుల్లయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించిన నేతలు మాట్లాడుతూ ఉసిరికాయలపల్లి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, భూస్వామ్యుల వ్యతిరేక పోరాటాలకు ఉద్యమగడ్డ ఉందన్నారు. ఉసిరికాయలపల్లి ప్రాంతంలో భూస్వాములను నెదిరించిన పోరాడిన వారిలో పోతురాజు కుటుంబం ముందుందన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం పోతురాజు పుల్లయ్య కడవరకు పోరాడారని ఆయన మృతి కుటుంబానికే కాక పార్టీకి కూడా తీరని లోటన్నారు. పుల్లయ్య ఆశయ సాధనకు ఈ ప్రాంత కార్యకర్తలు ప్రజా సమస్యల పరిష్కారం పార్టీ పెరుగుదలకు కృషి చేయాలని కోరారు. పుల్లయ్య తండ్రి కోటయ్య తల్లి కళమ్మ ,భార్య దేవి, ఇద్దరు కుమారులకు సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ, మండల కార్యదర్శి కే.నరేంద్ర, డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు, కొండబోయిన ఉమావతి, నాయకులు దాసరి మల్లయ్య, తేజావత్ చందర్, దాసరి సైదులు, ఎల్లావుల రాములు, పచ్చిపాల రమేష్, నరసయ్య, వెంకన్న, శ్రీను, తిరపయ్య, వీరు, కాంగ్రెస్ నాయకులు గడ్డం వెంకటేశ్వర్లు, టిఆర్ఎస్ నాయకులు జాల సాంబ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త మల్లూరులో మెడికల్ క్యాంపు



**మంగపేట, ఆగస్టు 20 ( అక్షర కలం ) :**

మండలంలోని కొత్త మల్లూరులో చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చిన్నపాక యమున ఆధ్వర్యంలో బుధవారం మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చిన్నపాక యమున వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల గురించి ప్రజలకు వివరించారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. ఇంటి చుట్టూ చెత్త ఉండకుండా చూసుకోవాలని, నీటిని నిల్వ ఉంచకుండా చూడాలని , కాచి చల్లార్చిన నీటిని తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చిన్నపాక యమున, హెచ్.వీ పద్మ , స్థానిక ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్కాలర్షిప్స్ కొరకు దరఖాస్తులు ఆహ్వానం : పోస్టల్ ఎస్పీ శ్రీహరి



అక్షరకలం, సంగారెడ్డి ప్రతినిధి : తపాల శాఖ 2025 - 26 సంవత్సరానికి గాను దీన్ దయాళ్ స్పర్శ్ పథకానికి గాను 6 వ తరగతి నుండి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల నుండి ఫిలాటెలి స్కాలర్షిప్ కొరకు దరఖాస్తులు ఆహ్వానించుచున్నామని సంగారెడ్డి పోస్టల్ డివిజన్ ఎస్పీ డి. శ్రీహరి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల విద్యార్థిని విద్యార్థులు నిర్ణీత ఫార్మేట్లో వచ్చేనెల 13 వరకు సంగారెడ్డి డివిజన్ ఆఫీస్ కు దరఖాస్తు చేసుకోవాలని పోస్టల్ ఎస్పీ సూచించారు. దీనిలో భాగంగా ప్రతి తరగతిలో 10 మందికి స్కాలర్షిప్ అందిస్తామని అన్నారు. ప్రతి అవార్డు గ్రహీత కు సంవత్సరం మొత్తానికి 6000 వేల రూపాయలు చెల్లించబడుతుందని పేర్కొన్నారు. విద్యార్థుల్లో ఫిలాటెలి పట్ల ఆసక్తిని పెంపొందించడం కోసం తపాల శాఖ ఆధ్వర్యంలో దీన్ దయాళ్ స్పర్శ్ యోజన ఫిలాటేలి స్కాలర్షిప్ పథకాన్ని ప్రవేశపెట్టిందని దీనిని సంగారెడ్డి జిల్లా పరిధిలోని పాఠశాలల విద్యార్థులు సద్వినియోగపరుచుకొని లబ్ధి పొందాలని ఎస్పి కోరారు.

# యూరియా కొరతతో రోడ్డెక్కిన రైతన్నలు

**అక్షర కలం (ఆగస్ట్ 20 నర్సంపేట)**



ఖానాపురం మండలం బుధరావుపేట గ్రామంలోని రైతు వేదిక వద్ద యూరియా బస్తాల కోసం బుధవారం ధర్నా నిర్వహిస్తున్న రైతులకు మద్దతుగా ధర్నాలో నర్సంపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా పెద్ది మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు,వ్యవసాయ అధికారులు కుమ్మక్కై సామాన్య రైతులను యూరియా కోసం ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు.యూరియా బస్తాలు దొరకక రైతులు తీవ్ర మానసిక ఆందోళనలో ఉంటే స్థానిక ఎమ్మెల్యే , మంత్రులు ఎవరు కూడా రైతుల సమస్య పైన మాట్లాడకపోవడం దురదృష్టకరమని తెలిపారు.రేవంత్ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు తీవ్రమైన ఇబ్బందులు కలుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.యూరియా కొరకు రైతులు అరిగోస పడుతున్నారని, అర్ధరాత్రి 2 గంటల నుండి గిరిజన మహిళలు సన్నకారూ రైతులు 7 నుండి 8 గంటల పాటు క్యూలో నిలబడిన కూడా వారికి టోకెన్లు ఇవ్వకపోవడం దుర్మార్గమని అన్నారు.అధికార పార్టీ నాయకులకు, కార్యకర్తలకు టోకెన్లు స్వయంగా ఇంటికే పంపుతున్నారని, ఎక్కడ క్యూ లైన్ లో చూసిన కూడా అధికార పార్టీ వాళ్ళు చాలా తక్కువ మంది కనిపిస్తున్నారన్నారు. వాళ్లకు కూడా భూములు ఉన్నవి కదా వాళ్లందరికీ ఎలా యూరియా అందుతుంది ఏ పద్ధతులో అందుతుంది అనేది చర్చ జరుగుతుందని తెలిపారు.వరంగల్ జిల్లాలో యూరియా సమస్య చాలా తీవ్రంగా ఉందని, అధికార పార్టీ ఎమ్మెల్యే మాధవ రెడ్డి మరియు జిల్లా మంత్రులు గాని ఉన్నతాధికారులు కూడా ఏనాడు సమీక్ష నిర్వహించలేదన్నారు.ఆఫీస్ గేటు తీయగా ముందుకే యూరియా కోసం వందలాదిగా రైతులు, మహిళా రైతులు తరలి వచ్చారన్నారు.యూరియా కోసం తెల్లవారుజామున 3 గంటలకే రైతు వేదిక వద్దకు 8 గ్రామాల ప్రజలు చేరారని, వర్షంలోనూ యూరియా కోసం అరకిలో మీటర్ మేర క్యూ కట్టారన్నారు. ముందస్తు ప్రణాళిక లేకపోవడం వానకాల పంటకు ముందస్తుగా చర్యలు తీసుకోక పోవడం లో ప్రభుత్వం విఫలమైందని తెలిపారు.

# ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వహణలో నిబంధనలు తప్పకుండా పాటించాలి .... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### ప్రతి ఆసుపత్రి తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

### ప్రైవేట్ ఆసుపత్రులలో ధరల పట్టిక తప్పనిసరిగా ప్రదర్శించాలి

### ఆరోగ్య శ్రీ, సీఎం రిలీఫ్ ఫండ్ లో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

### ఆసుపత్రులు ఫైర్ సేఫ్టీ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

### వాచ్.ఎం.ఎస్, వైద్య ఖర్చుల నియంత్రణ, పి.సి.పి.ఎన్.డి.టి, ఇతర యాక్ట్ లపై ప్రైవేట్ ఆసుపత్రుల ప్రతినిధులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్







**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వహణలో నిబంధనలు తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి ప్రైవేట్ డాక్టర్లు, ప్రైవేట్ హాస్పిటల్ మేనేజ్మెంట్ డైరెక్టర్ లకు బుధవారం ఏర్పాటు చేసిన అవగాహన, శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ వైద్య రంగానికి సంబంధించి చట్టాల పట్ల ప్రైవేట్ ఆసుపత్రుల వారికి అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, హాస్పిటల్ మేనేజ్మెంట్ సిస్టం (హెచ్.ఎం. ఎస్.), వైద్య ఖర్చుల నియంత్రణ, పిసి పి.ఎన్.డి.టి., క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్, ఎంటిపీ యాక్ట్, ఐ.వి.ఎఫ్. సరోగసి నియమాలు పాటిస్తూ నాణ్యమైన సేవలు ప్రజలకు అందించాలనే ఉద్దేశ్యంతో సంబంధిత చట్టాలపై ట్రైనర్ల ద్వారా శిక్షణ అందిస్తున్నామని అన్నారు. మన వాహనాలకు ఏ విధంగా రిజిస్ట్రేషన్, లైసెన్స్ తీసుకుంటామో, అదే విధంగా ప్రైవేట్ ఆసుపత్రులు కూడా తప్పనిసరిగా వంద శాతం క్లినికల్ రిజిస్ట్రేషన్ యాక్ట్ క్రింద రిజిస్టర్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రైవేటు ఆసుపత్రులు పాటించాల్సిన నిబంధనలు ప్రభుత్వం నిర్ణయిస్తుందని అన్నారు. ప్రతి ఆసుపత్రిలో వివిధ వైద్య సేవలకు వసూలు చేసే ఫీజుల వివరాలు, ధరల పట్టిక ప్రదర్శించాలని అన్నారు. నిరుపేదలకు ఎంపానెల్మెంట్ ఆసుపత్రులలో 10 లక్షల రూపాయల చికిత్స అందించాలని ప్రభుత్వం ఆరోగ్య శ్రీ పథకం అమలు చేస్తుందని, ఈ పథకం పట్ల అక్రమాలకు పాల్పడే వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.ఒకే చికిత్సకు సీఎం రిలీఫ్ ఫండ్, ఆరోగ్య శ్రీ రెండు చోట్ల క్లెయిమ్స్ చేస్తున్నారని, ఈ పద్ధతి మారాలని అన్నారు. ఐ.వి.ఎఫ్ ఫర్టిలిటీ సెంటర్ నిర్వహణలో నిబంధనలు పాటించాలని అన్నారు. హైదరాబాద్ కేసులో టెస్ట్ ట్యూబ్ బేబి నుంచి మానవ రవాణా వరకు తప్పులు జరిగాయని, అటువంటివి నివారించేందుకు మనం నిబంధనలు పాటించాలని అన్నారు. ఫర్టిలిటి సెంటర్, ఐ.వి.ఎఫ్. క్లినిక్, జెనెటిక్ కౌన్సిలింగ్, నర్సింగ్ హెూమ్, డయాగ్నొస్టిక్, స్పీచ్ థెరపీ వంటి అనేక రకాల ఆసుపత్రులు వస్తున్నాయని, వీరందరు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. స్పీచ్ థెరపీ పేరుతో అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారని, అక్కడ క్వాలిఫైడ్ వైద్యులు ఉన్నారా వంటి అంశాలు పరిశీలన చాలా అవసరమని అన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులు తప్పనిసరిగా పార్కింగ్ సౌకర్యం, అగ్ని ప్రమాదాల నివారణకు వాహనాలు వచ్చేలా ఫైర్ క్లియరెన్స్ ఉండాలని అన్నారు. హైదరాబాద్ లో ఓల్డ్ సిటీ లో అగ్ని ప్రమాదం కారణంగా ఒక ఇంట్లో మూడు తరాలకు చెందిన ప్రజలు మరణించారని, ఫైర్ సేఫ్టీ నిబంధనలను ఆసుపత్రులు తప్పనిసరిగా పాటించాలని, ఇందులో ఎటువంటి సడలింపు ఇవ్వడం కుదరదని కలెక్టర్ స్పష్టం చేశారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులు, టీబీ నియంత్రణలో ప్రైవేటు ఆసుపత్రులు తమ సహకారం అందిస్తున్నారని అన్నారు. ఆరోగ్యకరమైన ఖమ్మం జిల్లాను తయారు చేయడంలో ప్రైవేట్ ఆసుపత్రులు తమ సహకారం అందించాలని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రైవేట్ ఆస్పత్రులు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్, పి.సి.పి.ఎన్.డి.టి, ఇతర చట్టాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఐ.ఎం.ఏ. జిల్లా అధ్యక్షులు డాక్టర్ కంభంపాటి నారాయణ మాట్లాడుతూ ప్రైవేట్ ఆసుపత్రులు ట్రేడ్ లైసెన్స్ ఫీజు చెల్లింపుపై హై కోర్టు స్టే ఇచ్చిందని, దీనిని మున్సిపాలిటీ లలో అమలు అయ్యేలా చూడాలని అన్నారు. చిన్న ఆసుపత్రులకు ఫైర్ సేఫ్టీ అంశంలో కొంత సడలింపు ఇవ్వాలని అన్నారు. అనంతరం ప్రైవేటు ఆస్పత్రుల నిర్వహణ పట్ల ప్రైవేట్ వైద్యులు అందించిన సూచనలు, సలహాలను కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డా. బి. కళావతి బాయి, డి.సి.హెచ్.ఎస్. డాక్టర్ రాజశేఖర్ గౌడ్, ప్రోగ్రాం ఆఫీసర్లు డా. చందు నాయక్, డా. వెంకట రమణ, డిప్యూటీ డిఎంహెచ్ఓ., స్టేట్ టి.ఓ.టి. లు డా. కల్పన తోరన్, ఎస్.ఎం.ఓ. డా. మురారి రాజేంద్రప్రసాద్, డాక్టర్ నారాయణ మూర్తి, ప్రభుత్వ, ప్రైవేట్ గైనకాలజిస్టులు, రేడియోలజిస్టులు, డాక్టర్లు, హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్లు, డెమో సుబ్రహ్మణ్యం, స్టాటస్టికల్ ఆఫీసర్ నవీన్ కుమార్, డిపిఎం. దుర్గ, హెల్త్ ఎడుకేటర్ అన్వర్, డిడిఎం. నాగరాజు, డిఎస్ఓ వేణు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

# వైరా రిజర్వాయర్ ను పర్యాటకంలో ఉన్నతంగా తీర్చిదిద్దాలి... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### పర్యటకుల అవసరాలు, బోటింగ్, వసతుల కల్పనలకు చర్యలు

### మత్స్యకారుల జీవనోపాధికి చేపలు అందించేందుకు చర్యలు చేపట్టాలి

### వైరా రిజర్వాయర్ పర్యటక ప్రాంతాలు పరిశీలించి, మత్స్య విత్తన క్షేత్రంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్







**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

పర్యాటక ప్రాంతాలలో మౌళిక వసతుల ఏర్పాటుతో, పర్యాటకంలో జిల్లాను ఉన్నతంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం వైరా కేంద్రంలోని రిజర్వాయర్ పర్యాటక ప్రాంతాన్ని కలెక్టర్ సందర్శించారు. రిజర్వాయర్ ఆనకట్ట సమీపంలోని పర్యాటక ప్రాంతం గుట్టలను, బోటింగ్ ప్రాంతాన్ని కలెక్టర్ పరిశీలించారు. కావాల్సిన మౌళిక వసతుల ఏర్పాటు గురించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆనకట్ట సమీపంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అనంతరం మత్స్య విత్తన క్షేత్రం ను కలెక్టర్ అనుదీప్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మత్స్య శాఖ విత్తన కేంద్రంలో మౌళిక వసతులను పరిశీలించారు. మత్స్యశాఖ విత్తన కేంద్రంలో పిచ్చి మొక్కలను, చెత్తను తొలగించాలని,



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. రిజర్వాయర్ ఆనకట్ట సమీపంలోని పర్యాటక ప్రాంతాన్ని టూరిజం శాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. బోటింగ్, కాటేజ్ గదులు, బిల్డింగ్ మరమ్మత్తులకు ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు.మత్స్యకారులకు జీవనోపాధి కల్పించడం కోసం జిల్లాకు సంబంధించి మత్స్యకార సహకార సంఘాలు, వేల మంది సభ్యులందరికీ ఉపయోగపడే విధంగా చెరువులలో చేప పిల్లలు సరఫరా చేయడానికి చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట మత్స్య శాఖ ఎడీ శివప్రసాద్, జిల్లా టూరిజం శాఖ అధికారి సుమన్ చక్రవర్తి, వైరా తహసిల్దార్ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ వేణు, అధికారులు, మత్స్యకారులు, తదితరులు పాల్గొన్నారు..

# బోనమెత్తిన ఉరుమడ్ల విద్యార్థులు

**చిట్యాల / అక్షరకలం (ప్రతినిధి)**

నల్గొండ జిల్లా చిట్యాల మండల పరిధిలో ఉన్న ఉరుమడ్ల గ్రామంలోని ప్రగతి ఉన్నత పాఠశాల లో శ్రావణ మాస బోనాల పండుగ అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థి విద్యార్థులు వివిధ వేషధారణలో అలరించారు. విద్యార్థులు భక్తి శ్రద్ధల తో పసుపు కుంకుమ ల తో అలంకరించి గ్రామదేవతలకు బోనాలు సమర్పించారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలంగాణ ప్రాంతంలో జరుపుకునే బోనాల పండుగ విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమమం లో పాఠశాల వ్యవహారకర్త గుత్తా మహేందర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు పంతంగి నర్సింహ, పట్ల జనార్ధన్, ఉయ్యాల చంద్ర శేఖర్ , హంస శ్రీ,నిర్మల మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## నైపుణ్యత , క్రమశిక్షణ ఉంటే విజయం సాధించవచ్చు

### కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ విజయ భాస్కర్ రెడ్డి.





**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం : టీటీడీసీ లో మై భారత్ (ఎన్.వై.కే) ఖమ్మం ఆధ్వర్యంలో తెలంగాణ గ్రాడ్యుయేషన్ యూత్ అసోసియేషన్ వారిచే నిర్వహించిన కేంద్ర ప్రభుత్వ పథకాలపై జరిగిన వర్క్ షాపు విజయవంతమైనది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ విజయభాస్కర్ రెడ్డి హాజరై ప్రసంగించారు . ముందుగా వివేకానందుడు చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వల తో కార్యక్రమాన్ని ప్రారంభించారు . ఈ సందర్భంగా విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ మనకు అవసరమయ్యే ఎన్నో రకాల పథకాలు భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిందని . వాటి గురించి పూర్తిగా తెలుసుకొని భవిష్యత్తులో ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేయాలని వివరించారు . యువతకు అవసరమయ్యే పథకాలను గురించి ఈ వర్క్ షాపు నందు యువతకు అర్థమయ్యేలా వివరించినందుకు నిర్వాహకులను అభినందించారు . లీడ్ బ్యాంక్ మేనేజర్ (ఎల్.డి.ఏం) రవి ప్రసాద్ మాట్లాడుతూ బ్యాంక్ అకౌంట్ ఉన్న ప్రతి ఒక్కరికి ఇన్సూరెన్స్ వర్తిస్తుందని అన్నారు . ఈ సందర్భంగా జీవన్ జ్యోతి భీమా యోజన గురించి క్లుప్తంగా వివరించారు . పరిశ్రమల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నకుల్ రెడ్డి మాట్లాడుతూ యువత ఉద్యోగాల కోసం సమయాన్ని వృథా చేసుకోకుండా చిన్న తరహా పరిశ్రమలను నెలకొల్పి వ్యవస్థాపకులుగా ఎదగాలని ఆర్థిక సహాయం పొందేందుకు ప్రభుత్వంలో చాలా పథకాలు ఉన్నాయన్నారు . నైపుణ్యత ఉంటే విజయం సాధించవచ్చు అన్నారు . అనంతరం వర్క్ షాపు నందు పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధ్రువపత్రాలు అందించారు . ఈ కార్యక్రమంలో ఎస్.బి.ఐ ఆర్సెటి డైరెక్టర్ చంద్ర శేఖర్ , మై భారత్ అకౌంట్స్ ఆఫీసర్ భాను చందర్ , తెలంగాణ గ్రాడ్యుయేట్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కోడిరెక్క ఉమా శంకర్ , ట్రైనర్ శివాజీ , మోటివేషనల్ స్పీకర్ తాటిపల్లి సుధీర్ తదితరులు పాల్గొన్నారు .

## భారతీయ ఐటి విప్లవ పితామహుడు రాజీవ్ గాంధీ

### కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జయరాంరెడ్డి



**మంగపేట, ఆగస్టు 20 ( అక్షర కలం ) :**

భారతదేశంలో ఐటీ రంగం ప్రవేశపెట్టడంలో విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకుని ముందడుగు వేసిన రాజీవ్ గాంధీ భారతీయ ఐటి రంగ పితామహుడు అని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ భారత మాజీ ప్రధాన మంత్రి, భారత రత్నరాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులుర్పించారు . ఈ సందర్భంగా జయరాం రెడ్డి మాట్లాడుతూ 1984 నుండి 1989 వరకు ప్రధానమంత్రిగా భారతదేశానికి విశిష్ట సేవలు అందించారని, ఆ కాలంలోనే రాజీవ్ గాంధీ కమ్యూనికేషన్, టెక్నాలజీ రంగాల్లో విప్లవాత్మకంగా మార్పులు తీసుకువచ్చి దేశం సాంకేతికంగా అభివృద్ధి చెందడానికి పునాదులు వేశారని అన్నారు. భారతదేశంలో కంప్యూటర్లను విస్తృతంగా ప్రవేశపెట్టారని, 1984లో కంప్యూటర్ పాలసీ ప్రకటించి ఐటి పరిశ్రమలకు బీజాలు వేసిన ఘనత రాజీవ్ గాంధీదేనని అన్నారు. టెలికాం డిపార్ట్మెంట్ లో ఫోన్ సేవలను మెరుగుపరిచి, 1980 లోనే ఆర్థిక స్వేచ్ఛకు మార్గం సిద్ధం చేసిన మహనీయుడని కీర్తించారు. దేశవ్యాప్తంగా టీవీ ప్రసారాలు ప్రారంభించడంతో పాటు ట్రాక్ మ్యూజిక్ టెలిఫోన్ వినియోగాన్ని ప్రజాదరణకు తీసుకువచ్చిన రాజీవ్ గాంధీ ఆధునిక భారతదేశ నిర్మాతగా గుర్తించబడ్డారని అన్నారు . అనంతరం మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో నాయకులు అయ్యోరి యాణయ్య, టీవీ హిదాయతుల్లా, చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, ముత్తినేని ఆదినారాయణ, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, ఎడ్ల నరేష్ తదితరులతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశానికి రాజీవ్ గాంధీ సేవలు మరువలేనిది

**చిట్యాల / అక్షరం కలం ( ప్రతినిధి )**

నల్గొండ జిల్లా చిట్యాల పట్టణంలోని శ్రీ కనకదుర్గమ్మ గుడి సెంటర్లో మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి చిట్యాల కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశంలోని పేదలందరికీ సంక్షేమ పథకాలు అధినే ఉద్దేశంతో బికారి హతవో నినాదంతో పరిపాలన చేశాడని, దేశానికి చేసిన సేవలు మరువలేనివని, ఐటి పరిజ్ఞానాన్ని దేశానికి పరిచయం చేసిన ప్రధాని అని, అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకట్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, కాంగ్రెస్ నాయకులు దుబ్బాక అమరేందర్ రెడ్డి, ఎద్దుల పూరి కృష్ణ, మరియు మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.



# తెలంగాణ క్రీడాకారులను ఒలింపిక్ స్థాయి క్రీడాకారులుగా తీర్చి దిద్దుతాం

## తెలంగాణ క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి.

**హైదరాబాద్: ఆగస్టు 20, ( అక్షర కలం):**

ఆల్ ఇండియా రాజీవ్ గాంధీ స్పోర్ట్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు దొంతి వినోద్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటి కన్వీనర్ మధుయాష్కీ గౌడ్ గారి సారథ్యంలో రాజీవ్ గాంధీ ఖేల్ ఉత్సవ్ 3కే రన్ కొత్తపేట నుండి సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం వరకు క్రీడా కాగలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర క్రీడా శాఖా మంత్రి వాకిటి శ్రీహరి, తెలంగాణ స్పోర్ట్స్ అధారిటీ చైర్మేన్ కె.శివసేన రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ ప్రచార కమిటి కన్వీనర్ మధుయాష్కీ గౌడ్, ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా లు పాల్గొన్నారు. కొత్తపేట లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి మంత్రి శ్రీహరి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కార్యక్రమానికి హజరైన ముఖ్య అతిథులు వెలిగించిన క్రీడా కాగడను చేతబట్టి కొత్తపేట నుండి సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం వరకు 3కే రన్ ర్యాలీ లో పాల్గొన్నారు. అనంతరం ఇండోర్ స్టేడియం లో ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్య అతిథి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ, క్రీడల అభీవృద్ధి పై విజన్ 2035, ని విజయవంతం చేయాలనే ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆలోచనలను దృష్టిలో ఉంచుకొని రానున్న ఓలంపిక్ క్రీడల్లో గోల్డ్ మెడల్స్ సాధించేలా తెలంగాణ క్రీడాకారులను తీర్చి దిద్దుతామని పేర్కొన్నారు. క్రీడా శిక్షణ కోసం అంతర్జాతీయ కోచ్ లను తిసుకొచ్చి ఇక్కడి కోచ్ లకు శిక్షణ ఇప్పించి వారి ద్వారా తెలంగాణ లో అంతర్జాతీయ క్రీడాకారులను తయార చేస్తామన్నారు. క్రీడాకారులను ఉద్దేశించి ఆయన పలు సూచనలు చేశారు. ప్రతి క్రీడాకారులు ఎవరిని మొక్కకుండా తమ తలిదండ్రుల తరువాత కోచ్ లను మొక్కి క్రీడా మైదానంలో అడుగు పెట్టడం క్రీడా క్రమశిక్షణ లక్షణం అని అన్నారు. రాష్ట్రంలోని క్రీడాకారుల అభివృద్ధి కోసం 24 గంటలు పని చేయడానికి సిద్దంగా ఉంటానని మాటిచ్చారు.గొప్ప క్రీడాకారులు తయారవ్వడానికి పేదోడు- గోప్పోడు అనే తేడాని రాష్ట్రంలో రానివ్వనన్నాడు. రాష్ట్రం కోసం, దేశం కోసం క్రీడల్లో ప్రతిభ చాటే వాళ్లకి రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల ప్రోత్సహించడానికి సిద్దంగా ఉందన్నారు. క్రీడాకారులకు పేదరికం అడ్డు కాదన్నారు. నేను కూడా కటిక పేదరికం, గ్రామీణ స్థాయి నుండి ఎదిగి క్రికెట్ క్రీడలో రంజీ స్థాయి వరకు ఆడానని ఆయన గత స్మృతులను గుర్తు చేశారు. క్రీడల్లో విజయం సాధించాలంటే మన రాష్ట్రమంత లేని ఉత్తర కొరియా గత ఒలింపిక్ క్రీడల్లో 36 మెడల్స్ సాధిస్తే 150 కోట్ల జనాభా కలిగిన మన దేశం అత్యధికంగా సాధించే అవకాశాలు ఉన్నాయన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అధారిటీ చైర్మేన్ కె.శివ సేనారెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలోని గ్రామీణ, ల్లా స్థాయి క్రీడాకారులను అంతర్జాతీయ క్రీడాకారులుగా ఎదగడానికి కృషి చేస్తామన్నారు. రాబోయే రోజుల్లో క్రికెట్ క్రీడాకారులను సైతం అంతర్జాతీయ క్రీడాకారులుగా ఎదగడానికి రాష్ట్ర క్రీడా మంత్రితో కలసి భారత క్రికెట్ నియంత్రణ మండలి( %దీజజ×%) సంప్రదిస్తామన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు తెలంగాణ క్రీడాకారులను అంతర్జాతీయ, ఒలింపిక్ స్థాయిలో చూడాలనే ఆయన కలలను, క్రీడా విజన్ ని విజయవంతం చేయడానికి అందరం సమిష్టిగా కృషి చేస్తామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం క్రీడలపై శ్రద్ధ వహించ నందువల్ల తెలంగాణ రాష్ట్రం దశాబ్ద కాలం వెనకబడి పోయిందని అన్నారు. అనంతరం రాష్ట్ర కాంగ్రెస్ ప్రచార కమిటి కన్వీనర్ మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ, గత ప్రభుత్వం క్రీడల అభివృద్ధిపై నిర్లక్ష్యం వహించి ప్రాజెక్టుల నిర్మాణ కమీషన్లపై దృష్టి సారించడంతో పది సంవత్సరాలు క్రీడా మైదానాలు పనికి రాకుండా వెలవెల పోయాయని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో క్రీడాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ప్రస్తుత సరూర్ నగర్ స్టేడియంలో క్రీడా మౌలిక సదుపాయాలు సరిగ్గా లేవని మంత్రి దృష్టికి తిసుకొచ్చారు. వెంటనే మంత్రి శ్రీహరి ఇండోర్ స్టేడియం కి అవసరమగు జిమ్ పరికరాలకు, తగిన మౌలిక సదుపాయాల కోసం సభా ముఖంగా 2 కోట్ల యాభై లక్షలు ప్రకటించారు. బి.సి.సి.ఐ లో ములుగుతున్న క్రీడా బడ్జెట్ ని తెలంగాణ రాష్ట్ర క్రీడల మైదానాల అభివృద్ధి కోసం తిసుకు రావడానికి క్రృషి చేస్తామన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా రాజీవ్ గాంధీ స్పోర్ట్స్ ఫేడరేషన్ ప్రధాన కార్యదర్శి దాచర్లపల్లి శ్రీపాల్ రెడ్డి, బండ సురేందర్, లింగాల కిశోర్, వేణు యాదవ్, అంతర్జాతీయ స్థాయి క్రికెట్ కోచ్ జై. రాజ శేఖర్ రెడ్డి, సీనియర్. స్పోర్ట్స్ జర్నలిస్టులు, చంద్రగిరి సత్యనారాయణ, సినియర్ కాంగ్రెస్ నాయకుడు ఆర్, తిరుమలేశ్ సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం పరిపాలన అధికారి ఎర్రబెల్లి వేంకటేశ్వర రావ్,పోచప్పా,శశిధర్ రెడ్డి, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటి డైరక్టర్ మెగావత్ గణేశ్ నాయక్, అంతర్జాతీయ క్రీడాకారుడు మెకల బాస్కర్ రెడ్డి, టెన్నిస్ కోచ్ ఎస్ శ్రీకాంత్, మంజులా రెడ్డి, పార్వతి గణేశ్ రెడ్డి. గడ్డి అన్నారం మార్కెట్ కమిటి డైరెక్టర్లు జైపాల్ రెడ్డి, బండి మధుసూదన్ రావ్,హైదరాబాద్ మార్కెట్ కమిటి డైరెక్టర్లు,పాశం అశోక్, బుడ్డ సత్యనారాయణ, నేలపాటి రామారావ్, కర్మన్ ఘాట్ ధర్మ కర్తలు తోకటి కిరణ్,కంచర్ల కవిత, నరేష్ గుప్తా, సంతోష్, దుర్గారెడ్డి , వాలీబాల్ కోచ్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.











# ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన కార్పొరేటర్...



### డివిజన్ ప్రజలపై దృష్టి లేకుండా..రియల్ ఎస్టేట్ వ్యాపారాలపై దృష్టి పెట్టిన కార్పొరేటర్...

### బాలాజీ నగర్ సమస్యలపై పూర్తి అలసత్వం ప్రదర్శిస్తున్న వైనం - ఈరోజు పర్యటన సందర్భంగా






## సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్


**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం నగరం నడిబొడ్డున ఉన్న 44 వ డివిజన్ ప్రజా సమస్యలను గాలికి వదిలేసి, వ్యాపార రంగంపై 44 వ డివిజన్ కార్పొరేటర్ దృష్టి పెట్టారని సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ ఆరోపించారు. సిపిఎం పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం 44 వ డివిజన్ డాల్ఫిన్ ల్యాబ్ , పాత సిపిఎం ఆఫీస్, బాలాజీ నగర్ ప్రాంతంలో టూ టౌన్ బృందం డ్రైనేజీ, రోడ్ల సమస్యలను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వై విక్రమ్ మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా ఈ ప్రాంతం అభివృద్ధి విషయంలో తీవ్రంగా నిర్లక్ష్యం ధోరణి తో కార్పొరేటర్ వ్యవహార శైలి వుంది అని విమర్శించారు. గత కొన్ని సంవత్సరాలుగా చిన్న వర్షాలకు సిపిఎం పాత ఆఫీస్ ఏరియాలో మురుగు నీరు బయటకు వచ్చి ప్రజలను ఇబ్బంది పెడుతుంటే కనీసం సరియైన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయడంలో కార్పొరేటర్ పూర్తి స్థాయిలో విఫలం అయ్యారని ఆరోపించారు. 10 సంవత్సరాలుగా పదవి లో వుండి డాల్ఫిన్ ల్యాబ్ ఏరియాలో నూతన సైడ్ డ్రైనేజీ కూడా కట్టించ లేదు అని విమర్శించారు. బాలాజీ నగర్ ప్రాంతంలో పెద్ద ఆసుపత్రులు, వాణిజ్య సముదాయాలు వున్నాయి అని వాటి నుంచి వ్యర్థ పదార్థాలు డ్రైనేజీ లో కలవకుండా తగిన ప్రణాళిక కార్పొరేటర్ చేయలేకపోయారు అని ఆరోపించారు. ఆనాటి కాలంలో అప్పుడు వున్న పరిస్థితిలో డ్రైనేజీ నిర్మాణం చేశారు అని, కానీ నేడు బాలాజీ నగర్ పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందినా నూతన డ్రైనేజీ పనులకు నిధులు కేటాయించి అభివృద్ధి కోసం కార్పొరేటర్ దృష్టి పెట్టడం లేదు అని విమర్శించారు.రియల్ ఎస్టేట్ వ్యాపారంలో మునిగి తేలి ప్రజా సమస్యలను గాలికి వదిలేస్తే ఆ డివిజన్ ప్రజలు రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడం ఖాయం అని హెచ్చరించారు. రాబోయే కాలంలో 44 వ డివిజన్ ప్రజా సమస్యలపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు నాగరాజు, మచ్చా సూర్యం, డి వీరబాబు, భద్రం, సుభాష్, షఫీ, గుమ్మడి బిక్షం తదితరులు పాల్గొన్నారు

# బుద్ధ వనాన్ని కొనియాడిన హ్యూస్టన్ బౌద్ధాచార్యులు

### -కృష్ణాతీర బౌద్ధ వారసత్వాన్ని

### వివరించిన శివనాగిరెడ్డి



**నాగార్జునసాగర్, అక్షర కలం / ఆగస్టు,20**

: నాగార్జునసాగర్ లోని బుద్ధవనం ప్రాజెక్టు ఒక అద్భుత బౌద్ధ వారసత్వ పర్యాటక స్థావరం అని, అక్కడి కట్టడాలు, శిల్పాలు ఆచార్య నాగార్జున స్ఫూర్తిని ఈ తరానికి తెలియజేస్తున్నయని బుద్ధవనం అందాలను టెక్సాస్ రాష్ట్రం హ్యూస్టన్ నగరంలోని వియత్నాం బౌద్ధ విహార ప్రధానాచార్యులు థామ్ అన్నారు. బౌద్ధ పరిశోధకుడు,ప్లీచ్ ఇండియా ఫౌండేషన్ సీఈవో డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి బుధవారం హ్యూస్టన్ లోని బుద్ధ విహారాన్ని, మూడంతస్తుల పగోడాను, 72 అడుగుల ఖ్యాన్ ఆమ్ బోధిసత్వ విగ్రహాన్ని సందర్శించి, ప్రధాన బౌద్ధ ఆచార్యులును కలిసి కృష్ణా తీర బౌద్ధ వారసత్వ స్థలాలు, బౌద్ధాచార్యులు, అమరావతి– నాగార్జున కొండ, ఇంకా నాగార్జునసాగర్ లో నిర్మించిన బుద్ధవనం గురించి వివరించి, బుద్ధ వనం కు సంబంధించిన వీడియోను ప్రదర్శించగా థామ్ ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారని తెలిపారు. తాను నాగార్జున కొండను సందర్శించాలని అనుకుంటున్నానని తెలిపారని శివనాగిరెడ్డి తెలిపారు. ఆచార్య నాగార్జునుడి రచనలను బుద్ధవనం ద్వారా ఈ తరానికి తెలియచెప్పే కార్యక్రమాలను రూపొందించాలని బౌద్ధాచార్యులుసూచించారని, ఈ విషయాన్ని తాను బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్యకు తెలియ చెయ్యనున్నట్లుగా తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రముఖ బౌద్ధ క్షేత్రాలను గురించి, అమరావతి శిల్పకళ ప్రత్యేకత, కృష్ణా తీరం నుంచి శ్రీలంక ద్వారా బౌద్ధం దక్షిణాసియాదేశాలకు చేరిందని వియత్నాం బౌద్ధ ఆచార్యులు వివరించానని శివనాగిరెడ్డి తెలిపారు.

# ఐటీ రంగానికి పునాదులు వేసిన ఘనత రాజీవ్ గాంధీదే

### పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి

### కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి

**నల్లగొండ అక్షర కలం/ప్రతినిధి :**

భారతదేశంలో ఐటీ రంగానికి పునాదులు వేసిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందని మాజీ జెడ్పిటిసి, నల్లగొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి అన్నారు. భారత మాజీ ప్రధాని, దివంగత నేత రాజీవ్ గాంధీ 81వ జయంతి సందర్భంగా నల్గొండ పట్టణంలోని హైదరాబాద్ రోడ్ లో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్యతో కలిసి రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశానికి ఐటీ విప్లవాన్ని తీసుకువచ్చి నవభారత నిర్మాణానికి నాంది పలికాడని అన్నారు.అదేవిధంగా వాణిజ్య రంగాన్ని ఎంతో మెరుగుపరచాడని పేర్కొన్నారు. సుస్థిర పాలన కొనసాగించి పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేశాడని అన్నారు.చిన్న వయసులోనే ప్రధానిగా రాజీవ్ గాంధీ దేశానికి ఎన్నో సేవలు అందించాడని పేర్కొన్నారు.రాజీవ్ గాంధీ ఆశయాలను రాహుల్ గాంధీ కొనసాగిస్తున్నాడని,ఓట్ల చోరీపై పోరాటాలు చేస్తున్నాడని అన్నారు.వచ్చే లోక్ సభ ఎన్నికలలో రాహుల్ గాంధీని ప్రధానిగా చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కృషి చేయాలని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ ముందుకు పోతుందని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులంతా గెలుపొందే విధంగా కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దుబ్బ రూప, మాజీ కౌన్సిలర్లు జూలకంటి శ్రీనివాస్, మందడి శ్రీనివాస్ రెడ్డి, బొజ్జ శంకర్, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు కత్తుల కోటి, ఎండి ఇంతియాజ్, మామిడి కార్తీక్, గాలి నాగరాజు, కంచర్లకుంట్ల వెంకటరెడ్డి, జూలకంటి సైదిరెడ్డి, ఇటికాల శ్రీనివాస్, దుబ్బ అశోక్ సుందర్, కంచర్ల ఆనంద్ రెడ్డి, జహంగీర్ బాబా, వంగాల అనిల్ రెడ్డి, పోలే జయకుమార్, గురిజ వెంకన్న గౌడ్, పిల్లి రమేష్ యాదవ్, ఎగ్గడి సుజాత, సూరెడ్డి సరస్వతి, పోలేపల్లి రుద్రమ్మ, చింత గోపాల్, కెవిఆర్ సతీష్, పెరిక హరిప్రసాద్, దాసరి విజయ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కమలాపురంలో గోదావరిని పరిశీలిస్తున్న అధికారులు

### గోదావరి తీరంలో హై అలర్ట్

### మండల అధికార యంత్రాంగం అప్రమత్తం

### రెండో ప్రమాద హెచ్చరిక లెవెల్ దాటి ప్రవాహం

మంగపేట, ఆగస్టు 20 ( అక్షర కలం ) : మంగళవారం రాత్రి నుండి క్రమేపీ పెరుగుతున్న గోదావరి నీటిమట్టం బుధవారం ఉదయం నుండి వేగంగా గోదావరి వరద ఉధృతి పెరగడంతో మండలంలోని అధికార యంత్రాంగం హై అలర్ట్ అయింది. బుధవారం రాత్రికి గోదావరి మరింత పెరిగితే లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యే అవకాశాలు ఉండడంతో మండల అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. గోదావరి ఎగువ ప్రాంతంలో కురిసిన భారీ వర్షాలకు , ఎగువ ప్రాంతం నుండి ప్రాజెక్టుల నుండి నీటిని దిగువ ప్రాంతానికి వదలడంతో బిల్ట్ ఇంటెక్వెల్ వద్ద, మంగపేట పుష్కరఘాట్ వద్ద గోదావరి ఉగ్రరూపంతో ప్రవహిస్తుంది. బుధవారం మధ్యాహ్నం నుండి ఏటూరునాగారం మండలంలోని రామన్నగూడెం పుష్కరఘాట్ వద్ద రెండో ప్రమాద హెచ్చరిక లెవెల్ దాటి గోదావరి నది ప్రవహిస్తుంది. గోదావరి నది ప్రవాహం క్షణం క్షణం పరిశీలిస్తున్న మండల అధికారులు ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. తహసీల్దార్ తోట రవీందర్, ఎస్సై టీవీఆర్. సూరి, మండల ప్రత్యేక అధికారి సిద్ధార్థ రెడ్డి, ఎంపీడీవో బద్రు నాయక్, ఎంపీఓ శ్రీనివాస్ ఐదుగురు ఒక టీం గా ఏర్పడి మండలంలోని వరద పరిస్థితిని పరిశీలిస్తూ లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. లోతట్టు ప్రాంతాలలోని ఇండ్లలో నీరు చేరితే ఆ కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.



# ప్రభుత్వ డాక్టర్లు దగ్గర్లో ఉన్న పాఠశాలలు, హాస్టళ్లు కచ్చితంగా సందర్శించాలి.... కలెక్టర్ ఇలా త్రిపాఠి





**అక్షర కలం /ప్రతినిధి:**

ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు వారి పరిధిలోని పాఠశాలలు, హాస్టళ్లను రెగ్యులర్ గా సందర్శించి విద్యార్థులకు పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. బుధవారం ఆమె నల్గొండ జిల్లా, హాలియా లో 30 పడకల ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు.నూతన ఆసుపత్రి భవన నిర్మాణం పనులు పరిశీలించారు. అనంతరం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఛాంబర్ లో ఓపి, ఏఎన్ సి, మందులు, ఇతర రిజిస్టర్ లను పరిశీలించారు . ఆస్పత్రికి వస్తున్న తలసేమియా కేసులు, ప్రసవాలు, సీజనల్ వ్యాధులు, మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ కేసులను అడిగి తెలుసుకున్నారు. టైఫాయిడ్ కేసుల్లో ఎక్కువగా చిన్నపిల్లలు వస్తున్నారని, అందుకుగల కారణాలను అక్కడ ఉన్న డాక్టర్ నీ అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్లు వారి పరిధిలోని వసతి గృహాలను, పాఠశాలలను తప్పనిసరిగా సందర్శించాలని, సందర్శించే ముందు సంబంధిత వార్డెన్లకు తెలియజేయాలని చెప్పారు. విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించాలని, అవసరమైతే చికిత్స అందించాలని ఆదేశించారు.హాలియా 30 పడకల ఆసుపత్రి నిర్మాణం చివరిదశకు చేరుకుందని ,అయితే ఆసుపత్రిలో పనిచేసేందుకు అవసరమైన డాక్టర్లు ఉండాల్సిన అవసరం ఉందని, ఈ విషయంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ మాతృ నాయక్ ను ఆదేశించారు. అన్ని రకాల వైద్య నిపుణులు,స్టాఫ్ నర్స్,సిబ్బంది అందరూ ఉండే విధంగా ముందే చర్యలు తీసుకోవాలని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డీసీహెచ్ఎస్ డాక్టర్ మాతృనాయక్, డిప్యూటీ డిఎంహెచ్ఓ రవి, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్ రామకృష్ణ, తహసిల్దార్ ,ఎంపీడీవో, ఇతర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# గర్భిణీ మహిళా మృతి కేసులో 7 గురు నిందితులను అరెస్ట్ చేసిన తుంగతుర్తి పోలీసులు.





**అక్షర కలం / ప్రతినిధి :**

గర్భిణీ స్త్రీ మృతికి సంబంధించి తుంగతుర్తి పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు.

– మొత్తం ఏడుగురు నిందితులను అదుపులోకి తీసుకోవడం.– లింగ నిర్ధారణ పరీక్ష చేయించి అబార్షన్ చేయించిన భర్తను, అబార్షన్ చేసిన ఇద్దరు ఆర్ఎంపీలను, స్కానింగ్ పరీక్ష నిర్వహించిన వారిని మరియు సహకరించిన వారిని అరెస్టు చేయడం జరిగింది.కేసు వివరాలను సూర్యాపేట సబ్ డివిజన్ డిఎస్పీ కార్యాలయం నందు మీడియా సమావేశంలో వెల్లడించిన డి.ఎస్.పి ప్రసన్నకుమార్. ముందస్తు లింగ నిర్ధారణ పరీక్ష నేరము, అర్హత లేకున్నా వైద్యం చేయడము నేరము. వైద్య చట్టాల ప్రకారం మరియు ముందస్తు లింగ నిర్ధారణ నిరోధక చట్టం ప్రకారము కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సూర్యాపేట డిఎస్పి ప్రసన్నకుమార్ హెచ్చరించారు. కడుపులో ఉన్నది ఆడబిడ్డ మగ బిడ్డ అని లింగ నిర్ధారణ పరీక్ష చేయించి ఆడబిడ్డ అని తేలడంతో తుంగతుర్తి పట్టణంలో ఓ ప్రైవేట్ క్లినిక్ నందు అబార్షన్ చేయగా మహిళా మృతి చెందినది ఇది చట్టవిరుద్ధము.మద్దిరాల మండలం గోరంట్ల గ్రామానికి చెందిన బయగల శ్రీను తన భార్యకు కడుపునొప్పి రాగా తుంగతుర్తిలో సాయి బాలాజీ హాస్పిటల్ కు తీసుకువచ్చి పరీక్షలు చేయించినాము, బిడ్డ అడ్డం తిరిగింది అని చెప్పు వైద్యం చేయగా తీవ్రంగా అస్వస్థతకు గురి అయినది, వెంటనే ఖమ్మంలో వైద్యం చేయించడానికి తీసుకెళ్లామని అయినప్పటికీ నా భార్య చనిపోయినది అని చికిత్స చేసిన బండి శ్రీనివాసు ఆర్ఎంపీ డాక్టర్ నాభార్య మరణానికి కారకుడని ఫిర్యాదు ఇవ్వగా తుంగతుర్తి పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశాము, ఇందులో %=వీూ% డాక్టర్ ను విచారించగా మృతురాలి భర్త మూడవసారి కూడా ఆడబిడ్డ ఉన్నదని అబార్షన్ చేయాలని మా హాస్పటల్ కు తీసుకుని వచ్చారు, అబార్షన్ చేసే క్రమంలో విజిత కు అధిక రక్త స్రావం జరిగినది ఖమ్మం తీసుకెళ్లగా చనిపోయినట్లు దర్యాప్తులో తేలినది. భర్త తప్పుడు పిర్యాదు చేశారు. తుంగతుర్తి %జ×% నరసింహారావు అధ్వర్యంలో కేసు దర్యాప్తు చేయడం జరిగినది. నేరం సంఖ్య 108/25 ప్రకారము భారతీయ న్యాయ సంహిత, మెడికల్ టర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ యాక్ట్ సెక్షన్ 23, సెక్షన్ 3 మరియు ప్రీ కాన్సెప్షన్ అండ్ ప్రీ నటల్ డయాగ్నస్టిక్స్ టెక్నిక్స్ చట్టం 1994 ప్రకారం దర్యాప్తు చేసి 7 గురు నిందితులను అరెస్ట్ చేశాము.

## నేరం విధానం

బయగల శ్రీను వయసు 33 సంవత్సరాలు గ్రామం గోరంట్ల మద్దిరాల మండలం ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు, ఇతన భార్య విజిత మూడవసారి గర్భం దాల్చడంతో గర్భంలో ఉన్నది ఆడ మగ అని ఖమ్మం పట్టణంలో స్కానింగ్ చేయించి ఆడపిల్లని తెలవగా అబార్షన్ చేయించాలన్న ఉద్దేశంతో తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ బండి శ్రీనివాస్ ను సంప్రదించి అబార్షన్ చేయడానికి పూనుకుంటారు. %ూూ%1 బండి శ్రీనివాస్ %ూూ%7 పానుగంటి సతీష్ తో కలిసి ఐదో నెల గర్భవతి అయిన విజితకు శుక్రవారం రోజున తుంగతుర్తి మండల కేంద్రంలో సాయి బాలాజీ హాస్పిటల్ నందు అబార్షన్ చేయడం జరిగినది. ఈ అబార్షన్ వికటించి తీవ్రతస్రావం జరగడంతో మహిళ మృతి చెందడం జరిగింది. 5వ నెల గర్భవతి అయిన విజితకు తన భర్త ఖమ్మంలో %ూూ%5 తుమ్మ చర్ల అరుణ అనే నర్సును సంప్రదించి లింగ నిర్ధారణ పరీక్ష చేయించడం జరిగినది. ఈ పరీక్షను ఖమ్మం పట్టణంలో %ూూ%6 పోలంపల్లి కల్పన అనే మహిళ నిర్వహిస్తున్న కల్పన క్లినిక్ నందు చేయడం జరిగినది. ఖమ్మం పట్టణానికి చెందిన ల్యాబ్ టెక్నీషియన్ %ూూ%3 సంపేట అశోక్ స్కానింగ్ పరికరంతో కడుపులో ఉన్నది ఆడ మగ అని లింగ నిర్ధారణ పరీక్ష చేయడం జరిగినది, సంపేట అశోక్ కు %ూూ%4 పులి వీరభద్ర రావు లింగ నిర్ధారణ పరీక్ష చేసే స్కానర్ ను సమకుర్చినట్లు గుర్తించడం జరిగినది.గర్భంలో ఉన్నది ఆడ మగ అనే లింగ నిర్ధారణ కోసం ముందస్తు పరీక్షలు చేయడం నేరము, ఇలాంటి చర్యలకు పాల్పడితే వైద్య చట్టాల ప్రకారము మరియు ముందస్తు లింగ నిర్ధారణ పరీక్ష నిరోధ చట్టం ప్రకారము కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సూర్యాపేట డిఎస్పి ప్రసన్నకుమార్ తెలిపారు. ఇలాంటి వాటికి సహకరించిన, ప్రేరేపించిన ఆలాంటి వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి శిక్షలు పడేలా చేస్తామని అన్నారు. గర్భవిచ్ఛితికి సంబంధించిన మందులు అమ్మిన సహకరించిన అలాంటి ఆసుపత్రులను మెడికల్ షాపులను సీజ్ చేయడానికి మెడికల్ కౌన్సిల్ కి రిఫర్ చేస్తామని డిఎస్పి తెలిపారు, అలాంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇలాంటి నేరాలకు ఎవరైనా పాల్పడితే పోలీసు వారికి సమాచారం ఇంచించాలి అని %ఋూ% తెలిపినారు. జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు కేసును లోతుగా విచారణ చేసి ముందస్తు లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన, అబార్షన్ చేసిన, దీనికి సహకరించిన 7గురు నిందితులను గుర్తించి ఈరోజు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరుగుతుంది.

# సాగర్ జలాశయానికి బారీగా వరద ప్రవాహం...

### శ్రీశైలం డ్యాం నుంచి 4,85,872 క్యూసెక్కుల ఇన్ఫ్లో...

### 26 క్రస్ట్ గేట్ల ద్వారా నీట విడుదల...

**అక్షర కలం/ ప్రతినిధి :**

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు వరద ప్రవాహం భారీగా పెరగడంతో సాగర్ డ్యాం 20 గేట్లు 13 ఫీట్ల , 6 గేట్లు 10 ఫీట్ల మేర ఎత్తి నీటిని దిగకు విడుదల చేస్తున్నారు. ఎగువన ఉన్న శ్రీశైలం డ్యాం కు వరద ప్రవాహం భారీగా రావడంతో శ్రీశైలం డ్యాం 10 గేట్లు 18 ఫీట్ల మేర ఎత్తి నీటిని నాగార్జునసాగర్ జలాశయం కు విడుదల చేస్తున్నారు. గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు పై ఉన్న అన్ని ప్రాజెక్టులు వరద ప్రవాహంతో నిండిపోవడంతో నాగార్జునసాగర్ జలాశయానికి వరదనీరు భారీగా చేరడంతో వరుసగా మూడో రోజు కూడా 26 గేట్ల ద్వారా నీటిని విడుదల చేస్తున్నారు.



**నాగార్జున సాగర్ నీటి సమాచారం :-**

పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా ప్రస్తుతం 583.70 అడుగులవద్ద నీరు నిల్వవుంది.డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 293 టీఎంసీల నీరు నిల్వ ఉంది.జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 32,805 క్యూసెక్కుల నీటిని,కుడి కాలువ ద్వారా 8,023 క్యూసెక్కుల నీటిని, ఎడమ కాలువ ద్వారా 6,022 , ఎస్.ఎల్.బి.సి ద్వారా 2,400 క్యూసెక్కుల నీటిని, లోలేవల్ కెనాల్ ద్వారా 300 క్యూసెక్కుల నీటినీ ,డ్యాం క్రస్ట్ 20 గేట్లు 13 ఫీట్లు , 6 గేట్లు 10 ఫీట్ల మేర ఎత్తి 4,28,834 క్యూసెక్కుల నీటినీ ,నాగార్జునసాగర్ జలాశయానికి మొత్తం ఇన్ఫ్లో 4,85,827 క్యూసెక్కులు కాగా ,రిజర్వాయర్ నుండి మొత్తం 4,78,384 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు...

# దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా పార్లమెంట్ లో ఘన నివాళులర్పించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం:లి దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 81వ జయంతిని పురస్కరించుకుని బుధవారం పార్లమెంట్ లోని సెంట్రల్ హాల్ లో రాజీవ్ చిత్రపటం వద్ద ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ఘన నివాళులర్పించారు. తెలంగాణకు చెందిన కాంగ్రెస్ ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, కడియం కావ్య తదితరులతో కలిసి ప్రసంగించారు. భారతదేశంలో ఐటీ రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి అని, నవ భారత నిర్మాత అని పేర్కొంటూ..నేటి యువత ఆయన మార్గదర్శ స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.



## భారత మాజీ ప్రధాని దివంగత నేత రాజీవ్ గాంధీ 81వ జయంతి....



**నల్లగొండ, అక్షర కలం/ ప్రతినిధి:**

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలోని హైదరాబాద్ రోడ్ లో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళులర్పించిన వారిలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పట్టణ ప్రముఖులు కొండ కింది చిన వెంకటరెడ్డి.... పార్థివ దేహానికి... మాజీ మంత్రి వర్యులు సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి గారు పూల మాలలు సమర్పించి నివాళులర్పించి, అంతిమయాత్రలో పాల్గొన్నారు.



**అక్షర కలం / ప్రతినిధి**

ఈ సందర్భంగా జగదీశ్ రెడ్డి గారు మాట్లాడుతూ.. విద్యా సాహితీవేత్తగా... నల్లగొండ ప్రజలకు ఎన్నో సేవలు అందించిన ప్రముఖులని, వారి మరణం ఎవరూ పూడ్చలేనిదన్నారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నామంటూ తెలియజేశారు . నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డిగారు, తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ గారు...వారి భౌతిక కాయానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు తమ తీవ్ర సంతాపాన్ని తెలియజేశారు. రాష్ట్ర కార్పోరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్, నల్గొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చీర పంకజ్ యాదవ్, పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాసరెడ్డి, బక్క పిచ్చయ్య, జగ్జీవన్,వీరమల్ల భాస్కర్ తో పాటు పలువురు ప్రముఖులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## ప్రణాళికాబద్ధంగా పెండింగ్ భూ సేకరణ పూర్తి చేయాలి...


**అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**భూముల సర్వే పూర్తి చేసి భూ సేకరణ నోటిఫికేషన్ జారీ**

**నీటిపారుదల ప్రాజెక్టుల భూ సేకరణపై సమీక్షించిన అదనపు కలెక్టర్**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

నీటిపారుదల ప్రాజెక్టులు సకాలంలో పూర్తి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా పెండింగ్ భూ సేకరణ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో అదనపు కలెక్టర్, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ తో కలిసి నీటి పారుదల ప్రాజెక్టుల భూ సేకరణపై సంబంధిత అధికారులతో బుధవారం సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సీతారామ ఎత్తిపోతల పథకంలో వివిధ ప్యాకేజీలలో మొత్తం 3778 ఎకరాల భూమి సేకరించాల్సి ఉండగా, ఇప్పటి వరకు 1964 ఎకరాల భూ సేకరణ పూర్తి చేశామని, మరో 1814 ఎకరాల భూ సేకరణ పెండింగ్ ఉందని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకంలో ప్యాకేజి 14, 15 లోని పెండింగ్ భూ సేకరణ నోటిఫికేషన్ జారీ చేయాలని, ప్యాకేజీ 13 సంబంధించి 167 ఎకరాల భూ సేకరణ నోటిఫికేషన్ జారీ చేశామని, సంబంధిత రైతులతో చర్చలు జరిపి సజావుగా జరిగేలా చూడాలని అన్నారు. ప్యాకేజీ 6 లో 667 ఎకరాల భూమి, ప్యాకేజీ 2 లోని 510 ఎకరాల భూమి ఎంజాయ్ మెంట్ సర్వే, మార్కింగ్ సమాంతరంగా జరగాలని, వీటిని నిర్దిష్ట గడువు లోగా పూర్తి చేసి నోటిఫికేషన్ జారీ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. భూ సేకరణ ప్రక్రియ సకాలంలో పూర్తి చేసేందుకు టైం లైన్ పెట్టుకొని పని చేయాలని అన్నారు. ప్రణాళిక ప్రకారం భూ సేకరణ పూర్తి చేయాలని, ఎంజాయ్ మెంట్ సర్వే, పబ్లిక్ నోటిఫికేషన్ జారీ, అవార్డు జారీ, భూముల బదలాయింపుకు నిర్దిష్ట గడువు పెట్టుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం. రాజేశ్వరి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, ల్యాండ్ అక్విజిషన్ కలెక్టరేట్ సూపరింటెండెంట్ షాజియా సుల్తానా, ఇరిగేషన్ అధికారులు, ఈఈ బి. అర్జున్ డిప్యూటీ ఈఈ కోటేశ్వర్ రావు, తహసిల్దార్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఆటోమేటిక్ యంత్రాలను కొనుగోలు చేయాలి









## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ,అక్షర కలం/ ప్రతినిధి:**

బుధవారం నల్గొండ జిల్లా, తిప్పర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన ఆటోమెటిక్ ధాన్యం శుభ్రపరిచే యంత్రం పనితీరును పరిశీలించారు. వానకాలం సీజన్లో దాన్యం కొనుగోలు కేంద్రాల తో పాటు, మార్కెట్ యార్డులకు పెద్ద మొత్తంలో ధాన్యం వచ్చే అవకాశాలు ఉన్నందున ఈ సీజన్ లో ధాన్యాన్ని శుభ్రపరిచేందుకు, పూర్తి నాణ్యత ప్రమాణాలతో కొనుగోలు చేసేందుకుగాను ధాన్యం శుభ్రపరచే ఆటోమేటిక్ యంత్రాలు బాగా ఉపయోగపడుతున్నందున జిల్లాలోని అన్ని వ్యవసాయ మార్కెట్ యార్డులు, సౌకర్యాలు ఉన్న పెద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వీటిని ఏర్పాటు చేయాలని చెప్పారు. ఇందుకుగాను తక్షణమే ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి పంపించేందుకు సమర్పించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ధాన్యం శుభ్రపరిచే ఆటోమెటిక్ యంత్రం పనితీరును పరిశీలిస్తూ మూడు గంటల వరకు పనిచేస్తే ఖర్చయ్యే విద్యుత్తు, అలాగే సగం దినం, రోజు మొత్తం పని చేస్తే ఎన్ని యూనిట్ల విద్యుత్తు ఖర్చవుతుందో వివరాలు సమర్పించాలని కోరారు. సాధ్యమైనంతవరకు ఈ సీజన్ నుండే జిల్లా వ్యాప్తంగా వీటిని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు .యూరియాపై మాట్లాడుతూ యూరియా కొరతను దృష్టిలో ఉంచుకొని ఎవరు ఎక్కువ మొత్తంలో యూరియాను నిలువ చేసుకోవద్దని, ముఖ్యంగా పెద్ద రైతులు యూరియా విషయంలో సహకరించాలని, అందరికీ యూరియా అందేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు యూరియా నిల్వలను నియంత్రిస్తూ అవసరమైన రైతులకు అవసరమున్నంత మేర పంపిణీ చేయడం జరుగుతున్నదని, ఈ విషయంలో పూర్తిగా రైతులకు భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని, అదే సమయంలో వ్యవసాయ మార్కెట్ కమిటీలు, పెద్ద రైతులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు సహకరించి యూరియా కొరత లేకుండా చూడాలని కోరారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు ఛాయాదేవి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశం,పౌర సరఫరాల జిల్లా మేనేజర్ హరీష్ ,నల్గొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జూపూడి రమేష్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, తహసిల్దార్ రామకృష్ణ, ఎంపీడీవో సుధాకర్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# జిల్లాకు 510 మెట్రిక్ టన్నుల యూరియా



**జిల్లాలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు కేటాయింపు.**

**యూరియా సక్రమ పంపిణీకి చర్యలు తీసుకోవాలి**

**జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరత లేదు–జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశం**

**నల్లగొండ, అక్షర కలం/ ప్రతినిధి:**

జిల్లాకు వచ్చిన 510 మెట్రిక్ టన్నుల యూరియను అవసరం ఉన్న రైతులకే పంపిణీ చేయాలని, యూరియా పంపిణీలో ప్రభుత్వానికి ఎలాంటి చెడ్డ పేరు రాకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి వ్యవసాయ అధికారులను ఆదేశించారు . బుధవారం ఆమె మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో యూరియా పై మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డిలతో కలిసి మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని వ్యవసాయ అధికారులతో సమీక్షించారు. గత రాత్రి జిల్లాకు 510 మె. టన్నుల యూరియా వచ్చిందని ,ఈ యూరియాను ఆయా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు అవసరం ఉన్నంత మేర కేటాయించడం జరిగిందని తెలిపారు. యూరియా సక్రమ పంపిణీకి రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖల అధికారులు సమన్వయంతో పంపిణీ చేయాలని, యూరియా పంపిణీలో ఎలాంటి అక్రమాలు చోటు చేసుకోకూడదని, ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా చూడాల్సిన బాధ్యత అధికారుల పై ఉందని, ముఖ్యంగా వ్యవసాయ అధికారులపై ఎక్కువ గా ఉందని తెలిపారు. ఉన్న యూరియా నిల్వలను నిజాయితీగా అవసరమున్న రైతులకే పంపిణీ చేయాలని ఆమె ఆదేశించారు. పెద్ద రైతులు అనవసరంగా యూరియాను నిలువ ఉంచుకోవద్దని, అవసరం ఉంటేనే యూరియాను తీసుకోవాలని చెప్పారు. కాగా మిర్యాలగూడ డివిజన్ పరిధిలో మొత్తం 19500 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, ఇప్పటివరకు సుమారు 14000 మెట్రిక్ టన్నులు యూరియాను సరఫరా చేయడం జరిగిందని జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. యూరియా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు వచ్చిన తర్వాత సంబంధిత వ్యవసాయ సహాయ సంచాలకులు ,వ్యవసాయ అధికారులు అవసరం ఉన్న మేరకు రైతులకు ఇవ్వాలని కలెక్టర్ చెప్పారు. యూరియా సక్రమ సరఫరా లో భాగంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, ముఖ్యంగా వాడపల్లి చెక్ పోస్ట్ వద్ద యూరియా ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ ను ఆదేశించారు. అలాగే జిల్లా వ్యాప్తంగా ఎరువుల గోదాములను తనిఖీచేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ను కలెక్టర్ ఆదేశించారు . తహసిల్దారులు సైతం ఎప్పటికప్పుడు ఎరువుల దుకాణాలు, గోదాములను తనిఖీచేయాలని చెప్పారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో ఎరువులు ఉండేలా చూడాలని,ఎరువులు రిటైల్ షాపులకు వచ్చిన తర్వాత సక్రమ పంపిణీకి వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ ఇప్పటివరకు జిల్లాకు వచ్చిన యూరియా, అవసరమన్న యూరియా, తదితర వివరాలను తెలియజేశారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955